www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 30- 5 - 2025 | సంపుటి : 21 | సంచిక : 253 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు

### ఈటల రాజేందర్



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు.

2వ పేజీలో..

## జూరాల 10 గేట్లు ఎత్తివేత

2లో.

### నిరుద్యోగులకు బాసటగా

## రాజీవ్ యువ వికాస్

### సమీక్ష సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు



**ఝహైదరాబాద్, (నినాదం):** భూభారతి, రాజీవ్ యువ వికాసం, ఖరీఫ్ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ , జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం భవనంలోని వీసీ హాల్ నందు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఇందిరమ్మ కీలక అంశాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.




మంత్రి మాట్లాడుతూ యాసంగి లో వరి ధాన్యం సేకరణ, త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ కు సన్నద్ధత, ఇం దిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, భూ భారతి చట్టం అమలు తీరు, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలతో పాటు వాటిలోని లోటుపాట్లను శాసనసభ్యులు సూచించగా వాటిపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిం చారు. రాజీవ్ యువ వికాసం పై పలువురు శాసన సభ్యులు బ్యాంకు స్కోరింగ్‌లో ఇబ్బం దులు పెడుతున్నందున అట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రభు త్వం దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి రాజీవ్ వికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ పథకాన్ని అమలు చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలవాలని బ్యాంక్ అధికారు లకు సూచించారు. అదేవి ధంగా ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని జూన్ మూడో తేదీ నుం డి అన్ని మండలాల్లో విజయవంతంగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని మంత్రి కలెక్టర్లకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులకు పంట సాగుపై అవగాహన కల్పిస్తూ అవగా హన కల్పి స్తూ సూచనలు సలహాలు అందజేయా లని అధికారులకు సూచించారు. రాజు యువ వికాసంలో ఆయా ప్రాంతాల్లో ప్రాధాన్యత ఉన్న యూనిట్లను ఎంపిక చేసి వారికి సరైన అవకాశం కల్పించా లని మంత్రి కలెక్ట ర్లకు సూచించారు ప్రభుత్వ భూములు ఎక్కడైనా ఆక్రము లకు గురైతే అటు విలువైన భూములను కాపాడాలని మం త్రి అన్నారు.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పై మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 17,440 ఇండ్లకు అలాట్మెంట్ ఇవ్వగా అందులో 16,617 ఇండ్లకు మంజూరు ఇవ్వడం జరిగిం దని, 4 వేల 84 ఇండ్ల గ్రౌండింగ్ ఇప్ప టికే పూర్తయిందని వచ్చే వారంలో పది వేల ఇండ్లు ప్రారం భించడం జరుగుతుం దని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో శాసనసభ్యులు కాల యాదయ్య ఆర్కె పూడి గాంధీ కసిరెడ్డి నారాయణరెడ్డి వీలపల్లి శంకర్ మనోహర్ రెడ్డి రామ్మో హన్‌రెడ్డి, రంగా రెడ్డి, వికారాబాద్ మేడ్చల్ జిల్లాల కలెక్ట ర్లు అదనపు కలెక్టర్లు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### పేదల ఇంటి నిర్మాణానికి

## రూ.5 లక్షలు

### ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు: భట్టి విక్రమార్క

**ఖమ్మం, (నినాదం):** అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతం గా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై నిర్వ హించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. "రికార్డు స్థాయిలో స్తే.. అంతేస్థాయిలో సేకరిస్తు న్నాం. సన్న వడ్లకు

02



### అక్రమ కేసులతో

## భయపెట్టలేరు

### కాకాణి పూజిత

నెల్లూరు: ప్రజలకు మంచి చేసిన వ్యక్తి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. అలాంటి వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు కాకాణి కుమార్తె పూజితా రెడ్డి. హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ ఇంకా విచారణలో ఉంది. విచారణలో ఉండగానే అరెస్ట్ చేసి బెదిరించాలని చూస్తున్నారు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

### వైనాట్ 175 అంటే..

## ప్రతిపక్ష హోదా పోయే..

### దేవుని గడపలో మహానాడు సూపర్ సక్సెస్






- తాడేపల్లి ప్యాలెస్‌కే జగన్‌ను పరిమితం చేశారు
- ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతాం
- త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం
- అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేసిన జగన్
- రెడ్‌బక్ అంటేనే వణికిపోతున్న నేతలు
- కడప బహిరంగ సభలో లోకేశ్ ఘాటు వ్యాఖ్యలు



కడప, (నినాదం): దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. తిరుమల తొలి గడప.. దేవుని కడప. దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న పుణ్యభూమి. పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది. మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెప రెపలాడుతోందని అన్నారు. మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం. 94 శాతం స్ట్రయిక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు, పార్టీ లేకుండా చేస్తామన్నారు.. కానీ వారే అడ్రస్ లేకుండా పోయారు.

వైనాట్ 175 అన్నారు.. వారికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని నారా లోకేశ్ అన్నారు. 175 నియోజకవర్గాలకు గాను 164 సాధించాం ఇది ఆల్‌టైం రికార్డ్ అని పేర్కొన్నారు. జెండా పీకే స్తాం అన్నారు.. ఇప్పుడు వాళ్ళ పార్టీ ఆఫీసుకు టూలెట్ బోర్డు పెట్టారని ఆరోపించారు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేశారు.. ప్రజలు ఇప్పుడు ఫుట్‌బాల్ ఆడుకునే పరిస్థితి వచ్చింది. ఏ తప్పూ చేయని మన అధినేత చంద్రబాబును జైల్లో పెడితే.. ప్రజలు జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి లాక్ చేశారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు.. ట్రెండ్ సెట్ చేస్తారు. అది సినిమా స్క్రీన్ అయినా..పొలిటికల్ స్క్రీన్ అయినా.. ఆయన ఒక లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు.. ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, కృష్ణుడు, అర్జునుడు, భీముడు, కర్ణుడు అంటూ గంభీర ఉపన్యాసం ఇచ్చారు. సీబీఎన్ అంటే ప్రజలం దరికీ ధైర్యం.

02

### దేశ భద్రత విషయంలో

## రాజకీయాలకు తావులేదు

### సీఎం రేవంత్ రెడ్డి

### బాచుపల్లిలో కాంగ్రెస్ 'జైహింద్ ర్యాలీ'

ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు



**దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భారత్ సైన్యం విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆపరేషన్ సిందూర్‌కు మద్దతిచ్చినట్లు తెలిపారు. ఏఐసీసీ ఆదేశం మేరకు మేడ్చల్‌లోని బాచుపల్లిలో కాంగ్రెస్ 'జైహింద్ ర్యాలీ' నిర్వహించింది.**

-మేడ్చల్,(నినాదం)

వీఎన్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకు సాగిన ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ మాట్లాడారు. " ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా నెక్లెస్ రోడ్డులో ర్యాలీ చేశాం. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలని మోదీకి మద్దతు తెలిపాం. 4 రోజుల యుద్ధం తర్వాత ఏం జరిగిందో తెలియదు. కానీ, యుద్ధం ఆపేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం తానే ఆపానని ప్రకటించారు. యుద్ధానికి మద్దతివ్వాలని అఖిలపక్షం నిర్వహించిన ప్రధాని మోదీ.. యుద్ధం ఆపే విషయంలో ఎందుకు చర్చించలేదు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తాడు. గతంలో ఇందిరాగాంధీ చైనాను మోకాళ్లపై కూర్చోబెట్టారు. గల్వాన్ ఘటనలో మన కర్నల్ సంతోష్‌ను పొట్టన పెట్టుకుంటే ఏమీ చేయలేకపోయాం. 1971లో అమెరికా అండతో పాకిస్థాన్ మనపై యుద్ధానికి వచ్చింది. యుద్ధం ఆపాలని అప్పటి అమెరికా అధ్యక్షుడు... ఇందిరాగాంధీని బెదిరించారు. కానీ, ఆమె బెదిరింపులకు లొంగలేదు. పాక్‌ను ఓడించి.. ఆ దేశాన్నే రెండు ముక్కలు చేశారు" అని రేవంత్ అన్నారు.

### పోలీసులకు చిక్కిన మరో

## 'హిడ్మా'

### ఏకె 47 రైఫిల్ స్వాధీనం




ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకుడు హిడ్మా ఏ మోహన్ పోలీసులకు చిక్కాడు. అయితే ఇతను పోలీసులు ముమ్మరంగా గాలించే మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, కేంద్ర కమిటీ సభ్యుడు మడివి హెడ్మా కాదు.

02

### అధికారిక ర్యాలీలో

## ఉగ్రదాడి సూత్రధారి

### పాక్ వార్షికోత్సవ ర్యాలీలో కనిపించిన సైపుల్లా కసూరి



**లాహోర్:** పాకిస్థాన్ మర్కజి ముస్లిం లీగ్ (పీఎంఎంఎల్) ఆధ్వర్యంలో దేశ అణు పరీక్షల వార్షికోత్సవ ర్యాలీని నిర్వహించింది. ఈ ర్యాలీలో రాజకీయ నేతలతో కలిసి పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సైపుల్లా కసూరీ సైతం పాల్గొన్నాడు. ఈ సందర్భంగా సైపుల్లా కసూరీ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి సూత్రధారిని తానేనంటూ భారత్ ప్రకటించిందన్నారు.

### జర్నలిస్టుల ఇండ్ల స్థలాల

## సమస్యను పరిష్కరిస్తాం

### టీయూడబ్ల్యూజే వినతికి స్పందించిన మంత్రులు

Journalists Houses



**హైదరాబాద్,(నినాదం):** ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ముగ్గురు క్యాబినెట్ మంత్రులు హామీ ఇచ్చారు. ఈరోజు కరీంనగర్ లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి ,శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లకు టీయూడబ్ల్యూజే హెచ్ 143 కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చెరుకు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ తప్పకుండా త్వరలోనే జర్నలిస్టుల ఇళ్ల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు చెరుకు గోపాలకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ స్కీం,బిపిఎల్ కింద కరీంనగర్ లోని జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలు ఎస్సారెస్పీకి చెందినవి కావడంతో ఎన్ఓసి సమస్యతో సహా ఇతర ఇబ్బందుల కారణంగా ఇళ్ల నిర్మాణం చేపట్టలేని పరిస్థితి నెలకొని ఉందన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని, అలాగే గతంలో స్థలాలు పొందని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని తమ వినతి పత్రంలో మంత్రులను కోరారు. సమాజంలో సత్యాన్ని వెలికి తీసే జర్నలిస్టులు తమ కుటుంబాలకు స్థిరమైన గృహం కోసం ఎదురుచూస్తున్నారని, మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం ఈ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే నాయకులు రిషికేష్, తదితరులు పాల్గొన్నారు

### కల్వకుంట్లలో

## రాజకీయ తుఫాన్

### ముదిరి పాకాన పడ్డ కెసిఆర్ కుటుంబ రాజకీయాలు

### బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు



కెసిఆర్ కుటుంబ రాజకీయం ముదరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ..అలజడి సృష్టిస్తోంది.గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ...బిజెపికి గొడుగు కిందకు చేరుస్తు న్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్‌న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కెటిఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు.

**- హైదరాబాద్, (నినాదం)**

- తనపై లేనిపోని కథనాలు..పెయిడ్ ఆర్టికల్స్
- కొందరు నేతలు పనిగట్టుకుని విమర్శలు
- కెసిఆర్ మాత్రమే మా నాయకుడు
- ఆయనను నడిపించే మొగోళ్లా మీరు
- కెసిఆర్ తప్ప మరొకరి నాయకత్వాన్ని అంగీకరించం
- కెసిఆర్‌కు నోటీసులు వచ్చినా స్పందించని నేతలు
- కావాలనే నిజామబాద్‌లో నన్ను ఓడించారు
- నా జోలికి వస్తే...నేనసలే మంచిదాన్ని కాదు
- కెటిఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన సోదరి కవిత

పట్టుతప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడి యాతో ఇష్టాగోష్టిగా మాట్లా డారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజ నాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉన్నప్పుడే కుట్ర మొదలైం దన్నారు. ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కెటిఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని

**బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని, పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించనని నిర్మొహ మాటంగా తేల్చేసారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన అన్న కెటిఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరికాదన్నారు. దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ పార్టీ నేతలకు కవిత సవాల్ విసిరారు.**



### అధికార్ధం కోసం రాజకీయ డ్రామాలు



ఎందరో ఉద్యమకారులను మింగిన బిఆర్ఎస్
ఎందరో రాజకీయ జీవితాలను నాశనం చేసిన ఘనత
కెసిఆర్ ఫ్యామిలీపై మండిపడ్డ ఎమ్మెల్యే యెన్నం

### సొంతవారి కోసమే


## బాబు సంక్షేమం

### పేదలను విస్మరించి సాగిస్తున్న పాలన

### మీడియా సమావేశంలో మండిపడ్డ మాజీమంత్రి విడుదల రజని

**అమరావతి, (నినాదం):** సొంతవారికి దోచిపెట్టేందుకే చంద్రబాబు పాలన చేస్తున్నారని, అర్థిక అభివృద్ధి పేరుతో సీఎం చంద్రబాబు నాయుడు తన మనుషులకే మేలు చేస్తున్నారని మాజీ మంత్రి విడదల రజని మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి విడదల రజని మీడియాతో మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సంక్షేమం అనేది చంద్రబాబుకు ఇష్టం లేదన్నారు. మహమ్మారి కరోనా సమయంలో మాజీ సీఎం వైఎస్ జగన్ అన్ని వర్గాలకూ మేలు చేశారని, చంద్రబాబు పాలనలో ప్రజలకు అలాంటి ఆశలన్నీ నీరుగారి పోయాయన్నారు.

02



### ఆదివారాల్లోనూ

## రేషన్ పంపిణీ

### జూన్ 1 నుంచే అమలుకు నిర్ణయం

పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి, (నినాదం): జూన్ 1 నుంచి దివారాల్లోనూ రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ షాపుల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టాం అని, రైస్ స్మగ్లింగ్ అనేది లేకుండా చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పనులు మానుకుని రేషన్ వ్యాన్ కోసం ఎదురు చూసే విధానానికి స్వస్తి పలికామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజల కోసం పని చేస్తున్నాయని చెప్పారు. మార్కెట్‌లో ధరల పెరుగుదల ఉంటే.. సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా ఇస్తామని స్పష్టం చేశారు.

# కల్వకుంట్లలో రాజకీయ తుఫాన్

తెలిపాసని అన్నారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసినవారో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులను దండెత్తారని మండిపడ్డారు. తన జోలికి వస్తే బాగుండదని అంటూనే తానసలే మంచిదానని కాదన్నారు. కేసీఆర్‌ను తానే నడిపిస్తున్నానని చెప్తుకుంటున్నారని, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్ల మీరా..అని ప్రశ్నించారు. తనపై ఇప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదని, ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేశారని ప్రశ్నించారు. తాను వాళ్లలా చిల్లర రాజకీయాలు చేయనని, హుందాగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని, కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కన పెట్టడం లేదని అన్నారు. తాను అసలే కాదని ఎద్దేవా చేశారు. తన నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్విట్టర్ మెసేజ్‌లు పెడితే సరిపోతాయా?' అంటూ ఆమె ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్ట్ కాదు అని నిలదీశారు. పెయిడ్ ఆర్టిస్టులతో తనపై ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదన్నారు. తనకు కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందన్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. పార్టీని బీజేపీలో కలపాలని చూస్తున్నారు. బీజేపీలో విలీనం చేయొద్దని చెప్పాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనాన్ని.. నేను జైల్లో ఉన్నప్పుడే అడిగితే చెప్పాను. 101 శాతం బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఉంటే బీజేపీలో కలపడం కుదరదని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనపై, తన రాజకీయ భవిష్యత్తుపై జరుగుతున్న కుట్రలపై స్పష్టంగా మాట్లాడారు. బీఆర్ఎస్‌లోని కొందరు కోవర్టులు నన్ను ఓడించాలని ప్రయత్నిస్తున్నారని, పెయిడ్ న్యూస్‌లు వేసి, డైలీ లీక్ చేసి, బీజేపీలోకి బీఆర్ఎస్‌ను కలిపే కుట్ర జరుగుతున్నారని విమర్శించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉండాలంటే ట్వీట్లు.. చేయడం మాత్రమే కాదు, కార్యాచరణ చూపించాలి. పార్టీ నడిపించే సత్తా మాకు లేదని నన్ను తక్కువ అంచనా వేస్తున్నారు. ముందుగా వాళ్లు ఏం చేశారో చెప్పాలి. పార్టీ కుట్రలు జరుగుతున్నాయి, తనపై జరుగుతున్న కుట్రలపై ప్రజలకు వివరిస్తున్నానని కవిత పేర్కొన్నారు. నాకు ఒక్కటే నాయకుడు.. ఆయనే కేసీఆర్. కొత్త పార్టీలు పెడితే.. ఉన్నాడు..ఆయనే కేసీఆర్. కొత్త పార్టీలు పెడితే.. ఉన్న బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను కాపాడితే చాలు. తెలంగాణ జాగృతి ద్వారా నేను పార్టీకి, రాష్ట్రానికి సేవ చేస్తున్నా,అని స్పష్టం చేశారు. నేను పదవులు అడిగినవాళ్లలోని కాదు. కేసీఆర్ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవిలో పని చేస్తున్నా.

నా కడుపులో బిడ్డ ఉన్నప్పుడు కూడా తెలంగాణ కోసం పోరాడిన నేను.మామూలు నాయకురాలను కాదు. నాతో పెట్టుకుంటే తీసిగా ఉండదని ఇప్పటికైనా గ్రహించాలి,అంటూ కవిత మరోసారి వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ నేతలకు చెందిన హాస్పిటల్స్ ప్రారంభోత్సవాలకు వెళ్లింది ఎవరో అందరికీ తెలుసునంటూ పార్టీలోని అగ్రనేతలను ఆమె పరోక్షంగా విమర్శించారు. తన లేఖ లీక్ చేసేదెవరు తేల్చాలంటే.. తాను పది ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. పదవుల కోసం తనపై పత్రికల్లో వార్తలు రాయిస్తున్నారని... కేసీఆర్ లెక్క.. తాను చాలా తిక్కదాన్నని ఆమె పునరుద్ఘాటించారు. వెన్నుపోటు రాజకీయాలు తనకు రావని.. సూటిగా మాట్లాడతానని కుండ బద్దలు కొట్టారు. సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతున్నానన్నారు. మూలాలు కొందరు..సోషల్ మీడియాలో మహాకూటమి క్యారెక్టర్లు వేస్తున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. వారు స్వాంకి మించి ఊహించుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ సభ తమ వలనే సక్సెస్ అయిందని కొందరు ఊహించు కుంటున్నారన్నారు. కేసీఆర్‌కు మోసేంత పెద్ద వాళ్లు అయిపోయామని వారంతా భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిజామాబాద్ ఎంపీగా తనను ఓడించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా ఉండగా చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఏమి చేసినా.. కేంద్రం అడ్డుకోవటం లేదని ఒకరిత అనుమానాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇప్పటికీ గోదావరి నదీ జలాలు పంపకం సరిగా జరగలేదన్నారు. ఏపీ చేపట్టనున్న బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు తీరని నష్టం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే తన నాయకుడని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ తప్ప.. ఇతర నేతల నాయకత్వంలో తాను పనిచేయనని కుండ బద్దలు కొట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న వారిని గౌరవిస్తానని కవిత పేర్కొన్నారు.

## ప్యాకేజీ లభిస్తే.. బిజెపిలో
# బిఆర్ఎస్ విలీనం ఖాయం

**ఇలాంటి రాజకీయాలతోనే బిజెపి నష్టపోతోంది**

**లేకుంటే ఎప్పుడో అధికారంలోకి వచ్చేది**

**కవిత వ్యాఖ్యల నేపథ్యంలో రాజాసింగ్ సంచలన కామెంట్స్**



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే.. ఆమె తాజాగా చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు అడ్డుగా ఉన్న తనను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. అయితే.. కవిత కామెంట్లపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ ది రికార్డ్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు నిజమేనని తాను భావిస్తున్నానంటూ తెలిపారు. బీజేపీకి చెందిన కొంతమంది నేతలు పెద్ద ప్యాకేజీ లభిస్తే బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉంటారని వ్యాఖ్యానించారు. ప్రతి ఎన్నికల్లో మా వాళ్లు కుమ్మక్కై-పోతారు, అందుకోసమే బీజేపీ ఎంతో నష్టం జరిగిందని రాజాసింగ్ అన్నారు. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయిందని, ఎందుకు అనే విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చేతిలో వారిని సస్పెండ్ చేస్తారు. అందుకే కార్యకర్తలు గానీ, నాయకులు గానీ పాపం నోరు మూసుకుని కూర్చుంటున్నారని ఆయన వాపోయారు. ఇదే సందర్భంగా బీఆర్ఎస్‌పై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు నిజమే అని అనుకుంటున్నానని అన్నారు. ఒకవేళ బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పోటీ చేయాలని అనుకుంటే ఎక్కడ నుంచి నిలబడాలో అనేది కూడా బీఆర్ఎస్ వాళ్లే డిసైడ్ చేస్తారన్నారు. గతంలో కూడా ఇదే జరిగిందని అందుకే బీజేపీ నష్టపోయిందని అన్నారు. ప్రతి ఎన్నికల్లో తమ పార్టీ నేతలు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. దీని వల్ల బీజేపీ చాలా నష్టపోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఈ విషయం తెలుసని.. అయినా ఎవరూ బయటపడటం లేదన్నారు. ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకు వెళ్తే సస్పెండ్ చేస్తారేమో భయంతో కార్యకర్తలు, అధికారులు నోరు మూసుకుని కూర్చున్నారంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు రాజాసింగ్ ఓ లేఖను విడుదల చేశారు. అయితే సొంత పార్టీపై విమర్శలు చేయడం రాజాసింగ్‌కు కొత్తేమీ కాదు. గతంలో కూడా బీజేపీపై పలు విమర్శలు చేశారు. పదేళ్ల పాటు- బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పూర్తి స్థాయిలో అధికారపార్టీకి తొత్తులుగా మారేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రయత్నం చేసిందని ఆరోపించారు. అధికారంలో ఎవరు ఉంటే వారితో చేతులు కలుపుతూ వారికి వంత పాడటం అనేది బీజేపీ రాష్ట్ర నాయకుల్లో కొంతమందికి అలావాటు- అయ్యిందని, పాత స్క్రాబ్‌ను తీసివేస్తే తప్ప పరిష్కారం లభించదంటూ గతంలో కూడా రాజాసింగ్ హాట్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

## కెసిఆర్ ఫ్యామిలీ డ్రామాలు అదుర్స్

**కవిత లేఖ..వ్యాఖ్యలతో మరింత స్పష్టం: ఆది శ్రీనివాస్**

**కరీంనగర్, (నినాదం):** బిఆర్ఎస్‌లో రాజకీయ డ్రామాలు పరాకాష్టకు చేరాయని, డాడీ డాటర్ లేఖపై ప్రజల్లో చర్చ జరుగుతోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కవిత లేఖతో కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారని ప్రజలు గ్రహించారన్నారు. అలాగే తాజాగా కవిత వ్యాఖ్యలు చూస్తుంటే ఫ్యామిలీ గొడవలు తారాస్థాయికి చేరాయని అర్థం అవుతోందన్నారు. తెలంగాణ ప్రజలను వంచింది, ఎందరో ఉద్యమకారులను అణచివేసి అధికారం అనుభవించారని అన్నారు. అధికారం కోసం రాష్ట్రం ఏమైనా ఫర్వాలేదని అప్పులు చేసిన ఘనమైన కుటుంబం వారిదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం విచారణ సమయంలో ఇలాంటి డ్రామాలను ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరును ప్రజలు మెచ్చుకుంటున్నారని తెలిపారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసీఆర్‌పై చేసిన ఆరోపణలు నిజమే అని కవిత లేఖతో స్పష్టమైందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## సొంతవారి కోసమే చంద్రబాబు సంక్షేమం

పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యాన్ని ఏం చేయదలచుకున్నారు అని ప్రశ్నించారు. ఇప్పటికే ఆరోగ్య శ్రీ బిల్లులు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, జనాలను ఎందుకు ఇలా పట్టి పీడిస్తున్నారు అని విడదల రజని నిలదీశారు. చంద్రబాబు నాయుడు పాలనలో రైతులు రోడ్డెక్కారు, పరిశ్రమల ఊసే లేదు. ఆర్థిక అభివృద్ధి పేరుతో బాబు తన మనుషులకే మేలు చేస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సంక్షేమం అనేది ఆయనకు ఇష్టం లేదు. కరోనా సమయంలో వైఎస్ జగన్ అన్ని వర్గాలకూ మేలు చేశారు. కానీ చంద్రబాబు పాలనలో ప్రజలకు అలాంటి ఆశలన్నీ నీరుగారిపోయాయి. ఇప్పుడు ఏదడిగినా పీపీపీ పద్ధతి అంటు-న్నారు. మెడికల్ కాలేజీల ద్వారా ఆరోగ్య సేవలను జగన్ గారు విస్తృత పరిచారు. రాష్ట్ర ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఆయన భావించారు. 17 మెడికల్ కాలేజీలను తెచ్చారు. వైద్య విద్య చదివే వారి ఆశలను నిజం చేయాలని జగన్ చూశారు. కార్పొరేట్ స్థాయిలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు- చేయాలని జగన్ భావించారు. నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించటానికి అడుగులేశారు. అలాంటి మెడికల్ కాలేజీలను చంద్రబాబు నాయుడు ప్రయివేటీ-కరణ చేస్తున్నారు. ఒక సంస్థతో సర్వే చేయించినట్టుగా కథ నడిపి వారితో రిపోర్టును తెప్పించారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో వారికి అనుగుణంగా రిపోర్టు ఇచ్చారు. ఒక్కో కాలేజీని సంవత్సరానికి 5 వేల చొప్పున లీజుకు ఇస్తున్నారు. 5 వందల కోట్ల విలువైన ఆస్తిని 5 వేలకు ఇవ్వటం ఏంటి?' అని మాజీ మంత్రి విడదల రజని ప్రశ్నించారు.పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యాన్ని చంద్రబాబు నాయుడు ఏం చేయదలచుకున్నారు. ఇప్పటికే ఆరోగ్య శ్రీ బిల్లులు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బాబు ప్రజలను ఎందుకు ఇలా పట్టి పీడిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవటం ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యత నుండి చంద్రబాబు ప్రభుత్వం తప్పుకోవడం సరికాదు. మేము అధికారంలోకి వచ్చాక మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణపై రివ్యూ చేస్తాం. గిరిజన ప్రాంతాల్లో మెరుగైన వైద్యం కోసం వైఎస్ జగన్ అనేక ఏర్పాట్లు- చేశారు. ఇప్పుడు వాటిని కూడా ఈ ప్రభుత్వం నాశనం చేసింది. గిరిజనులకు మరలా డోలీల బాధ తప్పటం లేదు' అని విడదల రజని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఢిల్లీకి చేరిన మాదిగ సామాజిక ఎమ్మెల్యేలు

**మంత్రివర్గంలో చోటు కోసం డిమాండ్**

**న్యూఢిల్లీ, (నినాదం):** తెలంగాణ కేబినెట్ విస్తరణ వివాదం ఢిల్లీకిచేరింది. కేబినెట్‌లో తమకు అవకాశం ఇవ్వాలని మాదిగ సామాజికవర్గం ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలో ఢిల్లీలో నలుగురు తెలంగాణ కాంగ్రెస్ మాదిగ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు మకాం వేశారు. అడ్లూరు లక్ష్మణ్, మందుల సామేల్, కవ్వం పల్లి సత్యనారాయణ, లక్ష్మీ కాంతారావు ఢిల్లీకి వెళ్లారు. వీరు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను వీరు కలువనున్నారు. మంత్రివర్గ విస్తరణలో తమ సామాజిక వర్గ ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని ఖర్గే, కేసీ వేణుగోపాల్‌ను ఈ నలుగురు ఎమ్మెల్యేలు కోరనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం గురించి సీఎం, పీసీసీ, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌కు తెలిపే ఢిల్లీ వచ్చామన్నారు. తమ న్యాయమైన డిమాండ్ అన్నారు. మాదిగ కులస్తునికి ఖచ్చితంగా కేబినెట్‌లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిగ సామాజికవర్గం పెద్ద సామాజిక వర్గమన్నారు. తమ సామాజిక వర్గ ప్రజలకు న్యాయం జరగాలంటే మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గ ప్రతినిధి ఉండాలన్నారు. మాదిగ వర్గం మొదటి నుంచి కాంగ్రెస్‌కు అండగా ఉందని తెలిపారు. మాలలకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల తమకు అభ్యంతరం లేదని చెప్పారు. మంత్రివర్గంలో ఎవరుండాలనేది నిర్ణయించేది అధిష్టానం కాబట్టి ఢిల్లీ వచ్చామన్నారు. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి కచ్చితంగా స్థానం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. మొదటి కేబినెట్ ఏర్పాటు-లోనే తమకు అవకాశం దక్కుతుందని భావించామని.. ఇప్పుడు రెండోసారి కేబినెట్ విస్తరణ జరుగుతుంది కాబట్టి ఇప్పుడు మరోసారి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మాదిగ సామాజిక వర్గంలో ఏ ఎమ్మెల్యేకు అవకాశం ఇచ్చిన తమకు అభ్యంతరం లేదని నలుగురు ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

## అధికారిక ర్యాలీలో
# ఉగ్రదాడి సూత్రధారి

**పాక్ వార్షికోత్సవ ర్యాలీలో కనిపించిన సైఫుల్లా కసూరి**

**లాహోర్:** పాకిస్థాన్ మర్కజి ముస్లిం లీగ్ (పీఎంఎంఎల్) ఆధ్వర్యంలో దేశ అణు పరీక్షల వార్షికోత్సవ ర్యాలీని నిర్వహించింది. ఈ ర్యాలీలో రాజకీయ నేతలతో కలిసి పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సైఫుల్లా కసూరీ సైతం పాల్గొన్నాడు. ఈ సందర్భంగా సైఫుల్లా కసూరీ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి సూత్రధారిని తానేనంటూ భారత్ ప్రకటించిందన్నారు. ఈ విధంగా తాను ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించానని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ పేరిట భారత్ జరిపిన దాడిలో మరణించిన ముద్దస్సీర్ షాహీద్ పేరిట పంజాబ్ ప్రావిన్స్‌లోని అల్లాఅబాద్‌లో ఆసుపత్రులు, రహదారులను నిర్మిస్తామన్నారు. అలాగే అతడి పేరును ఒక సెంటర్‌కు పెడతామని చెప్పారు. ఇక భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుల జాబితాలో ఉన్న తల్హా సయీద్ సైతం ఈ ర్యాలీలో పాల్గొని భారత్‌కు వ్యతిరేకంగా విషం చిమ్మాడు. లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ కుమారుడే ఈ తల్హా సయీద్. 2024లో ఆ దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో లాహోర్ ఎన్ఏ 22 స్థానం నుంచి పోటీ- చేసి ఈ తల్హా సయీద్ ఓటమి పాల య్యాడు. అతడు పాకిస్థాన్ మర్కజి ముస్లిం లీగ్‌కు అనుబం ధంగా కొనసాగుతున్నాడు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో గతంలో చేసుకున్న సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. భారత్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ, ఇస్లామాబాద్, ఫైసలాబాద్ తదితర నగరాల్లో పీఎంఎంఎల్ ఆధ్వర్యంలో భారీగా ఆందోళనలు చేపట్టింది. ఈ ఆందోళనల్లో హాఫీజ్ సయీద్ సైతం పాల్గొని భారత్‌కు వ్యతిరేకంగా విమర్శలు గుప్పించిన విషయం విధితమే. ఇక అంతర్జాతీయంగానే కాదు.. పాకిస్థాన్‌లో సైతం లష్కరే తోయిబాపై నిషేధం ఉంది. 2008 ముంబై దాడులకు ఇతడే సూత్రధారి అని ఐక్యరాజ్యసమితి గతంలోనే ప్రకటించింది. అతడు ఈ పీఎంఎంఎల్ వెనుక ఉండి నడిపిస్తున్నాడనే చర్చ బలంగా సాగుతోంది.

## మారు వేషంలో కలెక్టర్ పర్యటన

**గుంతకల్లు ఆస్పత్రి పరిశీలించి ఆరా**

**అమరావతి, (నినాదం):** అనంత జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వినోద్ కుమార్ మారువేషంలో జిల్లాలో పర్యటించారు. ప్రజల సమస్యలను తెలుసుకునే ప్రయత్నంలో భాగంగానే ఆయన ఈ పని చేశారు. ప్రజాసేవకు నూతన మార్గంగా జిల్లా కలెక్టర్ తీసుకున్న చర్యలతో.. అనంతపురం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే, తాజాగా, కలెక్టర్ వినోద్ కుమార్ మారువేషంలో గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో అర్ధరాత్రి తనిఖీలు చేశారు. అయితే, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సామాన్యుడిలా గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కలియతిరు గుతూ.. రోగుల యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖానికి మాస్క్, మెడలో టవల్ కప్పుకుని ప్రభుత్వ ఆసుపత్రి మొత్తాన్నీ పరిశీలించారు. ఆసుపత్రి బయట చెప్పులు విడిచి వెళ్లి.. రోగులు, ప్రభుత్వాసుపత్రి సిబ్బందిని కలెక్టర్ వినోద్ కుమార్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఉత్తమ నటుడిగా గద్దర్ అవార్డు



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడు (పుష్ప-2) అవార్డు దక్కింది. దీనిపై తాజాగా అల్లు అర్జున్ ఎక్స్ వేదికగా స్పందిం చారు. తనకు ఈ అవార్డును ఇవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపాడు. పుష్ప-2 సినిమాకు గాను తొలిసారి బెస్ట్ యాక్టర్ అవార్డు తీసుకుం టున్నందుకు చాలా సంతోషంగా ఉంది.ఈ గౌరవాన్ని నాకు కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు. ఉత్తమ నటుడిగా అవార్డు పొందిన ఘనత అంతా మా డైరెక్టర్ సుకుమార్, ప్రొడ్యూసర్లు, మా మూవీటీమ్ కే దక్కుతుంది.ఈ అవార్డు నాఫ్యాన్స్‌కు అంకితం చేస్తున్నాను. అభిమానులు చూపించే అవాజ్యమైన ప్రేమ, మద్దతు నాలో స్ఫూర్తిని నింపుతూనే ఉంటాయి' అంటూ అల్లు అర్జున్ రాసుకొచ్చారు. ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.గతంలో పుష్ప మొదటి పార్టుకు జాతీయ ఉత్త మ నటుడిగా అల్లు అర్జున్ అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే.

## పోలీసులకు చిక్కిన మరో 'హిడ్మా'

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకుడుహిడ్మా ఏ మోహన్ పోలీసులకు చిక్కాడు. అయితే ఇతను పోలీసులు ముమ్మరంగా గాలించే మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, కేంద్ర కమిటీ సభ్యుడు మడివి హిడ్మా కాదు. ఒడిస్సా జిల్లా కోరాపుట్ ఏరియా కమిటీ సభ్యుడు కుంజం హిడ్మా. అయితే ఈ విషయం పూర్తిగా నిర్ధారించుకోకుండానే పలు చానల్స్, పత్రికలు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు లీడర్ మడివి హిడ్మాని పోలీసులు పట్టుకున్నట్లుగా ప్రచారం చేశాయి. వివరాలు ఇలా ఉన్నాయి. కోరాపుట్ జిల్లా పోలీసులు, జిల్లా స్వచ్ఛంధ దళం (డివిఎఫ్) నిర్వహించిన ఉమ్మడి యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో భాగంగా ఈ హిడ్మాని పట్టుకొని అతని వద్ద నుంచి ఏకె 47 రైఫిల్, 35 రౌండ్ల మందుగుండు సామగ్రి,117 డిటోనేటర్లు (ఎలక్ట్రిక్ అండ్ నాన్-ఎలక్ట్రిక్), గన్‌పౌడర్, రేడియోలు, కత్తులు, మావోయిస్టు పార్టీ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. చాలా చురుకైన పాత్ర పోషించే ఈ జూనియర్ హిడ్మా అరెస్టు మూలంగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి గట్టి దెబ్బ తగిలినట్లుగా భావిస్తున్నారు.

## పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు

బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రకటించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణినీ రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం" అని భట్టి విక్రమార్క తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు

# అధికారం కోసం రాజకీయ డ్రామాలు

**ఎందరో ఉద్యమకారులను మింగిన బిఆర్ఎస్**

**అధికారం కోసం ఏమైనా చేసే కెసిఆర్ కుటుంబం**

**ఎందరో రాజకీయ జీవితాలను నాశనం చేసిన ఘనత**

**కెసిఆర్ ఫ్యామిలీపై మండిపడ్డ ఎమ్మెల్యే యెన్నం**



**హైదరాబాద్, (నినాదం):** బీఆర్ఎస్‌లో కవిత ఎపిసోడ్ తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. కవిత తన తండ్రి కేసీఆర్‌కు లేఖ రాయడం, లేఖలోని అంశాలు, శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. అలాగే కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న పరిస్థితులపై అధికారపక్ష నేతలు తమదైన రీతిలో స్పందిస్తున్నారు. ఇందంతా డ్రామా అటూ కొట్టిపారేస్తున్నారు. తాజాగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ.. కల్వకుంట్ల ఫ్యామిలీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు తెరతీశారంటూ మండిపడ్డారు. ఇదంతా కేవలం స్టంట్ రాజకీయమని అన్నారు. భారత దేశం కర్మ భూమి అని.. ఇక్కడి పాపలకు ఇక్కడే శిక్ష అనుభవించాలన్నారు. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారని.. అందులో కవిత పాత్ర కూడా ఉందని ఆరోపించారు. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది అంటూ కల్వకుంట కుటుంబంపై విమర్శలు గుప్పించారు. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని అప్పుడే చెప్పానన్నారు. పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు ప్రజలకు రుద్దారని ఫైర్ అయ్యారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని అన్నారు. దీనితో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అధికారంలోకి రావడానికే కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. కేకే, మహేందర్ రెడ్డిని గెంటేసింది తమరు కాదా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు కల్వకుంట్ల కుటుంబం కొత్త సినిమా చూపిస్తోందని అటూ కామెంట్స్ చేశారు. పాలనకు కేటీ-ఆర్ అనర్హుడని కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ అధికారం కోసం మాత్రమే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార దాహం కోసం చూస్తున్నారన్నారు. కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. వీరి డ్రామాలు ఇక చాలించాలని, ప్రజలుకూడా వీరి రాజకీయాలు గమనించాలని అన్నారు.

# ఆదివారాల్లోనూ రేషన్ పంపిణీ

ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. జూన్ ఒకటి నుంచి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీకి ప్రభుతం అన్ని ఏర్పాట్లు చేసింది. దాదాపు 29,760 రేషన్ డిపోల ద్వారా ఇచ్చేలా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు- పూర్తి చేసింది. విజయవాడ మధురానగర్‌లోని 218 రేషన్ షాపులో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ స్వయంగా పరిశీలించారు. ఈపోస్ మిషన్, ఎలక్ట్రానిక్ కాటా పని తీరును దగ్గరుండి మరీ చెక్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... 'జూన్ 1 నుంచి రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తాం. 29,760 షాపుల్లో అన్ని ఏర్పాట్లు- చేశాం. గత ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పేరుతో మాయ చేసింది. వేల కోట్లు- దుర్వినియోగం అయ్యేలా చేశారు. ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ షాపుల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టాం. రైస్ స్మగ్లింగ్ అనేది లేకుండా చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈకేవైసీ 96 శాతం పూర్తి చేశాం.. దేశంలోనే ఇది ఒక రికార్డు. పనులు మానుకుని రేషన్ వ్యాన్ కోసం ఎదురు చూసే విధానానికి స్వస్తి పలికాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజల కోసం పని చేస్తున్నాయని చెప్పారు.'కోటి 46 లక్షల రేషన్ కార్డులు ఏపీలో ఉన్నాయి. జూన్ ఒకటి నుంచి 4.40 లక్షల మందికి సరుకులు ఇస్తున్నాం. మార్కెట్‌లో ధరలు పెరుగుదల ఉంటే సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా ఇస్తాం. ప్రతి రేషన్ షాపు ఫొటో తీసి యాప్ ద్వారా ఆన్ లైన్లో ఉంచాం. అన్ని షాపులకు ఈ సాయంత్రానికి సరుకులు చేరుతాయి. ఈపోస్ మిషన్, కాటా, సర్వీసింగ్ ఉచితంగా చేయిస్తున్నాం. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ట్రయల్ రన్ నిర్వహించాం. 218 షాపు డీలర్ పసుపులేటి శివప్రసాద్ ముప్పై యేళ్లుగా డీలర్‌గా ఉన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇళ్లకే వెళ్లి సరుకులు అందజేస్తాం. అన్ని విధాలా డీలర్లను కూడా ఇందుకు సన్నద్ధం చేశాం. 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయి. ఎండియూలు పది శాతం డబ్బులు కట్టారు. మిగతా డబ్బు కార్పొరేషన్ ద్వారా కట్టి.. వాహనాలు వారికే ఇస్తున్నాం. ప్రజలు కూడా రేషన్ షాపుల ద్వారానే ఇవ్వాలని కోరుతున్నారు. 15 రోజుల్లో వారికి వీలున్న సమయాల్లో సరుకులు తెచ్చుకుంటారు. 29,760 రేషన్ షాపుల్లో సరుకులు పంపిణీ ఉంటు-ంది. మార్కెట్లో పెరిగే వస్తువులను బట్టి.. రేషన్ షాపుల్లో తక్కువ ధరకే అందిస్తాం. ప్రతి కుటు-ంబానికి ఆహార భద్రత కల్పించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశం' అని మంత్రి నాదెండ్ల తెలిపారు.

# అక్రమ కేసులతో మా నాన్నను భయపెట్టలేరు: కాకాణి పూజిత

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజితా రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'మా నాన్నని అక్రమంగా అరెస్ట్ చేశారు. ప్రజలకి మంచి చేసిన ప్రతీసారి మా నాన్న మొహంలో ఆనందం కనిపిస్తుంది. కరోనా సమయంలో ప్రాణాలని కూడా లెక్కచేయకుండా ప్రజలకి సదుపాయాలు కల్పించారు. మంత్రిగా పనిచేసిన రెండేళ్లలో మా నాన్నని నేను ఒక పదిసార్లు మాత్రమే చూశాను.. ఎప్పుడు జనాల్లోనే ఉండేవారు. ప్రతిపక్షాన్ని రాజకీయ ప్రత్యర్థులుగా మాత్రమే చూడాలని.. శత్రువులుగా చూడొద్దని మా నాన్న చెప్పేవారు. అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం చాలా బాధాకరం.

గతంలో పెట్టిన కేసుల్లో విచారణకు నాన్న వచ్చారు. ఈ అక్రమ కేసులో అరెస్ట్ చేస్తారని తెలిసి దూరంగా ఉన్నారు. హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ ఇంకా విచారణలో ఉంది. విచారణలో ఉండగానే అరెస్ట్ చేసి బెదిరించాలని చూస్తున్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలని బెదిరించాలని, భయపెట్టాలని చూస్తున్నారు. మా నాన్నకు అండగా నిలుస్తున్న కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు చెబుతున్నాం. మా నాన్న కడిగిన ముత్యంలా బయటకి వస్తారు' అని వ్యాఖ్యానించారు.

## భాజపా స్టేట్ ఫైట్ తప్ప..
# స్ట్రీట్ ఫైట్ చేయదు.
## ఈటల రాజేందర్

హైదరాబాద్: తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. "భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు. నీచ రాజకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోంది. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలి. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయుతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతా" అని ఈటల తెలిపారు."భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావో యిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారం లోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా?" అని ఈటల ప్రశ్నించారు.

# జూరాల 10 గేట్లు ఎత్తివేత



**జూరాల, (నినాదం):** జూరాల కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలులకు కృష్ణానది కి వరద పోటెత్తుతోంది. భారీ వర్షాలు, వరదతో కృష్ణానదిపై గల ప్రాజెక్టుల్లోకి వరద నీటి ప్రవాహం భారీగా వచ్చి చేరుతోంది. మహబూబ్ నగర్లో ఉన్న జూరాల ప్రాజెక్టుకు ) వరద నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో.. గురువారం సాయంత్రం ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తివేశారు అధికారులు. ప్రస్తుతం ప్రాజెక్టుకు 66 వేల క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉండగా.. 10 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ఈ నీరంతా దిగువన గల శ్రీశైలం ప్రాజెక్టులోకి చేరనుంది. కాగా మే నెలలో జూరాల గేట్లు ఎత్తివేయడం ప్రాజెక్టు చరిత్రలోనే ఇది మొదటిసారి అని అధికారులు పేర్కొన్నారు. అయితే అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. కృష్ణా, దాని ఉపనదుల్లో ఎన్నడూ లేనంత వరద నీరు వచ్చి చేరుతోంది.

# ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, (నినాదం):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులోఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా.. గురువారం విచారణ జరిగింది. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు మంజూరు చేసింది. అలాగే ఇండియా వచ్చేందుకు పాస్ పోర్ట్‌ను కూడా సుప్రీం ధర్మాసనం మంజూరు చేసింది. మూడు రోజుల్లో ఇండియా రావాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా విచారణకు పూర్తిగా సహకరిం చాలని ప్రభాకర్ రావుకు న్యాయస్థానం ఆదేశించింది. మూడు రోజుల్లో ఇండియా వచ్చి దర్యాప్తునకు సహకరిస్తా అని వెంటనే అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ బివి నాగ రత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికిప్పుడు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. కాగా.. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గతంలోనే తెలంగాణ కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు.

బెయిల్ ఇస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ప్రభాకర్ రావుకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు ప్రభాకర్ రావు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. . తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికాలో ప్రభాకర్ రావు పిటిషన్ వేయగా.. అందుకు అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

మరోవైపు జూన్ 20 లోపు కోర్టులో హాజరుకావాలని లేదంటే ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిసామం టూ నాంపల్లి కోర్టు ఇటీవల స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు ఇంటి గోడకు పోలీసులు నోటీ-సులు కూడా అంటించారు. ఇలా ప్రకటిస్తే ప్రభాకర్ రావు ఆస్తులను కూడా జప్తు చేసే అధికారం దర్యాప్తు సంస్థకు ఉంటుంది.

# రాయలసీమ అడ్డా..టిడిపి గడ్డ

అభివృద్ధి వికేంద్రీకరణ అనేది మన అజెండా. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చింది. కొత్త పరిశ్రమలు తీసుకురాక పోగా..పక్క రాష్ట్రానికి పంపారు. ప్రమాదకర మద్యంతో 30వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. గత ప్రభుత్వం మద్యం ద్వారా రూ.వేల కోట్లు లూటీ చేసింది. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కూటమి ఏర్పడింది. ప్రజ లు కూటమిని ఆశీర్వదిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి హామీ నిలబెట్టుకుం టున్నాం అని లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.అప్పుడు హైటెక్ సిటీ ఇప్పుడు క్వాంటం హాలీ అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇక, నా పైన కూడా 23 కేసులు పెట్టారు.. తగ్గేదే లేదు అని ఆనాడే చెప్పాం.. విధ్వంసం పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది.. ఒక్క కంపెనీ తీసుకురాక పోగా ఉన్న కంపెనీలను పక్క రాష్ట్రాలకు వెళ్లేలా చేశారు.. జే బ్రాండ్ లిక్కర్ పేరుతో మద్యం కంటే విషం పంచారని ఆరోపించారు. అయితే, పవన్ కళ్యాణ్ నాకు అన్నతో సమానం.. జెండాలు, అజెండాలు పక్కన పెట్టి పవన్ కళ్యాణ్ మన కోసం పని చేశారని చెప్పుకొచ్చారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సులలో ఫ్రీబస్ ను నా అక్కా చెల్లెమ్మలకు కల్పిస్తున్నాం అన్నారు. అలాగే, 16 వేల మందితో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం.. గత ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులందరూ కూటమి ప్రభుత్వానికి సహకరించారు.. ఉద్యోగుల సమస్యలన్నింటినీ ఒక పద్ధతి ప్రకారం కూటమి సర్కార్ పరిష్కరిస్తుంది.. 8 లక్షల కోట్ల పెట్టుబడులు ఒప్పందాలు కుదిరాయి, దీని ద్వారా 6 లక్షల ఉద్యోగాలు వస్తాయని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.అలాగే, వైసీపీ హయాంలో ఇబ్బంది పడ్డ కుటుంబాలను కలుస్తున్నాను అని మంత్రి లోకేష్ తెలిపారు. వైసీపీ కార్యకర్తల్లారా ఏనాడైనా మీ నాయకుడు కలిశారా?.. 25 ఎంపీ స్థానాల్లో కూటమి 21 స్థానాల్లో గెలిచింది.. దీంతో కేంద్ర ప్రభుత్వం మనతో కలిసి పని చేస్తుంది.. మూడు పార్టీలు కలిసి ఉన్నప్పుడు చిన్న చిన్న సమస్యలు సహజం.. మిస్ ఫైర్లు, క్రాస్ ఫైర్లు, విడాకులు ఉండకూడదు.. ఈగోలు వదిలి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. ఇక, తల్లిని చెల్లిని గెంటింది ఎవరు?.. బాబాయినీ చంపింది ఎవరు?.. జే బ్రాండ్ అమ్మి ప్రజల రక్తం పీల్చింది ఎవరు?.. అందరూ రెడ్ బుక్ రెడ్ బుక్ అంటున్నారు.. ఎందుకయ్యా అంత భయం.. రెడ్ బుక్ అనగానే ఒకడికి గుండెపోటు-, ఇంకొడికి బాత్ రూంలో కాలు విరిగింది, మరొక్కడు ఎక్కడ ఉన్నాడో తెలియదు.. అర్థమైందా రాజా.. రాయ లసీమ గడ్డా టీడీపీ అడ్డా అని నారా లోకేష్ వ్యాఖ్యానించారు.

# రెడ్డిపల్లి అడ్డాగా...! పశువుల దందా...

**అటవీగ్రామాలే అడ్డాలు**
తూర్పు ప్రాంతాల్లోని అనేక అటవీ గ్రామాలు అక్రమ దందాలకు అనువుగా ఉండటంతో అడ్డాలుగా మార్చుకుంటున్నారు. చుట్టూ అటవీ ప్రాంతం ఎవరికి అనుమానాలు రాకుండా ఉండే ఏరియా కావడంతో పశువుల అక్రమ రవాణాకు సులువుగా మార్చుకుంటున్నారు. రెడ్డిపల్లి, కనుకునూరు, సింగంపల్లి, భూపాలపల్లి మండలం నాగారం గ్రామాల్లో ఈ దందా జోరుగా సాగుతున్నది.

**పక్క రాష్ట్రాల నుంచి సరహద్దులు దాటించి**
మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కొనుగోలు చేసిన పశువులను గోదావరినది మీదుగా సరిహద్దులు దాటిస్తున్నారు. అక్కడి నుంచి అటవీ గ్రామాలకు తీసుకువచ్చి అక్రమ రవాణాకు బీజం వేస్తున్నారు. నిత్యం వందల సంఖ్యలో పశువులను తీసుకుచ్చి అన్‌లోడ్ చేస్తున్నారు. అటు తర్వాత అక్కడి నుంచి హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు.

**హైటెక్ తరహాలో కంటైనర్ వ్యాన్‌లలో**
సినిమాల్లో కంటైనర్ వ్యాన్‌లు, లారీల్లో అక్రమ రవాణా చేసినట్లుగానే ఇక్కడ సైతం కంటైనర్ వ్యాన్‌లలో పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నారు. సరిహద్దులు దాటించిన పశువులను ఇక్కడ ఒకటి రెండు రోజులు ఉంచి అక్కడి నుంచి కంటైనర్‌లలో ఎవరికి అనుమానం రాకుండా అక్రమంగా తరలిస్తున్నరు. గత కొంత కాలంగా ఈ వ్యవహారం జరుగుతుండగా పోలీసులు అడ్డుకట్ట వేయలేక పోయారు.

**ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకు**
మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో తక్కువ ధరకు పశువులను కొనుగోలు చేసిన అక్రమ వ్యాపారులు హైదరాబాద్ లాంటి నగరాల్లోని కబేరాలకు తరలించి పెద్ద మొత్తంతో సొమ్ము చేసుకుంటున్నరు. రైతులను మభ్యపెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేసిన వ్యాపారులు దళారుల సాయంతో ఈ దందాను మూడు పువ్వులు ఆరు కాయల్లా కొనసాగిస్తూ కోట్లు సంపాదిస్తున్నారు. అటవీ గ్రామాల్లోని అమాయకులను ఈ దందాలోకి దింపి అక్రమ రవాణాకు వాడుకుంటున్నరు.

**కోతకు తరలిపోతున్న మూగజీవులు**
హైదరాబాద్ లాంటి నగరాల్లో పశువుల మాంసానికి డిమాండ్ ఉంటటంతో ఇక్కడి నుంచే కోతకు మూగజీవాలను అక్రమ రవాణా చేస్తున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది దళారులు ఈ దందాను కొనసాగిస్తున్నరు. వ్యవసాయం పేరుతో పశువులను కొనుగోలు చేసి కోతకు తరలిస్తున్నట్లు సమాచారం. అయితే కాటారం మంథని ప్రధాన రహదారిపై పశువులను తరలిస్తున్న కంటైనర్ పట్టుబడ్డ వ్యవహారంలో పోలీసులు కూపీ లాగితే ఈ దందాకు అడ్డుకట్ట పడే అవకాశాలున్నాయి.

# పిల్లలకు సరైన సమయంలో టీకాలు ఇవ్వాలి

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సి గౌరీ
- హెచ్‌ఎంఐఎస్, రోటాసిల్ వ్యాక్సిన్, క్యాచ్ అప్ క్యాంపెయిన్‌పై సమీక్ష, సిబ్బందికి శిక్షణ



**మేడ్చల్ మల్కాజిగిరి, మే29, (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం, అంతాయిపల్లి సమావేశ మందిరంలో, శిక్షణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ. గౌరీ ఆధ్వర్యంలో జరిగింది. హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్ ఎం ఎస్) రెండు డోసుల రొటాసిల్ వ్యాక్సిన్ పరిచయం, టీకా క్యాచ్ అప్ క్యాంపెయిన్ పై సమీక్ష చేశారు. జిల్లాలోని అన్ని రిపోర్టింగ్ సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. వారికి డేటా నమోదు, కొత్త టీకా షెడ్యూల్ అమలు ఎన్ఆర్వీ క్యాంపెయిన్ నిర్వహణ పై పూర్తి వివరాలు అందించబడింది. ఈ సందర్భంగా డా. సీ. గౌరి మాట్లాడుతూ, పిల్లలను జబ్బుల నుండి రక్షించడంలో సమయానికి టీకాలు ఇవ్వడం చాలా ముఖ్యమని అన్నారు. అలాగే, హెచ్‌ఎంఐఎస్ లో ఖచ్చితమైన ప్రతిఒక్కరి డేటా నమోదు చేయడం ద్వారా ఆరోగ్య వ్యవస్థను మెరుగుపరచవచ్చని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. శోభారాణి, జిల్లా టీకాకరణాధికారి డా. కౌశిక్ పాల్గొన్న సిబ్బందికి సాంకేతిక మార్గదర్శకత్వం అందించారు,

# పొట్టేలు సినిమాకి గద్దర్ అవార్డు

- రాష్ట్ర ప్రభుత్వానికి సినిమా డైరెక్టర్ ధన్యవాదాలు
- నటుడు కనకం వెంకట్



**భీమదేవరపల్లి మే 29 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డులలో తను నటించిన పొట్టేల్ సినిమా ఉండడం తో రాష్ట్ర ప్రభుత్వానికి సినిమా డైరెక్టర్ కి కనకం వెంకట్ ధన్యవాదాలు తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని మంగళపల్లి గ్రామంలో పుట్టి తెలంగాణ ఉద్యమ కళాకారునిగా తన ప్రస్థానం మొదలుపెట్టి యూట్యూబ్లో అనేక షార్ట్ ఫిలింలో నటించి నటనలో తనదైన ప్రత్యేకతను చాటుకున్నాడు, నటనపై ఆయనకు ఉన్న ఇష్టంతోనే సినిమా అవకాశాలకు కూడా వచ్చాయి. వచ్చిన సినిమా అవకాశాలను వినియోగించుకుంటూ సుమారు పదికి పైగా సినిమాలలో నటించగా గ్రామీణ నేపథ్యంలో తీసిన పొట్టేలు మూవీ లో నటుడు అజయ్ తో నటించాడు. కనకం వెంకట్ నటించిన సినిమాకి గద్దర్ అవార్డు రావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు ఆయన అభిమానులు ఆయనను అభినందించారు.

# పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు ఘనస్వాగతానికి భారీ ఏర్పాట్లు



**మల్హార్ మే 29(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్ర తాడిచెర్ల మూడు దశాబ్దాలుగా సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన దళిత యోధుడు. అభినవ అంబేద్కర్ శ్రీ మంద కృష్ణ మాదిగ గారు దేశ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీ అవార్డు అందుకొని దేశ రాజధాని ఢిల్లీ నుండి ఓరుగల్లు గడ్డపై అడుగుపెడుతున్న సందర్భంగా మాదిగ ఉప కులాలు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మలహార్ రావు మండల అధ్యక్షులు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మలహార్ రావు మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ ,మాదిగ ఎం ఎస్ ఫ్ మండల అధ్యక్షులు ఇందారపు సిద్దు,మాదిగ ఇందారపు కుమార్, మాదిగ ఇందారపు ఆది, మాదిగ తాండ్ర పవన్ ,మాదిగ ఇందారపు రఘువరన్ ,మాదిగ ఇందారపు చరణ్ ,మాదిగ అభి మాదిగ హేమంత్, మాదిగ జంగం అనిల్ ,మాదిగ ఇందారపు చరణ్, తదితరులు పాల్గొన్నారు.


**SMFG Grihashakti** Nayi Asha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లె రోడ్, పొరూర్, చెన్నై-600116, టిఎన్.

**డిమాండ్ నోటీస్**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") లోని నిబంధనల క్రింద. ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట ఎస్ఎంహెచ్ఎఫ్‌సిగా రిఫర్ చేయబడును) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. దిగువ సంతకందారు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను ఉద్దేశ్యపూర్వకంగా అందుకోనట్లు భావించినారు అందువలన నోటీసును రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి.

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (SHRIRAM Finance)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**
ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ...

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన (అనుబంధం-IV) (రూల్-8(1))

**కెనరా బ్యాంక్** భారత ప్రభుత్వ రంగ సంస్థ — సిండికేట్ Syndicate
రికవరీ ఆఫీస్: హైదరాబాద్ నార్త్
బ్రాంచ్ ఆఫీస్: అబిడ్స్ (0606) చిరునామా: ఇంటి నెం: 4-1-954, 2వ అంతస్తు, అబిడ్స్ రోడ్, హైదరాబాద్ - 500009.
**డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))**
ప్రదేశం: హైదరాబాద్, తేదీ: 20.05.2025 — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**కెనరా బ్యాంక్** భారత ప్రభుత్వ రంగ సంస్థ — సిండికేట్ Syndicate
రికవరీ ఆఫీస్: హైదరాబాద్ నార్త్
బ్రాంచ్ ఆఫీస్: డీఎడిఓ (13051), డోర్ నెం.10-1-126, గ్రౌండ్ ఫ్లోర్, అశోకా ప్లాజా, గోల్కొండ హోటల్ పక్కన, మసాబ్ ట్యాంక్, హైదరాబాద్ - 500028.
**డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))**
ప్రదేశం: హైదరాబాద్, తేదీ: 26.05.2025 — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**కెనరా బ్యాంక్** భారత ప్రభుత్వ రంగ సంస్థ — సిండికేట్ Syndicate
రికవరీ ఆఫీస్: హైదరాబాద్ నార్త్
బ్రాంచ్ ఆఫీస్: బొలారం (13459), చిరునామా: ఇం.నెం: 9-4-76/2, సలీం మసూద్ కాంప్లెక్స్, ఖద్యద్దూర, హైదరాబాద్ 500008
**డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))**
ప్రదేశం: హైదరాబాద్, తేదీ: 26.05.2025 — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**AANANDALAKSHMI** spinning mills ltd
**ఆనంద లక్ష్మీ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్**
E-mail I.D: info@aanandalakshmi.com; Website: www.aanandalakshmi.com CIN- L17121TG2013PLC086564
నమోదిత కార్యాలయం: 6వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్ - 500 003. ఫోన్: 91-40-27843333
31.03.2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాలు (ఇపిఎస్ మినహా రూ.లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు 31-03-2025 ఆడిట్ అయినవి | 31-12-2024 ఆడిట్ కానివి | 31-03-2024 ఆడిట్ అయినవి | సంవత్సర ముగింపు 31-03-2025 ఆడిట్ అయినవి | 31-03-2024 ఆడిట్ అయినవి |
|---|---|---|---|---|---|
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 297.00 | 52.40 | 50.80 | 431.77 | 673.93 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం / (నష్టం) (పన్నుకు పూర్వము, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్) | 271.41 | 29.26 | 45.39 | 338.34 | 594.37 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 271.41 | 29.26 | 45.39 | 338.34 | 685.35 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుల తర్వాత (మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 271.41 | 29.26 | 45.39 | 338.34 | 685.35 |
| ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) కలిగివుంటాయి) | 271.41 | 29.26 | 45.39 | 338.34 | 685.35 |
| ఈక్విటీ వాటా మూలధనం | 349.93 | 349.93 | 349.93 | 349.93 | 349.93 |
| రిజర్వులు (గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా రీవ్యాల్యేషన్ రిజర్వు మినహా) | | | | | |
| ఒక వాటాకు ఆదాయములు (వార్షికం కానిది) | | | | | |
| బేసిక్: (రూ.) | 7.76 | 0.84 | 1.30 | 9.67 | 19.59 |
| డైల్యూటెడ్: (రూ.) | 7.76 | 0.84 | 1.30 | 9.67 | 19.59 |

**గమనికలు:**
పైన తెలిపిన త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com and www.aanandalakshmi.com వద్ద కూడా లభ్యమగును.

డైరెక్టర్ల బోర్డు తరపున మరియు కొరకు
ఆనంద లక్ష్మీ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
దేవేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్ & సిఎఫ్ఓ
ప్రదేశము: సికింద్రాబాద్
తేది: 28.05.2025

# కులమతాలే రాజకీయ ఎజెండా !

దశంలో కుల రాజకీయాలు మళ్లీ ఊపందుకున్నాయి. కులాల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నది మాత్రం..అగ్రకులాల వారే. ఇతర కులాల వారికి ఓ బొక్కేసి...వారిపేరు చెప్పి అధికారం చెలాయిస్తున్నారు. అంతే తప్ప వారికి రాజ్యాధికారం మాత్రం అప్పగించడం లేదు. ఎస్సీ,ఎస్టీలకు అధికారం చెలాయించే పదవులు లేనేలేవు. రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము ఉన్నా... ఆ పదవి ఓ ఉత్సవ విగ్రహం లాంటిదే. పార్టీ అధ్యక్ష పదవులు మొదలు సిఎంలు, ప్రధానులు, ఇలా అంతా అగ్ర కులాల పెత్తనమే నడుస్తోంది. బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను కేవలం ఓటు బ్యాంక్ చేసుకుని రాజకీయాలు చేస్తూ..అధికార పెత్తనం చెలాయిస్తూ దేశాన్ని అభివృద్దిలో పరుగులు పెట్టకుండా అడ్డుకుంటున్నారు. కులాల కుంపట్లు రగిల్చి సాధించేదేమీ లేదు. అవతల అన్ని దేశాలు అభివృద్దిలో దూసుకుపోతుంటే మనం మాత్రం కులాలు, వర్గాలు అంటూ కొట్టుకు చస్తున్నాం. దీనికితోడు సిద్ధాంత నిబద్ధత లేని రాజకీయాలు సాగుతున్నాయి. విద్వేషాలు, వివాదాలతో రాజకీయాల్లో నెగ్గుకు రావడం కుదరదు. దేశంలో అనేక తప్పిదాలకు కారణమైన కాంగ్రెస్ ఇప్పుడు ఎదుటి పార్టీని విమర్శిస్తూ అధికారం కోసం అర్రులు చాస్తోంది. ఇకపోతే అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపిఏ పదేళ్ల కాలంలో చేసిన తప్పులు లెక్కించడానికి సమయం సరిపోదు. పదేళ్లలో దేశాన్ని వెనక్కి నెట్టిన ఘనులు వీరు. ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించడం దారుణం కాక మరోటి కాదు. గతంలో సర్జికల్ స్ట్రయిక్స్‌ను సైతం విమర్శించారు. ఇవన్నీ ప్రజలు ఇంకా మరచిపోలేదు. వీటిని విస్మరించి బిజెపి చేస్తున్న పాలనపై విమర్శలు చేయడం ద్వారా తమ తప్పులను కప్పిపుచ్చు కోవడం కుదరదు. దమ్ముంటే తాము చేసే తప్పులను, తప్పుడు నిర్ణయాలపై చర్చకు రావాలి. ఇకపోతే ఎంతసేపు విభజించు పాలించు అన్న రీతిలో కులమతాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావడం కూడా కుదరకపోవచ్చు. కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహిస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీకరణ తో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. దేశ విభజన జరిగింది. ఇంకా ఆ పీడకల నుంచి మనం బయటపడలేదు. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న

సంపాదకీయం




అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండిరచాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తి చూపాల్సిందే. ప్రజా సంక్షేమానికి పోరాడాల్సిందే. ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని మంచి పాలన అందించేందుకు అసవరమైన సూచనలు ఇవ్వాల్సిందే. కానీ ఇంకా దేశంలో సగం జనాభాగా అవుతున్న వారిని కూడా మైనార్టీలుగా చూపుతూ.. ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతి లో భాగంగా చూడాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం వారి దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యలపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో హిందువులను కించపరిచే రాజకీయాలు చేయడం మానాలి. ఎంతసేపు ఆర్ఎస్ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మగా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని కాంగ్రెస్, వామపక్ష నేతలు చేస్తున్న విమర్శలు హిందువులను అవమానించడం తప్ప మరోటి కాదు. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణితో ఉంది.హిందువులు ఏదైనా చేస్తే దానిని భూతద్దంలో చూపించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండిరచడంలో నాలుకలు మడతపడే స్తున్నారు. ఇందుకు మొన్నటి పహల్గామ్ దాడి తరవాత ముస్లిం టెర్రరిజాన్ని గట్టిగా కడిగి పారేయడంలో రాజకీయ పార్టీలు వెనకంజ వేశాయి. అందుకే ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా లెఫ్ట్ ఉండలేక పోతోంది. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహిస్తోందని..

అంటున్న వారు ఇస్లామిక్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. వామపక్షాల ఐక్యత అన్నది నినాదంగా మారుతోంది. ఏళ్లుగా ఈ విషయంలో తర్జనభర్జనలే తప్ప కార్యాచరణ లేకుండా పోవడానికి వారి పిడి వాదాలే కారణం. ప్రపంచం అంతా మారుతోంది. ఏ దేశమైనా సమస్యలతోనే పోరాడుతోంది. వీరు నమ్ముతున్న చైనా కూడా ప్రజల స మస్యలను ఎజెండా చేసుకునే పోరాడుతోంది. అయినా అక్కడ ఇస్లాంకు స్థానం లేకుండా అణచి వేస్తున్నారు. దీనిని ఇక్కడి కమ్యూనిస్టులు గుర్తించరు. ప్రస్తావించరు. చైనా తీరును ఎండగట్టరు. కానీ భారతదేశంలో కలసిమెలసి జీవించే విధంగా ప్రజలు ముందుకు సాగుతున్నా..వీరు ఆజ్యం పోస్తుంటారు. ఈ ప్రయత్నాల నుంచి వారు బయటప పడాలి. విపక్షాలు కూడా ప్రజల ఎజెండాతో ముందుకు సాగాలి. అప్పుడే ప్రజలు కూడా ఆదరిస్తారు. కులమతాలను పక్కన పెట్టి పేదల ఆర్థిక అభివృద్దికి ముందుకు సాగాలి. పేదలు లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలి. అప్పుడే దేశం బాగుడపుతుంది.



## మంచి మాటలే కొండంత ఓదార్పు!

మాటలను ఆచితూచి వాడాలి. వినయంగా ఉండాలి. ఎదుటివారికి స్వాంతన కలిగించేలా మాట్లాడాలి. మన ప్రవర్తన ఎదుటివారిలో ధైర్యాన్ని నింపాలి. నేనున్నానని భరోసా ఇవ్వగలగాలి. భగవంతుడు కూడా ఇదే కోరుకుంటాడు. కొంతమంది అకారణంగా మాటల ఈటెలతో ఎదుటి వారి మనసును గాయ పరుస్తారు. అది వారి నైజం. శారీరక గాయంలా, మానసిక గాయం బయటికి కనిపించదు గాని ఆలోచనలను అస్థిరపరుస్తుంది. అటువంటివారిని కనిపెట్టి ఉపశమనంగా చెప్పే మాటలు మనసు గాయానికి చల్లదనాన్ని ఇచ్చే లేపనమై కర్తవ్యాసక్తులను చేస్తాయి. అందరూ మానసికంగా దృఢంగా ఉండరు. మానసిక అధైర్యులు ఉంటారు. వారిని కనిపెట్టుకుని ఉండాలి. వీలైనంత వరకు వారితో గడుపుతూ మాటల ఉత్ప్రేరకాన్ని అందిస్తుండాలి. మనసు నెమ్మదించిన మనిషికి ఆకాశమే హద్దు. అలాంటి వారే విజయం సాధిస్తారు. వ్యాకులత చెందిన వారిని దగ్గరకు చేర్చాలి. ధైర్యం కల్పించాలి. ఆకలితో ఉన్నవారికి అన్నం పెడితే ఎంత ఆనందం లభిస్తుందో అంతటి ఆనందం మంచి మాటల వల్లా కలుగుతుంది. ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటేనే పరమాత్ముడు కూడా అనుగ్రహస్తాడు. ఆకలిగొన్నవాడికే అన్నం పెట్టాలి. కడుపు నిండిన వాడికి అన్నం పెట్టడం సరికాదు. విజయం సాధించిన వారినే ప్రజలు వెన్నంటి ఉంటారు. అతడిని అంతా తమవారుగా పొగిడేస్తారు. అలా అతడిని అంటిపెట్టుకుని ఎంతోమంది ఉంటారు. అది లోక సహజం. అపజయం పొందిన వ్యక్తికి ఆసరాగా నిలవడమే నిజానికి గొప్ప విషయం. ఆ సమయంలో వ్యక్తపరచే సంఘీభావం ఓటమి పాలైన మనిషికి వెన్నుదన్ను అవుతుంది. తనకు మానసిక ప్రశాంతత ప్రసాదించిన వ్యక్తిని ఎన్నటికీ మరవడు. జీవితమంటే కష్ట సుఖాల కలయిక.. బాధల్లో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వ లక్షణం. అదే జీవితాన్ని నిలబెడుతుందని గుర్తించి మసలుకోవాలి.

# ఉనికి కోల్పోతున్న కమ్యూనిస్టులు

### బలమైన ప్రజా ఉద్యమాల నిర్వహణలో విఫలం - కలసి నడవాలన్న ఆలోచనలకు దూరం



దేశంలో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్వహించిన లెఫ్ట్ పార్టీలు ఇప్పుడు చతికల పడ్డాయి. వాటికి ఎజెండా అన్నది లేకుండా పోయింది. బర్దన్, సీతరాం ఏచూరి వంటి మహానేతలు అంతరించడంతో వారి స్థాయినేతలు కానరావడం లేదు. కమ్యూనిస్టులు అనే పదం కాలం చెల్లిందన్న రీతిలో రాజకీయాలు సాగుతున్నాయి. ఇక లెఫ్ట్ ఐక్యత లేదా విలీనం విషయంలో సిపిఐ ఎప్పుడూ ఉదారంగా మాట్లాడుతుంటుంది. కానీ సిపిఐకి బలం లేకుండా పోయింది. ఇటీవల ఉన్న జాతీయ పార్టీ ముద్రను కూడా కోల్పోయింది. ప్రతిసారీ జరిగే లెఫ్ట్ సమావేశాల్లో ఐక్యత, ఐక్య పోరాటల గురించి చెబుతున్నా కార్యాచరణ అన్నది లేకపోవడం కారణంగా కమ్యూనిస్టులు ముందుకు సాగడం లేదు. అందుకే ఒక్కో రాష్ట్రంలో అధికా రాన్ని కోల్పోతున్నారు. సత్వర రాజకీయ అవసరాలపైనా చర్చించి ప్రజల్లో నమ్మకం కలిగేలా చేస్తే తప్ప లెఫ్ట్‌కు అవకాశాలు లేవనే చెప్పాలి.ఈ క్రమంలో తమ ఆలోచనలకు దగ్గరగా ఉన్న లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి ఐక్య కార్యాచరణ రూపొందించాలి. వామపక్ష ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలి. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించేలా లెఫ్ట్ పార్టీలు ముందుకు రావాలి. ఈ క్రమంలో లెఫ్ట్ పార్టీలు నిర్మాణాత్మక రాజకీయాలకు పూనుకుంటే తప్ప ప్రజలు నమ్మరు. ఇప్పటి నుంచే ఈ రకమైన భావజాలంతో ముందుకు సాగితే ఫలితం ఉండొచ్చు. ఇకపోతే వారు తమ ఉనికిని మరచి రాజకీయాలు చేయడం వల్లనే ప్రజలకు దూరమవుతూ వచ్చారు. ప్రజలను కలుపుకుని పోరాడాలన్న ఆకాంక్ష కమ్యూనిస్టు కార్యకర్తల్లోఉన్నా నేతలు ముందరి కాళ్లకు బంధం వేస్తున్నారు. ఇతర పార్టీలతో పొత్తులకు వెంపర్లాడుతున్న లెఫ్ట్ నేతలు సంస్థాగతంగా బలహీనం అవుతున్నాయి. గతంలో కమ్యూనిస్టులకు ఉన్న ప్రజాదరణ కాలక్రమేణా కనుమరుగవుతోంది. మారుతున్న కాలానుగుణంగా సిద్ధాంతాలను మార్చుకోకపోవడం లేదు. వీరు ఎంతసేపూ మరో పార్టీకి తోకపార్టీగా మారడం మినహా గట్టిగా చేస్తున్న ప్రయత్నాలు చేయడం మానేశారు. ఆయా రాష్ట్రాల్లో పూర్తిగా అదృశ్యం అయిన లెఫ్ట్ పార్టీలు.. ఇతర పార్టీల తోక పట్టుకుని నడిచే ప్రయత్నం చేస్తున్నారు. అయినా ఆ పార్టీల్లో ఆత్మవిమర్శ అన్నది మచ్చుకైనా కానరావడం లేదు. పోరాటాల్లో ఆరితేరిన లెఫ్ట్ పార్టీలు ఎందుకనో ప్రజల్లో స్థానం సంపాదించు కోలేక పోతున్నారు. లెఫ్ట్ బలహీనం కారణంగా ఇతర రాజకీయ పార్టీలు తమ స్థానాలను పదిలం చేసుకోవడంతో పాటు బల పడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం అవసరం. అందుకు లెఫ్ట్ పార్టీలు విభేదాలు పక్కకు పెట్టి కనీసం కూటమిగా అయినా ముందుకు సాగాలి. కానీ కేంద్రంలో మోడీకి వ్యతిరేకంగా కూటమి అవకాశాలను వారే దెబ్బతీస్తున్నారు. విలీనం కావాలన్న ఆశ ఎలాగూ నెరవేర నప్పుడు కనీసం కూటమిగా ముందుకు సాగాలన్న గట్టి నిర్ణయం తీసు కోవడం లేదు. ప్రస్తుతం దేశం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొం టోందనీ.. ఈ దశలో వామపక్షాల ఐక్యత అత్యవసరమని పలు వామపక్ష పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, బ్యాంకు ఉద్యోగులు, మేధావులు వేర్వేరు రూపాల్లో నిరసన గళం వినిపిస్తున్నారు. ఇది మరింత విస్తృతమవ్వాల్సి ఉంది. ఇందుకు కమ్యూనిస్టులు నిస్వార్థంగా అడుగులు వేయడం లేదు. అందుకే భాజపా వ్యతిరేకగళాలు ఒకేతాటి మీదికి రావాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తున్నా కార్యరూపంలోకి రావడం లేదు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు, మేధావులు, సిద్ధాంత కర్తలు, మైనారిటీలు, దళితులందరూ ఒకే వేదిక మీదకు రావడంపై తక్షణం దృష్టిపెట్టాల్సి ఉంది. వామపక్ష కూటమి విదేశాల్లో విజయాలపై చర్చిస్తున్నా దేశంలో మాత్రం అందుకు అనుగుణంగా అడుగులు పడడం లేదు.

# కార్పొరేట్ గుప్పిట్లో ఆర్థిక వ్యవస్థ

### కుదేలవుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ - మాంద్యం నుంచి బయటపడే మార్గమేది?



**న్యూఢిల్లీ, (నినాదం):**
మోడీ సర్కార్ వచ్చాక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయన్న విమర్శలు ఉన్నాయి. నిజానికి దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోతోంది. తాజా అధ్యయనా మేరకు ధరాఘాతం పేదలను మరింత పేదలుగా మారుస్తోంది. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. కొన్ని కార్పోరేట్ శక్తుల చేతుల్లోనే ఆర్థిక చట్రం ఇమిడి ఉంది. వారు చెప్పినట్లుగానే దేశీయ ఆర్థిక విధానాలు సాగుతున్నాయన్న విమర్శలు కూడా ఉన్నాయి. రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా ఉండేలా విధానాలు రూపకల్పన చేస్తున్నారు. ఆర్థిక మాంధ్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల అనుకూల, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందన్న విమర్శలు బలపడుతున్నా పట్టించుకోవడం లేదు. ప్రధానంగా ధరల పెరుగుదల తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. జీఎస్టీ వల్ల సామాన్య ప్రజల్లో కష్టాల్లో మగ్గుతున్నారు. నల్లధనాన్ని వెలికి తీస్తానన్న మోదీ.. ఆ దిశగా చర్యలేవీ చేపట్టలేదు. నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో మోదీ విఫలమయ్యారు. ఫలితంగా నిరుద్యోగం పెరిగింది. భాజపా ప్రభుత్వం పూర్తిగా నియంతృత్వ ధోరణిని అవలంబిస్తోంది. ఈ ప్రభుత్వ వైఖరితో ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం ఏర్పడిరది. రైతులు, కార్మికులు, మహిళలు, మైనారిటీలు, యువత.. ఇలా అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి నెలకొంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే ఆర్థిక మాంద్యం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణానికి విరుగుడుగా ఆర్థికమాంద్యాన్ని ప్రయోగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఎగుమతులు పెరగడం మాట అటుంచి తగ్గే ప్రమాదం ఉంది. ఇక గృహాల, భూముల మార్కెట్ విలువలను కృత్రిమంగా పెంచడం ద్వారా మన దేశంలో అంతగా ఫలితాన్ని సాధించడం లేదు. ఒక చిన్న సామాజిక తరగతిని మరింత ధనవంతులుగా చేయడానికి మాత్రమే అది తోడ్పడుతుంది. మొత్తంగా చూస్తే మన దేశ ఆర్థిక వృద్ధి అనేది పెరుగుతుందని ఆశించడానికి ఏ కారణమూ కనిపించడం లేదు. పైగా అది తగ్గుముఖం పడుతోందని చెప్పడానికి తగిన కారణాలు ఉన్నాయి. దేశం నాలుగో అర్థిక శక్తిగా ఎదిగిందని చెప్పుకోవడం తప్ప ఎక్కడా దాని ఫలితం కానరావడం లేదు. డాలర్ మారకం రేటు అంతకంతకూ పెరుగుతోంది. పెట్టుబడుల వృద్ధిరేటు తగ్గుతోంది. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న నేపథ్యంలో వినిమయం తగ్గుతోంది. ఐఎంఎఫ్ కూడా ప్రైవేటు వ్యక్తుల వినిమయంగాని, పెట్టుబడులు గాని పెరగని కారణంగానే భారతదేశ ఆర్థికవృద్ధి తగ్గుముఖం పట్టనున్నట్టు చెప్తోంది. ఇంత తేడా ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యయం పెంచడం ద్వారా దానిని అధిగమించగలిగే పరిస్థితి ఎటుతిరిగీ లేనే లేదు. చైనాలాంటి దేశాలు ఆర్థిక కట్టుబాట్లను అవలంబిస్తోంది. దేశంలోని అధికార పదువుల్లో ఉన్న వారి ఖర్చుల్లో కోత పెట్టారు. కానీ మనదేశంలో వారికే ఎక్కువ వెసలుబాట్లు ఉన్నాయి. అత్యధిక జీతాలు, భత్యాలు పొందుతున్న వారిలో వారే ముందు వరసలో ఉన్నారు. ఇన్ని పరిమితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం తాను ఏయే పద్దుల మీద ఖర్చు చేస్తోందో ఆ ఖర్చు కేటాయింపులను మార్చితే మన ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రేరేపించే అవకాశాలు ఉన్నాయి. సరుకుల ఉత్పత్తి ప్రధానంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో జరుగుతుంది. ఆ పరిశ్రమలకు మిగిలే లాభాలు చాలా తక్కువగా ఉంటాయి. అంతేగాక, ఆ చిన్న పరిశ్రమల యజమానులు తమ వద్దకు వచ్చిన సొమ్మును మళ్ళీ పెట్టుబడి రూపంలోనో, ఖర్చు రూపంలోనో మార్కెట్ లోకి మరోసారి పంపిస్తారు. ఆ విధంగా శ్రామిక ప్రజలకు నేరుగా అందేలా ప్రభుత్వం ఖర్చు చేస్తే అది రెండు, మూడిరతలు మార్కెట్ లో వినిమయం జరగడానికి, అంటే డిమాండ్ పెరగడానికి దోహద పడుతుంది. అదే మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తే అప్పుడు ఆ ఖర్చులో ఎక్కువ భాగం దిగుమతుల కోసం గాని, ప్రాజెక్టులు చేపట్టిన కార్పొరేట్ల దగ్గర మిగులు రూపంలో గాని ఉండిపోతుంది. మార్కెట్ లోకి ఎక్కువ భాగం రావడం అనేది ఉండదు. అందువలన మార్కెట్ లో డిమాండ్ పెరగడానికి అంతగా దోహదపడదు. ఈ క్రమంలో దేశీయ ఆర్థిక విధానం అవసరం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించాలి. దేశ స్ఫూర్తిని పరిరక్షించు కోవడానికి, భాజపా వ్యతిరేక శక్తులను ఐక్యం చేయడానికి ఇదే సరైన సమయం అంటున్న నేతలు అందుకు కార్యాచరణ గురించి చర్చించి ఉంటే బాగుండేది. ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలు చర్చించడం లేదు. ఓ రకంగా విపక్షాలకు కూడా సరైన ఆర్థిక విధానాలు లేవని అర్థం అవుతోంది.

తెలుగు సాహిత్యానికి

# తత్వ శిఖరం...శేషేంద్ర శర్మ

తెలుగు సాహిత్యాన్ని తన అద్భుత కవిత్వంతో, లోతైన విమర్శలతో, విశ్లేషణాత్మక వ్యాసాలతో కొత్త దిశల్లో నడిపించిన మహాకవి గుంటూరు శేషేంద్ర శర్మ. ఆయన కేవలం ఒక కవి మాత్రమే కాకుండా, సమాజంలో చైతన్యాన్ని రేపే ఒక విప్లవాత్మక శక్తి. ఆధునిక తెలుగు కవిత్వానికి ఊతమిచ్చిన మహోన్నత వ్యక్తిత్వం. శేషేంద్ర సాహిత్య ప్రపంచం వర్ణనాత్మకత, తత్వచింతన, సామాజిక చింతన, భాషా వైవిధ్యం, అంతర్జాతీయ దృక్పథం లతో విస్తరించి ఉంది. శేషేంద్ర శర్మ జననం 1927 అక్టోబర్ 20న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నాగరాజుపాడు గ్రామంలో జరిగింది. ఆయన తండ్రి సంస్కృత సాహిత్యంలో ప్రావీణ్యం కలిగిన పూజారి గుంటూరు సుబ్రహ్మణ్య శర్మ. చిన్ననాటి నుంచే శేషేంద్రకు వేదాలు, ఉపనిషత్తులు, సంస్కృతం మీద మక్కువ పెరిగింది. విద్యాభ్యాసం తొటపల్లి గూడూరు పాఠశాలలో ప్రారంభమై ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడిగా, మద్రాసు లా కాలేజీ నుండి న్యాయ శాస్త్రంలో డిగ్రీతో కొనసాగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మునిసిపల్ కమిషనర్‌గా ఉద్యోగం చేసినప్పటికీ, సాహిత్యపట్ల ఆయన ఆసక్తి ఎప్పటికీ తగ్గలేదు. శేషేంద్ర శర్మ సాహితీ ప్రస్థానం అసాధారణం. ఆయన కవిత్వంలో ఉన్న అద్భుత ఊహాశక్తి, సామాజిక చింతన, తత్త్వ విచారణ, వ్యక్తిత్వ విశ్లేషణ తెలుగు కవిత్వాన్ని కొత్త శిఖరాలకు చేర్చింది. కేవలం రూపకాలు, అలంకారాలతోనే కాదు, కవిత్వంలో లోతైన భావాలను మేళవించి సమాజాన్ని ఆలోచింపజేసే విధంగా రచనలు చేశారు. తన కవిత్వంలో తర్కం, ఆచారవిచారం, చరిత్ర బోధ, తత్త్వచింతన మేళవించి ఒక ప్రత్యేక శైలిని రూపొందించారు. “నా దేశం – నా ప్రజలు” అనే కావ్యం శేషేంద్రగారిని దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తెచ్చింది. ఇందులో సామాజిక అసమానతలు, దేశభక్తి, మానవీయత వంటి అంశాలను రసప్రధంగా, ఆవేశ పూరితంగా వ్యక్తీకరించారు. “మంథర”, “షోడశి – రామాయణ రహస్యాలు”, “ఆధునిక మహాభారతం”, “స్వర్ణ హంస”, “సముద్రపు రెక్కలు”, “నెమలికన్ను” వంటి రచనలు శేషేంద్రను ఆధునిక తెలుగు సాహిత్యంలో దృఢంగా నిలిపాయి. “మంథర”లో భారతీయ తత్త్వశాస్త్రం పట్ల ఆయన అవగాహన, అంతరంగా పొందిన అనుభూతులు ప్రతిఫలిస్తాయి. “షోడశి”లో రామాయణంలోని రహస్యాలను లోతుగా పరిశీలిస్తూ శ్రీవరాలను సరికొత్త దృక్పథంలో ఆవిష్కరించారు. శేషేంద్ర వచన కవిత్వం కేవలం వర్ణనాత్మకతకు పరిమితం కాకుండా, జాతీయ మరియు అంతర్జాతీయ సాహిత్య ధోరణులను అద్భుతంగా మిళితం చేసింది. అందులో భాషా వైవిధ్యం, సంస్కృత పదసముపేతం, ప్రతీకలు, చిహ్నాల విశేష ప్రయోగం, శబ్ద సౌందర్యం సమ్మేళనం సాహితీ పాఠకులను విశేషంగా ఆకర్షిస్తుంది. కవిత్వం అంటే కేవలం భావాలను వ్యక్తీకరించడం మాత్రమే కాదు, అది ఒక చైతన్య ప్రవాహం అని ఆయన నిరూపించారు. శేషేంద్ర కవిత్వం మనసుకు హత్తుకునే రూపంలో, ఒక వేళ వినిపిస్తే సంగీతంలా, చదివితే తత్త్వ రససుధగా అనిపిస్తుంది. “సముద్రం నా పేరు”, “గొరిల్లా”, “మండే సూర్యుడు”, “కవిసేన మేనిఫెస్టో”, “రక్త రేఖ”, “కాలరేఖ”, “జనవంశమ్” వంటి రచనలు కాలంతో పోరాడే కవిత్వానికి, సమాజాన్ని చైతన్యపరిచే సాహిత్యానికి ప్రతీకలు. శేషేంద్రకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (1994లో “నా దేశం – నా ప్రజలు”కు), తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, కలకత్తా రాష్ట్రీయ హిందీ అకాడమీ అవార్డు, విశ్వకవి పురస్కారం లాంటి అనేక ప్రతిష్టాత్మక బహుమతులు లభించాయి. కవిసేనాని, కవి చక్రవర్తి, రాష్ట్రేంద్రులాంటి బిరుదులు ఆయన సాహిత్య ప్రస్థానానికి గౌరవ తీర్థాలు. శేషేంద్ర శర్మ కేవలం కవి కాదు – తత్త్వవేత్త, చింతకుడు, సమాజానికి మార్గదర్శకుడు. ఆయన రచనలు తెలుగులోనే కాదు, అనేక భాషల్లోకి అనువదించబడి విశ్వ సాహిత్యంలోనూ తనదైన స్థానం సంపాదించుకున్నాయి. 2007 మే 30న ఆయన భౌతికంగా మన మధ్యనుండి వెళ్లిపోయినా, ఆయన సాహిత్య మూర్తి తెలుగువారి హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది. తెలుగు సాహిత్య చరిత్రలో శేషేంద్ర శర్మ ఒక మహానామం. ఆయన కవిత్వం, విమర్శ, తత్త్వచింతనలు ఈ తరానికి మాత్రమేకాదు, రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలవనున్నాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల,
9440595494

# అపర శ్రీ శుకుడు రాజన్న శాస్త్రి

కోటి రతనాల వీణ తెలంగాణ లోని కరీంనగర్ జిల్లా గోదావరి తీరం శ్రీలక్ష్మీనర సింహ దివ్య పుణ్యక్షేత్రం. ధర్మపురిలో వేద పురాణ జ్యోతిష, సంగీత, సాహిత్య కళా రంగాలకు చెందిన పండితులు, విద్వాంసులు, ఆధ్యాత్మిక వేత్తలు జన్మించి అఖండ కీర్తి ప్రతిష్టలు గడించారు. జీవితాంతం భాగవత చింతన తోనే గడుపుతూ 5 దశాబ్దాలుగా పలు వేదికలపై అద్భుత ప్రవచనాలు చేసిన మహానుభావుడు, కర్మ యోగి గుండి రాజన్న శాస్త్రి. ఆబాల గోపాలాన్ని పరవశింపజేసే శాస్త్రి ప్రవచనాలకు దేశవిదేశీయులు సైతం అభిమానులయ్యారు. అపరశుక, వాల్మీకి, వ్యాసునిగా ప్రసిద్ధిగాంచిన ఆయన పాలరాతి విగ్రహాన్ని ధర్మపురిలో నెలకొల్పారంటే శాస్త్రి గొప్పతనం అర్థం చేసుకోవచ్చు. జీవిత విశేషాలు గుండి లక్ష్మీనరసింహ ఘనాపాటీ, లక్ష్మీ నర్సమ్మ దంపతులకు 9,12.1898లో జన్మించిన శాస్త్రి గుండి పాపయ్యశర్మకు దత్త పుత్రుడయ్యాడు. ఉర్దూ మాధ్యమంలో ప్రాథమిక విద్య, సంస్కృతాంధ్ర భాషల్లో పాండిత్యం వొఝుల హన్మంతయ్య సిద్ధాంతి వద్ద లీలావతి గణితం, లౌకిక విద్యలు, తండ్రి వద్ద వేదాధ్యయనం మంథెన గట్టు కృష్ణమూర్తి వద్ద వేదాంగాలు, ఉపనిషత్తులు, ప్రస్తాన త్రయం, శాస్త్రాధ్యయనం, ఇతిహాస పురాణాదులలో శిక్షణ పొందారు. భార్య పేరు గుండమ్మ, ఆయనకు నలుగురు కుమారులు ఒక కుమార్తె కలిగారు. భాగవత, శ్రీవైష్ణవ సంప్రదాయానికనుగుణంగా ముకుందుడు, రఘురాముడు, అచ్యుతుడు, గోవిందుడు, హరిప్రియ అని నామకరణాలు చేశారు. మూర్తీభవించిన భాగవతంగా పేరొందిన నవయో గీంద్ర భిక్షుగీత, ఉద్దవ బోధనలు, రుక్మిణీ కల్యాణం గోపికాగీతాలు, కుంతి, భీష్మ, ధృవ, ప్రహ్లాద, గజేంద్ర బ్రహ్మస్తవరములు, ఇతిహాసాలు, మృదుమధురంగా ప్రవచించేవారు. ఇప్పటికీ ఆయనను అందరూ అవతార పురుషుడుగా, దైవాంశ సంభూతుడుగా, వ్యాసుడే భువిపైకి రాజన్న పేరుతో వచ్చాడని భావిస్తారు. ఆయన కులమతాలకతీతంగా కలిసిపోవడం, ధర్మపురిలో వారసంత నిర్వహణకు ప్రేరణ, బాలబాలికలను చేరదీసి సంస్కృతం మాట్లాడించడం, వితంతువులకు విద్య అవసరమని భావించి వారిని చదివించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. భూస్వాములు, దొరలు వస్తే వారిని తన ప్రవచనాలతో దాతలుగా మార్చేవారు. శాస్త్రి పాల రాతి విగ్ర హాన్ని గోదావరి నది వద్ద శ్రీరామ ఆలయ సమీపంలో తాడూరి బాలకృష్ణ మహోపాధ్యాయుడు తన సొంత స్థలంలో ఆవిష్క రింప జేశారు. గుంటూరు వాసులు సంగా వెంకటనారాయ శర్మ ఆదిలక్ష్మీ దంప తులు, పెద్దపల్లి, కరీంనగర్ లో జరిగిన ప్రవచనాల్లో శాస్త్రి ప్రవచనాలను 2005లో శాస్త్రి కుమా రుడు రామచంద్రుడు టేపులను సీడీలు, క్యాసెట్లుగా రూపొందించారు. ఇందులో ఉప్పుల రాధాకృష్ణ కృషి చాలా ఉంది. పలుమార్లు కాశీలో కూడా ప్రవచనం చేసిన శాస్త్రిచే కరీంనగర్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళంపల్లి మురహరిశర్మ భాగవత సప్తాహం చేయించారు. శాస్త్రి ప్రవచనాలను 50 మంది లబ్ద ప్రతిష్టులు, శాస్త్రి బంధువులు రాసిన అభిప్రా యాలు, వ్యాసాలతో మనుమడు విష్ణుప్రసాద్ సతీమణి డాక్టర్ వారిజా రాణి సంపాదకురాలిగా, మరో మనుమడు గుండి విష్ణుప్రసాద్ ప్రేరణతో ఎం. శేషాచలం అండ్ కంపని "ఎమెస్కో" ఓ పుస్తకం ప్రచురించింది. ఇంకా ఎందరిదో కృషి ఫలితంగా ఈ మహనీయుని చరిత్ర వెలుగు చూసింది. 30 మే 1975లో 82వ యేట శాస్త్రి బ్రహ్మాలీనులైనారు. శాస్త్రి ప్రతిభకు నిదర్శనాలు... 1968లో జర్మనీ యువతి శాస్త్రిని సత్కరించి ప్రవచనాలను ఇంగ్లీషులో తర్జుమా చేయించుకొని సంస్కృతం నేర్చుకొంది. ఇంగ్లాండ్ ఎంపీ హ్యూస్ బ్రిటీష్ ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చి ప్రవచానాన్ని విని భారత దేశ ధార్మిక ప్రవృత్తి గొప్పదని కొనియాడారు. ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాలకు శంకుస్థాపన చేయగా వేలాది ఉభయ భాషా పండితులకు కల్పతరువై విరాజిల్లుతోంది. ప్రాక్పశ్చిమ ఉత్తర దక్షిణ యాత్రలను సంపూర్ణంగా కాలినడకన పూర్తి చేశారు. జిల్లాకు ఒకప్పటి ముస్లిం కలెక్టర్‌కు ఉర్దూ పారశీక భాషల్లో భాగవత శ్లోకాలు అర్థతాత్పర్యాదులతో వివరించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, దివంగత మాజీ ముఖ్యమంత్రులు బూర్గుల రామృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, దామోదరం సంజీవయ్య, కెవీ కేశవులు, కవిసామ్రాట్ విశ్వనాథ, జువ్వాడి గౌతంరావు, జువాడి చొక్కారావు, తెన్నేటి విశ్వనాథం, కాసుగంటి నారాయణరావు, దివాకర్ల వెంకటావధాని, జువ్వాడి రత్నాకర్ రావు, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, వానమమాలై వరదాచార్యులు, మల్లాది, మార్కండేయశాస్త్రి, వేమూరి లక్ష్మీ నరహరి శాస్త్ర, తలపాక మహారాజు, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి వంటి వారు ధర్మపురిని సందర్శించినపుడు శాస్త్రి ప్రవచనాలు విని అభినందించి సన్మానించారు. కాసుగంటి నారాయణరావు కొండగట్టు పై 200 ఎకరాల భూమిని రాసిస్తానన్నా, మానకొండూర్ సర్పంచ్ సదాశివరావు తన భూమినంతా దానం చేస్తానన్నా, నాయకులు రాష్ట్రపతి పురస్కార మిప్పిస్తా మన్నా సున్నితంగా తిరస్కరించిన ఉదాత్తుడు రాజన్న శాస్త్రి.

# ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

**-రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి సేకరణ**
**-ధాన్యం సేకరణలో భద్రాద్రి, ఖమ్మం రికార్డు**
**-అధికారులతో సవీరీక్షలో డిప్యూటి సిఎం భట్టి**



ఖమ్మం, : అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సవిరీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రకటించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అధికారులతో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క సవిరీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంఛార్జ్ మంత్రులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుంటున్నారు.. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్లలో జమ,ఏశాం.. గతంలో 2, 3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే, సీజన్ మొదల్కొంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి.. నకిలీ విత్తనాలు అమ్మేవారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు అని ఉప ముఖ్యమంత్రి భట్టి వార్నింగ్ ఇచ్చారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ఇక, ధరణి పోర్టల్ ను పదేళ్లు చూశాం.. ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ధరణినీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టు-గానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారు.. అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం పేదలకు అనుకూలంగా ఇది పని చేస్తుందని డిప్యూటీ- సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి అన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంఛార్జ్ మంత్రికి అప్పగించాలి అని సూచించారు. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పర్చొద్దు.. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది.. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయిగా నిధులు విడుదల చేస్తామన్నారు. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్లు సీరియస్ గా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. తాగునీరు లీకేజీలపై శ్రద్ధ వహించాలని, ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రభుత్వాలు విభాగాలను గాలికి వదిలేశాయి. కానీ ప్రస్తుతం బడ్జెట్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు, నిధులు విడుదల చేస్తాం అన్నారు. పదేళ్లు వెనుకపడ్డాం. ఇప్పుడు పరుగులు పెట్టక తప్పదు. లక్ష్యాలను చేరుకోవాలంటే ఇదే మార్గం అంటూ భట్టి స్పష్టమైన సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాయలసీమ అడ్డా..టిడిపి గడ్డ

.175 నియోజకవర్గాలకు గాను 164 సాధించాం ఇది ఆల్ టైం రికార్డ్ అని పేర్కొన్నారు. జెండా పీకేస్తాం అన్నారు.. ఇప్పుడు వాళ్ళ పార్టీ ఆఫీసుకు టూలేట్ బోర్డు పెట్టారని ఆరోపించారు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేశారు.. ప్రజలు ఇప్పుడు ఫుట్‌బాల్ అడుకునే పరిస్థితి వచ్చింది. ఏ తప్పూ చేయని మన అధినేత చంద్రబాబును జైల్లో పెడితే.. ప్రజలు జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి లాక్ చేశారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు.. ట్రెండ్ సెట్ చేస్తారు. అది సినిమా స్క్రీన్ అయినా..పొలిటికల్ స్క్రీన్ అయినా.. ఆయన ఒక లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు.. ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, కృష్ణుడు, అర్జునుడు, భీముడు, కర్ణుడు అంటూ గంభీరఉపన్యాం ఇచ్చారు. సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం. అభివృద్ధి వికేంద్రీకరణ అనేది మన అజెండా. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చింది. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా..పక్క రాష్ట్రానికి పంపారు. ప్రమాదకర మద్యంతో 30వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. గత ప్రభుత్వం మద్యం ద్వారా రూ.వేల కోట్లు లూటీ చేసింది. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కూటమి ఏర్పడిరది. ప్రజలు కూటమిని ఆశీర్వదిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిరది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం అని లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

ఖమ్మం,: జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు- జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూలో ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారులు సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు- కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదును చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తున్నారని.. ఇక నుంచి పోడు సాగుగూర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాల్లో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించేది లేది... ఇందిరమ్మ ఇళ్ల ముసుగు లో ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు కాకుండా ఐటిడిఏ పరిధిలో ఇంకా పెంచుదామని తెలిపారు.

## ఆదివారాల్లోనూ

# రేషన్ పంపిణీ

. పనులు మానుకుని రేషన్ వ్యాన్ కోసం ఎదురు చూసే విధానానికి స్వస్తి పలికామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజల కోసం పని చేస్తున్నాయని చెప్పారు. మార్కెట్‌లో ధరల పెరుగుదల ఉంటే.. సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. జూన్ ఒకటి నుంచి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీకి ప్రభుతం అన్ని ఏర్పాట్లు చేసింది. దాదాపు 29,760 రేషన్ డిపోల ద్వారా ఇచ్చేలా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు- పూర్తి చేసింది. విజయవాడ మధురానగర్‌లోని 218 రేషన్ షాపులో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ కవిరీషనర్ సౌరభ్ గౌర్ స్వయంగా పరిశీలించారు. ఈపోస్ మిషన్, ఎలక్ట్రానిక్ కాటా పని తీరును దగ్గరుండి మరీ చెక్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... 'జూన్ 1 నుంచి రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తాం. 29,760 షాపుల్లో అన్ని ఏర్పాట్లు- చేశాం. గత ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పేరు తో మాయ చేసింది. వేల కోట్లు- దుర్విని యోగం అయ్యేలా చేశారు. ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ షాపుల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టాం. రైస్ స్మగ్లింగ్ అనేది లేకుండా చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈకేవైసీ 96 శాతం పూర్తి చేశాం.. దేశంలోనే ఇది ఒక రికార్డు. పనులు మానుకుని రేషన్ వ్యాన్ కోసం ఎదురు చూసే విధానానికి స్వస్తి పలికాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజల కోసం పని చేస్తున్నాయని చెప్పారు. 'కోటి 46 లక్షల రేషన్ కార్డులు ఏపీలో ఉన్నాయి. జూన్ ఒకటి నుంచి 4.40 లక్షల మందికి సరుకులు ఇస్తున్నాం. మార్కెట్‌లో ధరలు పెరుగుదల ఉంటే సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా ఇస్తాం. ప్రతి రేషన్ షాపు ఫొటో తీసి యాప్ ద్వారా ఆన్ లైన్లో ఉంచాం. అన్ని షాపుల కు ఈ సాయంత్రానికి సరుకులు చేరుతాయి. ఈపోస్ మిషన్, కాటా, సర్వీసింగ్ ఉచితంగా చేయిస్తున్నాం. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ట్రయల్ రన్ నిర్వహించాం. 218 షాపు డీలర్ పసుపులేటి శివప్రసాద్ ముప్పై యేళ్లుగా డీలర్‌గా ఉన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇళ్లకే వెళ్లి సరుకులు అందజేస్తాం. అన్ని విధాలా డీలర్లను కూడా ఇందుకు సన్నద్ధం చేశాం. 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయి. ఎండియూలు పది శాతం డబ్బులు కట్టారు. మిగతా డబ్బు కార్పొరేషన్ ద్వారా కట్టి.. వాహనాలు వారికే ఇస్తున్నాం. ప్రజలు కూడా రేషన్ షాపుల ద్వారానే ఇవ్వాలని కోరుతున్నారు. 15 రోజుల్లో వారికి వీలున్న సమయాల్లో సరుకులు తెచ్చుకుంటారు. 29,760 రేషన్ షాపుల్లో సరుకులు పంపిణీ ఉంటు-ంది. మార్కెట్లో పెరిగే వస్తువులను బట్టి.. రేషన్ షాపుల్లో తక్కువ ధరకే అందిస్తాం. ప్రతి కుటు-ంబానికి ఆహార భద్రత కల్పించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశం' అని మంత్రి నాదెండ్ల తెలిపారు.


**ఇన్ఫ్రానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్**
INFRONICS SYSTEMS Delivering Excellence
CIN: L72200TG2000PLC033629
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం. 30, 31, బ్రిగేడ్ టవర్స్, వెస్ట్ వింగ్, మొదటి అంతస్తు, నానక్‌రామ్‌గూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, ఫోన్: +91-7207919111.
ఇ-మెయిల్: info@infronics.com, Web: www.infronics.com

**31 మార్చి, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరపు ఆర్థిక ఫలితాల సారాంశము** (రూ. లక్షలలో)

| క్ర.సం. | వివరములు | స్వతంత్ర: త్రైమాసికపు ముగింపు 31.03.2025 ఆడిట్‌అయినవి | 31-12-2024 ఆడిట్‌కానివి | 31-03-2024 ఆడిట్‌అయినవి | సంవత్సరపు ముగింపు 31-03-2025 ఆడిట్‌అయినవి | 31-03-2024 ఆడిట్‌అయినవి |
|---|---|---|---|---|---|---|
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 64.65 | 39.14 | 130.41 | 228.58 | 434.06 |
| 2. | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్నుకు పూర్వము, మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్) | 58.03 | 11.23 | 113.33 | 156.76 | 352.98 |
| 3. | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 58.03 | 11.23 | 113.33 | 156.76 | 352.98 |
| 4. | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 41.06 | 8.17 | 81.63 | 112.38 | 252.12 |
| 5. | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం ((ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) కలిగివుంటాయి) | 41.06 | 8.17 | 81.63 | 112.38 | 252.12 |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం | 792.65 | 792.65 | 792.65 | 792.65 | 792.65 |
| 7. | రిజర్వులు (రీవ్యాల్యేషన్ రిజర్వు మినహా) గత సంవత్సరపు ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్లో చూపిన విధంగా | | | | (457.95) | (570.33) |
| 8. | ఒక షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-) (ఆపరేషన్లు కొనసాగుతున్నవి మరియు నిలిపివేయబడినవాటికొరకు) | | | | | |
| | 1. బేసిక్ | 0.52 | 0.10 | 1.03 | 1.42 | 3.18 |
| | 2. డైల్యూటెడ్ | 0.52 | 0.10 | 1.03 | 1.42 | 3.18 |

గమనికలు:
1. SEBI (LODR) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 మరియు కంపెనీల చట్టం, 2013లోని షెడ్యూల్ 3 ప్రకారం, పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలను కంపెనీ తయారు చేసి, ఆడిట్ కమిటీ సమీక్షించి, ఆ తర్వాత 28 మే, 2025న జరిగిన వారి సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించడమైనది. పైన పేర్కొన్న ఫలితాలను చట్టబద్ధమైన ఆడిటర్లు ఆర్ సుబ్రమణియన్ & కో. ఎల్ఎల్‌పి వారిచే ఆడిట్ చేయబడినవి, వారు మార్పులేని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.
2. వీటిని కంపెనీల (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) నియమాలు, 2015 (సవరించబడిన) తో చదవబడు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద సూచించబడిన Ind AS లో ఉన్న గుర్తింపు మరియు సూత్రాలకు అనుగుణంగా ఆర్థిక ఫలితాలు తయారు చేయబడ్డాయి.
3. కంపెనీ ప్రధామికంగా "IT సాఫ్ట్వేర్ ఉత్పత్తుల వ్యాపారం నిర్వహించుచున్నది మరియు ఇతర కార్యకలాపాలన్నియు దీనికి అనుబంధగా ఉన్నవి అందువలన Ind AS 108 – "ఆపరేటింగ్ సెగ్మెంట్స్" ప్రకారం నివేదించదగిన ఇతర విభాగాలు లేవు.
4. మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరపు ఆర్థిక ఫలితాలు BSE లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.infronics.com) వద్ద అందుబాటులో కలవు.
5. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ బ్యాంకులకు SMS సేవలను అందించడం కోసం BSNLతో కస్టమర్ ఒప్పందాలు పూర్తిగా ముగిశాయి. కాంట్రాక్ట్ ముగింపు ఫలితంగా, కంపెనీ BSNL నుండి పొందవలసిన బ్యాలెన్స్‌లు మరియు ఆదాయం యొక్క వివరణాత్మక సయోధ్యను నిర్వహించింది. ఈ సయోధ్య ఆధారంగా మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ. 45.78 లక్షల అదనపు ఆదాయాన్ని గుర్తించింది. ఈ ఒప్పందాలను తరువాత పునరుద్ధరించలేదు మరియు దీని కారణంగా, కంపెనీ ప్రస్తుతం ఎటువంటి క్రియాశీల వ్యాపారాన్ని చేపట్టడం లేదు. అయితే, కంపెనీ వద్ద మార్చి 31, 2025 నాటికి అన్ని అప్పులను మరియు రాబోయే పన్నెండు నెలల్లో తలెత్తే అప్పులను పరిష్కరించడానికి తగినంత కంపెనీ వద్ద నగదు నిల్వలు ఉన్నాయి. యాజమాన్యం సాంకేతిక ఉత్పత్తిని అభివృద్ధి చేయడంపై కూడా అన్వేషిస్తోంది మరియు పరిశోధన చేస్తోంది.
6. గత త్రైమాసిక గణాంకాలు మార్చి 31, 2025 వరకు పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్ చేయబడిన గణాంకాలు మరియు డిసెంబర్ 31, 2024 వరకు ఆడిట్ చేయని ప్రచురించబడిన సంవత్సరం నుండి ఈ తేదీ వరకు ఉన్న గణాంకాల మధ్య బ్యాలెన్సింగ్ గణాంకాలు, ఇవి పరిమిత సమీక్షకు గురైన ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం ముగింపు తేది వరకు.
7. ప్రస్తుత వ్యవధి యొక్క ప్రదర్శనను నిర్ధారించడానికి అవసరమైన చోట మునుపటి కాలానికి సంబంధించిన గుణాంకాలను తిరిగి సమూహపరచడమైనవి/తిరిగి ఏర్పాటు చేయబడినవి.

బోర్డు డైరెక్టర్ల ఉత్తర్వు ద్వారా
ఇన్ఫ్రానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్
సం/-
నీరద్ కుమార్ గాజుల
పూర్తి-సమయకాలపు డైరెక్టర్
DIN: 06810058
ప్రదేశం: హైదరాబాద్
తేది: 28 మే, 2025



**COSYN LIMITED**
CIN:L72200TG1994PLC017415
ప్లాట్ నెం.15, టిపి హౌస్, 3వ అంతస్తు, జైహింద్ ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్, టిజి- 500 081- భారతదేశం.
ఫోన్ నెం.: +91 733 066 6517 - 20 ఫ్యాక్స్: +91 (40) 4000 9888,
ఇ-మెయిల్ ఐడి: comsec@cosyn.in. వెబ్: www. cosyn.in

**31 మార్చి, 2025 నాటి సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాలు (స్వతంత్ర మరియు ఏకీకృత) నమూన** (రూ.లక్షలలో)

| క్ర.సం. | వివరాలు | స్వతంత్ర: త్రైమాసికపు ముగింపు 31.03.2025 ఆడిట్ అయినవి | 31.12.2024 ఆడిట్ కానివి | 31.03.2024 ఆడిట్ అయినవి | సంవత్సర ముగింపు 31.03.2025 ఆడిట్ అయినవి | 31.03.2024 ఆడిట్ అయినవి | ఏకీకృత: త్రైమాసికపు ముగింపు 31.03.2025 ఆడిట్ అయినవి | 31.12.2024 ఆడిట్ కానివి | 31.03.2024 ఆడిట్ అయినవి | సంవత్సర ముగింపు 31.03.2025 ఆడిట్ అయినవి | 31.03.2024 ఆడిట్ అయినవి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 478.21 | 330.83 | 480.21 | 1,480.55 | 1,550.42 | 478.21 | 330.83 | 480.21 | 1,480.55 | 1,550.42 |
| 2 | ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) (పన్నుకు పూర్వము, మినహాయించిన ఐటమ్స్) | 28.46 | 6.49 | 94.92 | 41.28 | 19.47 | 28.43 | 6.47 | 94.91 | 41.21 | 18.87 |
| 3 | ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయింపు ఐటమ్స్ తర్వాత) | 28.46 | 6.49 | 94.92 | 41.28 | 19.47 | 28.43 | 6.47 | 94.91 | 41.21 | 18.87 |
| 4 | ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుల తర్వాత (మినహాయింపు ఐటమ్స్ తర్వాత) | 7.32 | 4.05 | 81.93 | 16.02 | 4.11 | 7.29 | 4.03 | 81.93 | 15.94 | 3.53 |
| 5 | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర అదాయం (పన్ను తర్వాత) కలిగివుంటాయి) | 7.32 | 4.05 | 81.93 | 16.02 | 4.11 | 7.29 | 4.03 | 81.93 | 15.95 | 3.53 |
| 6 | ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్కటి రూ.10/- చొప్పున) | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 |
| 7 | షేర్ ప్రకారం ఆదాయములు (ఒక్కొక్కటి రూ.10/-లు) (ఆపరేషన్లను కొనసాగించిననూ మరియు నిలిపివేసిననూ) బేసిక్ & డైల్యూటెడ్ | 0.10 | 0.05 | 1.09 | 0.21 | 0.05 | 0.10 | 0.05 | 1.09 | 0.21 | 0.047 |

గమనికలు:
పైన తెలిపిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com and www.cosyn.in వద్ద కూడా లభ్యమగును.

డైరెక్టర్ల బోర్డు తరపున మరియు కొరకు
సం/-
రవి విష్ణు
మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్: 01144902
తేది: 28.05.2025
ప్రదేశము: హైదరాబాద్
QR కోడ్‌ని స్కాన్‌చేసి ఫలితాలను చూడవచ్చును



Altum® Credo Home Finance
**అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ కార్యాలయము: ఫ్లోర్ నెం. 7, కల్పతరు ఇన్‌ఫినియా, వాక్డేవాడి, శివాజీనగర్, పూణె-411005, మహారాష్ట్ర (ఇండియా).

**అనుబంధము-4 -స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (**SARFAESI చట్టం 2002**) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (**"ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్"**) లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **అల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసుల ప్రకారము రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) (ఉమ్మడిగా రుణగ్రహీతలుగా రిఫర్ చేయబడును) నోటీసులో తెలిపిన మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కంపెనీ యొక్క అధీకృత అధికారిచే కోరడమైనది. రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడు విధంగా సదరు చట్టంలోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకునుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా/ భౌతికంగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని మరియు ఆస్తితో జరిపే ఏవేని వ్యవహారములు దిగువ తెలిపిన మొత్తాన్ని మరియు దానిపై వడ్డీకి సంబంధించి **ACHFL** ఛార్జికి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

**రుణగ్రహీత(లు)/సహ- రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు, రుణ ఖాతా నెం.**
నడిగోటి జానకీరామ్ (దరఖాస్తుదారు) నడిగోటి జయశ్రీ (సహ-దరఖాస్తుదారు)
LAN No: S158202000084
**సెక్యూర్డ్ ఆస్తి వివరణ:**
తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా మరియు మండలం, అప్పాజిపేట గ్రామం వద్ద గల 148.50 చ.గ.లు లేదా 124.16 చ.మీ.ల విస్తీర్ణము ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా 148.590 చ.అ.లు, మున్సిపల్ నెం. 6-33 గల ఇంటి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** నడిగోటి పద్మ ఇల్లు, **దక్షిణం:** మేడపు నర్సింహా ఇల్లు, **ఉత్తరం:** రోడ్డు.
**డిమాండ్ నోటీసు తేది & మొత్తం**
11 మార్చి, 2025 / రూ. 14,13,392.00 (రూపాయలు పధ్నాలుగు లక్షల పదమూడు వేల మూడు వందల తొంభై రెండు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 28.02.2025 | స్వాధీనతా తేది: 27.05.2025

**రుణగ్రహీత(లు)/సహ- రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు, రుణ ఖాతా నెం.**
దీరావతు రాయమల్ (దరఖాస్తుదారు) దీరావతు మంగి (సహ-దరఖాస్తుదారు)
LAN No: S169202000046
**సెక్యూర్డ్ ఆస్తి వివరణ:**
సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా హుజూర్‌నగర్ పరిధిలో సూర్యాపేట జిల్లా, పాలకీడు మండలం, సజ్జాపురం రెవెన్యూ గ్రామం, బెట్టతాండ గ్రామ పంచాయతీలో గల బ్లాక్ నెం. 1, ఇ.నెం. 1-210 గల 180 చ.గ.ల విస్తీర్ణము ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** మాలోతు మంగల ఇల్లు, **పడమర:** దీరావత్ మంగ్యా ఇల్లు, **దక్షిణం:** యెనెక్ర, **ఉత్తరం:** సిసి రోడ్డు.
**డిమాండ్ నోటీసు తేది & మొత్తం**
11 మార్చి, 2025 / రూ. 7,75,739.00 (రూపాయలు ఏడు లక్షల డెబ్బై ఐదు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 28.02.2025 | స్వాధీనతా తేది: 27.05.2025

**రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు చట్టబద్ధమైన నోటీసు**
రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)ను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా ఆస్తి బహిరంగ వేలము/ టెండర్ల ద్వారా ఇక మీదట ఎప్పుడైన విక్రయించవచ్చును. మరియు అందువలన సెక్యూరిటీ (ఇంటరెస్ట్) ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 6, 8 & 9 క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవలెను.
సం/-
అధీకృత అధికారి
ప్రదేశం : సూర్యాపేట, తెలంగాణ
తేది: 30.05.2025
అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)



**HINDUJA HOUSING FINANCE LIMITED**
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు/ హామీదారులు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టంలోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

**ఖాతా నెం. & రుణగ్రహీతల పేరు/ చిరునామా**
1. శ్రీ ఏలేశ్వరం బిక్షపతి ..రుణగ్రహీత, 2. శ్రీమతి ఏలేశ్వరం శిరీష ..సహ-రుణగ్రహీత, ఇ.నెం. 5-40, సంగాపూర్, ముత్రాజ్‌పల్లి, సిద్దిపేట, రూరల్, గజ్వేల్, తెలంగాణ, ఇండియా - 502278 మరియు సర్వే సంబర్ 74/ఎ1/1/1, సంగాపూర్ గజ్వేల్ మండలం, సిద్దిపేట జిల్లా, రూరల్, తెలంగాణ, ఇండియా - 502278, ఇ.నెం. 5-4, ఎన్ఎ, సంగాపూర్ రోడ్, సంగాపూర్, గజ్వేల్, మసీద్ దగ్గర, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 502278. / రుణఖాతా నెం. AP/WGL/SDPH/A000000319 / డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 26.10.2024 & రూ. 30,69,568/- / భౌతిక స్వాధీనతా తేది: 26.05.2025 / రావలసిన బకాయి మొత్తం: రూ. 26.06.2025 నాటికి రూ. 34,60,469/-

ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి వద్ద మెదక్ మరియు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా గజ్వేల్ అధికార పరిధి క్రింద గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, సిద్దిపేట జిల్లా, గజ్వేల్ మండలం, సంగాపూర్ గ్రామం వద్ద సర్వే నెం. 74/ఎఎ1/1/1లో 242.00 చ.గ.లు లేదా 202.34 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో 752 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇ.నెం. 5-42తో ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 75' రోడ్డు (గజ్వేల్ నుండి వర్గల్ రోడ్), పడమర: వడ్ల రాజయ్య ఇల్లు, ఉత్తరం: 10' రోడ్డు, దక్షిణం: 15' రోడ్డు.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండును.
సం/- అధీకృత అధికారి
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
తేది: 30.05.2025, ప్రదేశము : కరీంనగర్



**దివ్యశక్తి లిమిటెడ్**
(పూర్వపు దివ్యశక్తి గ్రానైట్స్ లిమిటెడ్) కార్పొరేట్ ఐడెంటిటీ నెం : L99999TG1991PLC012764
నమోదిత కార్యాలయం : ప్లాట్ నెం.1-301 నుండి 304, దివ్యశక్తి కాంప్లెక్స్, 7-1-58, అమీర్‌పేట్, హైదరాబాద్-500 016.
టెలిఫోన్: 91 40 23730240, ఫ్యాక్స్: 91 40 23730013 ఇ-మెయిల్ ఐడి : info@divyashakti.com వెబ్‌సైట్ : www.divyashakti.com

**31 మార్చి, 2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సరపు ముగింపు నాటి ఆడిట్ అయిన స్వతంత్ర ఆర్థిక ఫలితాల వివరణ నమూనా**
(రూపాయలు లక్షలలో షేర్ డేటా మినహాయించి)

| క్ర.సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు 31.03.2025 (ఆడిట్ అయినవి) | 31.12.2024 (ఆడిట్ కానివి) | 31.03.2024 (ఆడిట్ అయినవి) | సంవత్సరపు ముగింపు 31.03.2025 (ఆడిట్ అయినవి) | 31.03.2024 (ఆడిట్ అయినవి) |
|---|---|---|---|---|---|---|
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము. | **1845.07** | 2161.39 | 1679.10 | **6835.94** | 7263.09 |
| 2. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు పూర్వము, అసాధారణమైన తర్వాత మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్#). | **70.92** | 176.87 | 46.56 | **338.96** | 322.68 |
| 3. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుకు పూర్వము, అసాధారణమైన తర్వాత మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్)#. | **70.92** | 176.87 | 46.56 | **338.96** | 322.68 |
| 4. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుల తర్వాత (అసాధారణమైన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత)#. | **47.24** | 125.18 | 47.41 | **253.59** | 232.04 |
| 5. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభము/ (నష్టము) కలిగియుండి) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తర్వాత). | **49.54** | 125.18 | 47.00 | **255.89** | 231.63 |
| 6. | ఈక్విటీ షేర్ క్యాపిటల్. | **1026.89** | 1026.89 | 1026.89 | **1026.89** | 1026.89 |
| 7. | రిజర్వులు (రిజర్వు రీవాల్యుయేషన్ మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిటైన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపిన విధంగా. | **11,393.02** | 11,343.48 | 11,342.50 | **11,393.02** | 11,342.50 |
| 8. | ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన లేక కొనసాగక పోయిననూ) | | | | | |
| | 1. బేసిక్ | **0.46** | 1.22 | 0.46 | **2.47** | 2.26 |
| | 2. డైల్యూటెడ్ | **0.46** | 1.22 | 0.46 | **2.47** | 2.26 |
| 9. | నికర విలువ | **12,419.91** | 12,370.37 | 12,369.39 | **12,419.91** | 12,369.39 |
| 10. | డెట్ ఈక్విటీ రేషియో | **0.01** | 0.01 | 0.03 | **0.01** | 0.03 |
| 11. | డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో | **1.46** | 17.90 | 6.46 | **2.86** | 1.33 |
| 12. | ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో | **35.16** | 112.74 | 25.15 | **39.51** | 48.07 |

గమనికలు :
1. మార్చి 31, 2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సరపు ముగింపు కొరకు ఆడిట్ అయిన స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి, **తేది : మే 29, 2025**న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశములో ఆమోదించడమైనది.
2. కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 133 క్రింద కంపెనీలు (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్ 2015లోని రూల్ 3తో మరియు వాటికి తదుపరి సవరణలతో చదువబడే నిర్దేశించిన విధంగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) (Ind-AS)కు అనుగుణంగా ఆర్థిక ఫలితాలు తయారు చేయబడినవి.
3. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద పైన తెలిపిన ఆడిట్ అయిన స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. సదరు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్లు **(www.bseindia.com)** మరియు కంపెనీ **(www.divyashakti.com)** నందు లభ్యమగును.
4. మే 29, 2025న జరిగిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో మార్చి 31, 2025 నాటి ముగింపు ఆర్థిక సంవత్సరం కొరకు తుది డివిడెండ్ ప్రతి ఈక్విటీ వాటాకు రూ.2/- గా తరువాతి వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదానికి లోబడి సిఫారస్ చేశారు.
5. అకౌంటింగ్ పాలసీలలో ఏవైనా మార్పు(లు) చేసిన నికర ఆదాయం/ నష్టం, మొత్తం సమగ్ర ఆదాయం లేదా ఏదైనా ఇతర సంబంధిత ఆర్థిక ఐటము(ల)లో చేసిన మార్పుల యొక్క ప్రభావమును వర్తించిచో వివరమైన ఆర్థిక ఫలితాలలో తగిన ఫుట్‌నోట్స్ ద్వారా బహిర్గతం చేయబడును.
6. # అసాధారణ మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్‌ను ఏవైనా లాభనష్టాల పట్టికలో Ind-AS అవశ్యకతలతో వర్తించు విధంగా సర్దుబాటు చేసెదరు.

బోర్డు ఉత్తర్వు ద్వారా
దివ్యశక్తి లిమిటెడ్ కొరకు
సం/- (ఎస్. హరిహర ప్రసాద్)
మేనేజింగ్ డైరెక్టర్
తేది : 29.05.2025
ప్రదేశం : హైదరాబాద్

## నిరుద్యోగులకు బాసటగా రాజీవ్ యువవికాస్ పథకం

**సమీక్ష సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు**






**హైదరాబాద్, (నినాదం):** భూభారతి, రాజీవ్ యువ వికాసం, ఖరీఫ్ సన్నద్ధత పై అధికారులకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. గురువారం సమీక్షత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని వీసీ హాల్ నందు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఇందిరమ్మ కీలక అంశాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాసంగి లో వరి ధాన్యం సేకరణ, త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ కు సన్నద్ధత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, భూ భారతి చట్టం అమలు తీరు, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలతో పాటు వాటిలోని లోటుపాట్లను శాసనసభ్యులు సూచించగా వాటిపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం పై పలువురు శాసన సభ్యులు బ్యాంకు స్కోరింగ్ లో ఇబ్బందులను పెడుతున్నాయని అట్టి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి రాజీవ్ వికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ పథకాన్ని అమలు చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలవాలని బ్యాంక అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని జూన్ మూడో తేదీ నుండి అన్ని మండలాల్లో విజయవంతంగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని మంత్రి కలెక్టర్లకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులకు పంట సాగుకు అవగాహన కల్పిస్తూ అవగాహన కల్పిస్తూ సూచనలు సలహాలు అందజేయాలని అధికారులకు సూచించారు. రాజు యువ వికాసంలో ఆయా ప్రాంతాల్లో ప్రాధాన్యత ఉన్న యూనిట్లను ఎంపిక చేసి వారికి సరైన అవకాశం కల్పించాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు ప్రభుత్వ భూముల ఎక్కడైనా ఆక్రమణలకు గురైతే అట్టి విలువైన భూములను కాపాడాలని మంత్రి అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పై మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 17,440 ఇండ్లకు అలాట్మెంట్ ఇవ్వగా అందులో 16,617 ఇండ్లకు మంజూరు ఇవ్వడం జరిగిందని, 4 వేల 84 ఇండ్ల గ్రౌండింగ్ ఇప్పటికే పూర్తయిందని వచ్చే వారంలో పదివేల ఇండ్లు ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు కాల యాదయ్య ఆర్కెపూడి గాంధీ కసిరెడ్డి నారాయణరెడ్డి వీలపల్లి శంకర్ మనోహర్ రెడ్డి రామ్మోరీహన్ రెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్ మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డంగా దోచుకుంటున్న ఆంధ్రా వ్యాపారులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి పరిస్థితులు పునరావృతమౌతున్నాయనే ఆందోళన సర్వత్రా వ్యక్తం అవుతోంది. అన్నిచోట్ల ఆంధ్రా వ్యాపారులే కనిపిస్తున్నారు. వాళ్ళపెట్టుబడులు చట్టబద్ధమైతే ఆమోదయోగ్యమే. కానీ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే అక్రమంగా వలస వచ్చి వ్యాపారాలు చేస్తూ కోట్లు గడిస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే శ్రమ తెలంగాణ వాళ్ళది. ఆదాయం ఆంధ్రా వాళ్ళది అన్నట్లుగా ఉంది. పెట్టుబడికి రెట్టింపు ఆదాయం అన్నట్లుగా ఆంధ్రా వాళ్ళకి కాసుల పంట పండుతోంది. అందుకే అక్కడ ఇది వరకే స్థిరపడిన స్థితిమంతులే గాకుండా తెలంగాణలో అవకాశమున్న మేరకు పెట్టుబడులు పెట్టి సంపాదించాలనే ఏకైక లక్ష్యంతో ఆంధ్రాలో ఆస్తిపాస్తులు సైతం అమ్ముకొని తెలంగాణకి పరుగులు తీస్తున్నారు. పట్టణ ప్రాంతాలకు వలస వచ్చే వారు రియల్ ఎస్టేట్, రకరకాల వడ్డీ వ్యాపారాలు చేస్తుండగా, ఇక గ్రామీణ ప్రాంతాలకు వలస వచ్చే ఆంధ్రా వాళ్ళు అధికార, అనధికార ఇసుక ర్యాంపుల (రీజింగ్) కాంట్రాక్టర్లుగా, వారం వసూళ్ళ ఫైనాన్సర్లుగా అవతారమెత్తి ఎడాపెడా దోచుకుంటున్నారు. గత పదేళ్ళ బీఆర్ఎస్ పాలన సమయంలో తెలంగాణకి ఆంధ్రా నుండి వ్యాపార వలసలు అంతగా లేవని చెప్పవచ్చు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత భారీగా వలసలు పెరిగిపోయినట్లు తేటతెల్లమౌతోంది.. అన్ని ర్యాంపులు ఆంధ్రా వాళ్ళ గుప్పిట్లోనే తెలంగాణలో ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో ఇసుక ర్యాంపులు అన్నీ దాదాపు ఆంధ్రా వ్యాపారులు పెట్టుబడితోనే నడుస్తున్నాయి. ఇందులో ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవు. కనుక ర్యాంపుల ద్వారా



వచ్చే కోట్లాది రూపాయల లాభం కూడా ఆంధ్రా వాళ్ళ జేబుల్లోకే చేరుతోందనేది యదార్థం. స్థానికంగా రాజకీయ పరపతి, పలుకుబడి కలిగిన కొద్దిమంది అధికార పక్ష నేతలు ఇసుక ర్యాంపుల్లో వాటాదారులుగా ఉన్నప్పటికీ వారి వాటా అతి స్వల్పం, నామమాత్రం అని చెప్పుకోవచ్చు. ఇక్కడి వాళ్ళు పేరుకే వాటాదారులు. కానీ చేసేది ఓ రకమైన గుమస్తా (జవాబుదారీ) పని అనే భావన కనిపిస్తోంది. తామే అంతా అన్నట్లుగా లోకల్ వాటాదారులు పనులన్నీ భుజాన వేసుకొని రేయింబవళ్ళు ర్యాంపుల్లో డాకిరీ చేస్తున్నా వాళ్ళకి అదనపు ఆదాయం శూన్యం. కాకపోతే ర్యాంపు నాడే అన్నట్లు ఆయుటకు బిల్డప్ చూపిస్తుంటారు. కేవలం ఏ ఆటంకాలు రా(లే)కుండా ఇసుక ర్యాంపు పనులు సజావుగా సాగడం కోసమే ఇక్కడి వాళ్ళని పార్టనర్లుగా పెట్టుకుంటున్నారనేది నిజం. ఇక్కడి వాళ్ళు పరిచయం చేసిన ఇసుక ర్యాంపు కమిటీలు కూడా ఎప్పుడో ఆంధ్రా వాళ్ళ గుప్పెట్లోకి వెళ్ళాయి. రిమోట్ కంట్రోల్ మాదిరిగా ఆంధ్రా వాళ్ళు ర్యాంపులు నిర్వహిస్తున్నారు. పెట్టుబడి వాటాలను బట్టి పరోక్షంగా ర్యాంపుల్లో పెత్తనం అంతా ఆంధ్రా వాళ్ళదే అనడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. పేమెంట్స్ విషయంలో కూడా ఆంధ్రా వాళ్ళదే తుది నిర్ణయం అని తెలుస్తోంది. అయితే అదనపు బకెట్స్ వలన వచ్చే ఆదాయం అంతా తగ్గిందనే కారణంతో ఆంధ్రా వ్యాపారులు ఖర్చులు కంట్రోల్ చేయడంతో ఆ ఎఫెక్ట్ లోకల్ వ్యాపారులపై తీవ్రంగా పడుతోంది. కొన్నిసార్లు మింగలేక కక్కలేక అన్నట్లుగా పరిస్థితి లోకల్ వ్యాపారులను ఇరకాటంలో పడేస్తోంది. ఇది గమనించి ఒకరిద్దరు లోకల్ వ్యాపారులు ఇసుక వ్యాపారంలో చక్రం తిప్పుతూ స్వతంత్రంగా ర్యాంపులు నిర్వహిస్తూ ఆంధ్రా వాళ్ళతో పోటీపడి శభాష్ అనిపించుకుంటున్నారు.

**ఫైనాన్స్ వ్యాపారంలోను ఆంధ్రా వాళ్ళే**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చిరు వ్యాపారులకు అప్పులు ఇస్తామంటూ ఫైనాన్స్ వ్యాపారులు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నారు. వీరంతా ఆంధ్రకు చెందిన వారే కావడం గమనార్హం. పీసా చట్ట ప్రకారం షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారం చేయడానికి గ్రామ పంచాయతీల పీసా కమిటీల అనుమతి తప్పని సరిగా ఉండాలి కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే గ్రామ పంచాయతీలు, జిల్లాలో కొన్నిచోట్ల పోలీస్, రెవిన్యూ వారికి ఆంధ్రా ఫైనాన్స్ వ్యాపారులు నెలవారి ముడుపులు ఇచ్చి జోరుగా వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆంధ్రా ఫైనాన్సర్లు కోట్లాది రూపాయలు ఫైనాన్స్ వ్యాపారంలో రొటేషన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వీళ్ళు వారం కలెక్షన్లు చేస్తుంటారు. అయితే ఒక్కో ప్రాంతం వారు ఒక్కోరోజు కలెక్షన్‌కి వస్తుంటారు. సోమవారం నుంచి ఆదివారం వరకు ఇలా వారం పొడవునా అన్నిరోజులు ఏదో ఒక ప్రాంతం ఫైనాన్సర్లు వచ్చి కలెక్షన్స్ చేస్తారు. ఒకటీ రెండు వారాలు కట్టకపోతే మరీ దారుణంగా బెదిరించినట్లుగా మాట్లాడుతారని చిరువ్యాపారులు చెబుతున్నారు. ఈ చట్ట వ్యతిరేక ఫైనాన్స్ వ్యాపారం కళ్ళముందే జరుగుతున్నా ప్రశ్నించేవారుగానీ లేదా అడ్డుకునే అధికారులుగానీ లేకపోవడం విచారకరం. ఇలా ఎవరూ పట్టించుకోకపోవడం వల్లనే ఫైనాన్స్ వ్యాపారులు అంతా మా ఇష్టం అన్నట్లు నోటి దురుసుతనం ప్రవర్తిస్తున్నట్లుగా పలువురు తెలిపారు. ఓవైపు ఇసుక ర్యాంపులు మరోవైపు ఫైనాన్స్ వ్యాపారంతో ఆంధ్ర వాళ్లంతా తెలంగాణలో ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ లోని చర్ల మండలంలో తిష్ఠ వేస్తున్నారు. వీళ్ళ రాకతో ఇంటి అద్దెలు భారీగా పెరగడమే కాకుండా, సామాన్యులకు అద్దె ఇల్లు దొరకడం లేదని వాపోతున్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**డిఈవో అశోక్**



**నిజామాబాద్ ప్రతినిధి, మే 29 (నినాదం న్యూస్) :** నగరంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కోటగల్లీ లో గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో అశోక్ హాజరై మాట్లాడారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను అభినందించారు. ప్రతి పాఠశాలలో రక్తదాన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సుమారుగా 40 మంది రక్తదానం చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల విద్యశాఖ అధికారి సాయిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆంజనేయులు,సభ్యులు తోట రాజశేఖర్,రవి స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధర్మేందర్,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు ఆదుకోలేని మద్దతు ధరలు




**నిజామాబాద్ ప్రతినిధి, మే 29 (నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు మద్దతు ధరలను నిర్ణయంచేసి ప్రకటించిందని, ధాన్యం పండించిన అన్నదాతను ఆదుకోలేని, మద్దతు గా నిలబెట్టలేని మద్దతు ధరలు ఉన్నాయని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్ భవన్ లో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూమయ్య మాట్లాడుతూ వ్యవసాయంలో పంటల పెట్టుబడి ఖర్చులు రోజురోజుకు పెరుగుతున్నాయని సంవత్సరానికి 10 నుంచి 12 శాతం పెరుగుతుంటే మద్దతు ధరలు మాత్రం మూడు శాతానికి పెరగడం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేసినా విధంగా ధాన్యానికి ధరలు పెంచలేదని కేవలం వరికి క్వింటాలుకి 69 రూపాయలు పెంచి చేతులు దులుపుకున్నారని అన్నారు. దేశంలో వరి పంట దిగుబడి లో తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందని అలాంటి పంటకు 69 రూపాయలు పెంచడంలో ఔచిత్యం ఏమిటని భూమయ్య అన్నారు. మద్దతు ధర నిర్ణయించడం లో ప్రభుత్వాలు రైతుల పెట్టుబడులను, రైతు శ్రమను, శాస్త్రీయంగా గుర్తించడం లేదని ,స్వామినాథం సూచనలు అమలు పరచడం లేదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయ రెడ్డి, జిల్లా నాయకులు బి.సాయిలు, గంగాధర్, బి.బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య సీబీఎస్సీ పాఠశాలను తక్షణమే నిలిపేయాలి



**నిజామాబాద్ ప్రతినిధి, మే 29 (నినాదం న్యూస్) :** అధికారిక గుర్తింపు లేకుండా విద్యా వ్యాపారం చేస్తున్న శ్రీ చైతన్య సీబీఎస్సీ పాఠశాలను తక్షణమే నిలిపేయాలని టీజీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యార్థి పరిషద్ ఆధ్వర్యంలో అక్రమంగా అడ్మిషన్స్ చేస్తున నిజామాబాద్ శ్రీ చైతన్య సీబీఎస్సీ కరికులం పాఠశాల అడ్మిషన్ ఫాం ను జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. ఇప్పటివరకు జిల్లా విద్యాధికారి గాని, మండల విద్యాధికారి గాని ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారని తెలిపారు. అనుమతులు లేని స్థితిలో కూడా పాఠశాల నిర్వాహకులు తల్లిదండ్రులకు దురుద్దేశ్యంతో అర్థంలేని హామీలతో అడ్మిషన్ ఫారాలు ఇచ్చి, ఇప్పటివరకు 400కు పైగా అడ్మిషన్లు చేపట్టారని తెలిపారు. ఇది పూర్తిగా విద్యా నియమావళికి విరుద్ధమని అన్నారు. ఈ అక్రమ అడ్మిషన్స్ తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు అడ్మిషన్ తీసుకున్న తల్లిదండ్రులకు వెంటనే వారి డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ అంశాన్ని తక్షణమే పరిశీలించి, అనుమతులు లేని పాఠశాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు లేని పక్షం లో పెద్ద సంఖ్యలో డీఈఓ కార్యాలయం ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ , జిల్లా కార్యకర్తలు మహేష్,యశ్వంత్, ధర్మేంద్ మహేష్ పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం,మే 29(నినాదం):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బండి ఉపేందర్- సుజాతల కూతురు. చి. హాసిని పుష్పాలంకరణ వేడుక కార్యక్రమం స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి పాల్గొని అక్షింతలు వేసి చిరంజీవిని ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముచ్చటించిన వారు అర్హులైన నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ప్రతి ఒక్కరూ భూభారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాజీవ్ యువ వికాసం అర్హులైన వారికి మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మాజీ సర్పంచ్ బానోతు కస్తూరిబాయ్, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, బండి లక్ష్మీ నర్సు, సామినేని మోహన్ రావు, చల్ల పెద్ద మల్లయ్య వల్లం కొండ బ్రహ్మం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల ప్రసాదు, బాదావత్ నాగరాజు, అంబడిపూడి సత్యం, పల్లె వెంకట రాములు, బత్తుల ఏడుకొండలు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి

- జూన్ 3 నుంచి 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి
- లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- వానాకాలం ముందస్తు సాగుకు రైతులను సన్నద్ధం చేయాలి
- పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
- నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్‌లు, అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం, మంత్రులు





**ఖమ్మం, మే29(నినాదం):** ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగు వంటి పలు అంశాలపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లతో కలిసి సమీక్షించారు. సమీక్షలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి నకిలీ విత్తనాలు అమ్మే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు పెట్టే లక్షల రూపాయల పెట్టుబడి, వారి కష్టం వృధా అవుతుందని అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అవసరమైన సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారికి పుట్టగతులు లేకుండా చేయాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు కూడా పూర్తి చేశామని అన్నారు. 5 లక్షల రూపాయలతో పేదలకు ఇండ్లు కట్టించే పథకం దేశంలో ఎక్కడా లేదని, ఒకేసారి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం చాలా సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని అన్నారు.మనిషికి భూమికు ఉన్న అనుబంధం గత ప్రభుత్వం ధరణి పేరుతో చాలా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. భూ భారతి చట్టంతో ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే వివిధ పథకాలు వివరించాలని అన్నారు. ఉదయం జాతీయ పతాకావిష్కరణతో పాటు సాయంత్రం అసెంబ్లీ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో వేడుకలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ను ర్యాండమ్‌గా చెక్ చేయాలని, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు చేరాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్స్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు పురోగతిని కూడా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు బాగా జరుగుతున్నాయని, ఈ సంఖ్య మరింత పెరగాలని అన్నారు. సమీక్షలో రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అసైన్మెంట్ భూములలో పొజిషన్ లో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన ఉందని, వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని అన్నారు. సాదా బైనామా సంబంధించి ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిని తక్షణమే తిరస్కరించాలని మంత్రి ఆదేశించారు. హై కోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాల ను పరిష్కరిస్తామని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మంత్రి ఆదేశించారు.

దేశంలో ఎక్కడా పేదలకు ఇంటినిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం లేదని, లబ్దిదారు లను పూర్తి పారదర్శకంగా, నిరు పేదలను ఎంపిక చేయాలని అన్నారు. జూన్ 10లోపు పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం అవసరమైన ఇసు క లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా అం దించాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా జరగకుండా జాగ్రత్త వహించాల న్నారు. సగం దశలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ తడిచిన ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఉన్న సందేహాలను మంజూరు పత్రాల పంపిణీ సమయంలో నివృత్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ లో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేశామని, లక్షా 21 వేల మెట్రిక్ సన్న రకం ధాన్యం, 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి బోనస్ తో సహా చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో కూడా రైస్ మిల్లులకు అలాట్మెంట్ చేశామని అన్నారు. సన్న రకం ధాన్యంకు బోనస్ ప్రకటించడంతో ఖమ్మం జిల్లాలో సాగు పెరిగిందని, రాబోయే వానాకాలం పంట దాదాపు 6 లక్షల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ లు పి. శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి చొరవతో నవోదయ తరగతులు ప్రారంభం

**నిజామాబాద్ ప్రతినిధి, మే 29 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్ , జగిత్యాల జిల్లాలో రెండు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కాగా ఇటీవల నిజామాబాద్ ఎంపీ అర్వింద్, నేటి పరిస్థితుల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని నవోదయ అధికారులు ఆదేశించారు.దీంట్లో భాగంగా విద్యాలయాల శాశ్వత ,తాత్కాలిక స్థలాలకు సంబంధించి అవసరమైన చర్యలు ప్రారంభించాలని నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ లేఖ రాశారు. నిజామాబాద్ జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి జక్రాన్ పల్లి మండలం కలిగోట్ గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 1063 లో , తాత్కాలిక వసతి కొరకు నాగారం శివారు లోని ప్రభుత్వ డైట్ కళాశాల ఎంపిక చేయబడ్డాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. జిల్లా అధికారుల తో సమన్వయం చేసుకుని ఎలాంటి వివాదాలు లేని కలిగోట శివారులోని 30 ఎకరాల భూమి నవోదయ విద్యాలయ సమితి పేరుపై బదలాయింపు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా శాశ్వత మరియు తాత్కాలిక భవనాల్లో రోడ్లు, నీరు విద్యుత్ ,టెలికమ్యూనికేషన్ లాంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని లేఖలో ఆయన పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యా సంస్థ తాత్కాలిక భవనంలో ప్రారంభమయ్యే అందుకు అవసరమైన మరమ్మతుల పనుల స్థితిపై నివేదిక అందజేయాలని జవహర్ నవోదయ విద్యాలయం నిజాంసాగర్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. కాగా నవోదయ విద్యా సంస్థ మంజూరు చేయడంతో పాటు ఈ సంవత్సరం నుండి తరగతులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవడంతో పాటు , తాత్కాలిక భవన మరమ్మత్తుల కొరకు తన యొక్క ఎంపీ నిధుల ద్వారా 20లక్షలు మంజూరు చేసినందుకు జిల్లా ప్రజలు ఎంపీ అర్వింద్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## మాలల ఆత్మీయ సమ్మేళన కరపత్రాలు ఆవిష్కరణ



**ఆళ్లపల్లి మే 29 నినాదం న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల కొత్తగూడెం క్లబ్ లో జూన్ 8న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగు జిల్లా వ్యాప్త మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ అధ్యక్షులు తుమ్మల కిరణ్, జిల్లా అధ్యక్షులు పూల రవీందర్, వక్తలుగా తెలంగాణ రాష్ట్ర, జాతీయ మాల మహానాడు వ్యవస్థాపకులు, పాల్గొనున్నట్లు మాల మహానాడు మండల అధ్యక్ష కార్యదర్శులు కరకపల్లి సుధాకర్, వేమూరి సత్యం, మాల మహానాడు నాయకులు వేమూరి రాంబాబు తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షులు తుమ్మల కిరణ్ సూచనల మేరకు కొత్తగూడెం క్లబ్‌లో జరిగే రాజ్యాంగ రక్షణ కొరకు మాలల మహా జాతర ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మాలలందరూ ఐక్యమై అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో గల జిన్నెలగూడెంలో గురువారం మాలల మహా జాతర కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆళ్లపల్లి మండలంలోని రాజకీయాలకు అతీతంగా మాలలు అందరూ ఐక్యమై ఆహ్లాదకర వాతావరణంలో సంతోషంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని పోరాడుతూ ఆయన రచించిన రాజ్యాంగం వల్ల బడుగు బలహీన వర్గాలమైన మనం మన ఉన్నతికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నిట్ట వెంకట్రావు, వేమూరి నవీన్, ప్రవీణ్, అంబోజు నవీన్, చిట్టి మల్ల సతీష్, విద్యార్థులు నిట్ట దిలీప్, యశ్వంత్, మహిళలు రజిత, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్**



**నిజామాబాద్ ప్రతినిధి, మే 29 (నినాదం న్యూస్) :** రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగిరేల ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్ పిలుపునిచ్చారు. నగరంలోని 25వ డివిజన్ గోన రెడ్డి కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన 6,7,8,22,23,24,25,26,28,45,50 డివిజన్లకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నగరంలో గతంలో ఉన్న ప్రభుత్వాల హయాంలో జరగని అభివృద్ధి ఈ 18 నెలల్లో జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ పదవులను పార్టీ కొరకు కష్టపడిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ డివిజన్లో ఎన్ని ఓట్లు వచ్చాయో దాని ప్రకారమే పార్టీలో పదవులు ఉంటాయన్నారు. పార్టీ బలహీనంగా ఉందని నేతలు ఎవరు చెప్పవద్దని నేతల తీరు వల్లే పార్టీ బలహీన పడిందని అనుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హూందాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. డివిజన్ లలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ వాటిని పరిష్కారం చేయించడంతోపాటు ప్రజలతో మమేకమై పని చేస్తే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలిచేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో నుడా చైర్మన్ ,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజరెడ్డి ,నాయకులు శేఖర్ గౌడ్ ,రత్నాకర్ ,రాంభూపాల్ ,రామకృష్ణ ,జావిద్ అక్రమ్ ,రామర్తి గోపి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, 6వ డివిజన్ అధ్యక్షుడు అంతిరెడ్డి విజయపాల్ రెడ్డి ,రేవతి తదితరులు పాల్గొన్నారు.

## పూరి జగన్నాథ్ మండప నిర్మాణ పనులు ప్రారంభం



**నిజామాబాద్ ప్రతినిధి, మే 29 (నినాదం న్యూస్) :** నగరంలోని పాత గంజ్ లో గల పూరి జగన్నాథ్ మండప నిర్మాణ పనులను గురువారం నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి ప్రారంభించారు. ఇస్కాన్ నిజామాబాద్ ద్వారకా నగర్ ఆధ్వర్యంలో జూన్ 20 నుంచి 27 వరకు జరగనున్న 8వ జగన్నాథ రథయాత్ర, భాగవత సప్తాహ ఉత్సవాల నేపథ్యంలో ఈపనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ నిజామాబాద్ అధ్యక్షులు శ్రీమాన్ సిద్ధబలరాం దాస్ , ఏఎంసీ సెక్రటరీ అపర్ణ, గ్రేడ్ 2 సెక్రటరీ శ్రీధర్, నిజామాబాద్ జిల్లా ప్రముఖులు, ఇస్కాన్ భక్త బృందం పాల్గొన్నారు.

## శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా మొక్కనాటిన వనప్రేమికుడు



నర్సంపేట, మే 29(నినాదం): నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పెళ్లిరోజు సందర్భంగా వన ప్రేమికుడు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ గురువారం మొక్క ను నాటడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు గాజుల రమేష్,బైరి మురళి,భూలుగుల మాధవరెడ్డి,కొయ్యెడి. సంపత్,రామగోని శ్రీనివాస్ కృష్ణ గారు తదితరులు పాల్గొన్నారు.

## నాసా కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట, మే 29(నినాదం): అమెరికాలోని టెక్సస్ రాష్ట్ర రాజధాని హుస్టాన్ నగరానికి సమీపంలోని నాసా పరిశోధన కేంద్రాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం సందర్శించారు. జూన్ 1 అమెరికా లోని డల్లాస్ నగరంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజతోత్సవ సభ కోసం శాసన సభ్యులు, పార్టీ నాయకులు సన్నాహాక సమావేశాలు పెద్ది నిర్వహించడం జరుగుతున్నది. దానిలో భాగంగానే ఈ రోజు నాసా, స్పేస్ ఎక్స్ పరిశోధన కేంద్రాలను పెద్ది సందర్శించి వివరాలు సేకరించడం జరిగింది. అగ్రికల్చర్ అండ్ ఫార్మ్ మేకనైజేషన్ యూనివర్సిటీ, వ్యవసాయ పరిశోధన యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడటం జరిగింది. ఆధునిక వ్యవసాయం, నూతన వ్యవసాయ పద్దతులు, పరికరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హుస్టన్ నగరంలో ఉన్న హుస్టన్ యూనివర్సిటీ లోని హ్యూమన్ రిసోర్స్ అండ్ డెవలప్మెంట్ ఆక్టివిటీస్ లను మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



దోర్నకల్/మరిపెడ మే 29(నినాదం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నేతాజీ తండా సమీపంలో టాటా ఏసీ ని ఎదురుగా లారీ ఢీకొనగా మరిపెడ మున్సిపాలిటీ కృష్ణ ఖాతే స్టోర్ కుమారుడు రామకృష్ణ తీవ్ర గాయాల పాలయ్యారు.మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ప్రశాంత్ హాస్పిటల్ కు తరలించినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పశువుల అక్రమ రవాణను అడ్డుకున్న బీజేపీ నాయకులు



మహాముత్తారం, మే 29 (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంట సమీపంలో బుధవారం రాత్రి అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ అడ్డుకున్నారు. హిందువులు దైవంగా భావించే గోమాతలని అక్రమంగా రవాణా చేసి, వాటిని బలి చేస్తే ఊరుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయం స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పశువు తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి, రాంపూర్ గోశాలకి గోవులను తరలించారు.

## సీపీఐ మండల కార్యదర్శిగా అశోక్ గౌడ్



మహేశ్వరం, మే 29 (నినాదం న్యూస్) : సీపీఐ మండల కార్యదర్శిగా ఏనెగండ్ల అశోక్ గౌడ్ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల నర్సింహా ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా నేత నేనావత్ శ్రీనివాసులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో ప్రజాసమస్యలు పరిష్కారానికి ని రంతరం పోరాటం చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రజలందరికీ నా వంతు కృషిచేసి ముందుంటానన్నారు. అనంతరం నాతోటి మిత్రులకు స్నేహితులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



చింతపల్లి, మే 29(నినాదం న్యూస్): మండలంలోని హోమంతాలపల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మండల నాయకులు వంగల రమేష్ ల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమక్షంలో గురువారం చింతపల్లిలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కొలుకులపల్లి గణేష్, శ్రీను, వెంకటయ్య, సాయికుమార్, బుష్కొ శ్రీకాంత్, ముడిగొండ మల్లయ్య, జర్పుల పాండు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కసారపు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత




కోదాడ (మునగాల), మే 29 (నినాదం న్యూస్): అక్రమంగా తరలిస్తున్న 8 పశువులను మునగాల పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... మునగాల పోలీస్ ఎస్ హెచ్ 65 మొద్దుల చెరువు స్టేజి దగ్గర పెట్రోలింగ్ చేయుచుండగా కోదాడ నుంచి మహేంద్ర బొలేరో మోటార్ వాహనంలో అనుమానంతో ఆపి చెక్ చేయగా అందులో మొత్తం 8 పశువులు తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించినట్లు తెలిపారు. వెటర్నరీ డాక్టర్ చే చెక్ చేయించి పశువులను జయగూడ గోశాలకు తరలించినట్లు తెలిపారు. పశువుల వ్యాపారం చేస్తున్న వ్యక్తి పేరు తెలుసుకోనగా కోదాడ టౌన్ కు సంబంధించిన షేక్ కాజా మొహిదీన్ డ్రైవర్ అనిల్ ఇద్దరి పైన ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లుగా ఎస్సై తెలిపారు.

# భారంగా.. ప్రైవేటు విద్య..

- పాఠశాలల్లో ప్రారంభమైన చేరికలు
- పుస్తకాలతో సహా అన్నీ కొనాల్సిందే..
- అరకొర వసతులతో ప్రైవేటు పాఠశాలలు

కోదాడ(నినాదం): విద్యా సంవత్సరం మొదలవుతుందనగానే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన కలుగుతోంది. ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు గుర్తొస్తేనే భయం వేస్తోంది. ప్రతి ఏటా ఒక పద్ధతి, ఒక విధానం అంటూ లేకుండా పెంచుతున్న పాఠశాలలు ఉన్నాయి. దీంతో సామాన్య ప్రజలకు ప్రైవేటు విద్య భారంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా మరో 10 రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి.ఇప్పటి నుంచే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల పేరుతో హడావుడి చేస్తున్నాయి. ఓ వైపు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా, ప్రైవేట్ స్కూళ్లలో మాత్రం అడ్మిషన్ల ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులచేరికల కోసం బడిబాట కార్యాక్రమం ప్రారంభించే లోపే వీలైనంత ఎక్కువగా అడ్మిషన్లు సేకరించాలనే లక్ష్యంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఉన్నాయి. పాఠశాలలు పున:ప్రారంభమయ్యే నాటికి సరిపడా విద్యార్థులను నింపుకునే పనిలో నిమగ్నమయ్యాయి. అడ్మిషన్ టెస్ట్ పేరుతో విద్యార్థులను చేర్చుకొనే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఇందులో భాగంగా ముందస్తుగా పుస్తకాలు, యూనిఫాం, తదితర వస్తువులను అంటగడుతున్నారు. జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానుండగా ఇప్పటి నుంచే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం సమాయత్తం కావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

**భారంగా ప్రైవేటు విద్య...చుక్కలనంటుతున్న ధరలు :**
పాఠశాలల విద్యార్థులకు అవసరమయ్యే వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయి. పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు మొదలుకొని, బూట్ల వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బయట మార్కెట్ తో పోల్చితే పాఠశాలల్లో విక్రయించే వివిధ సామగ్రి ధరలు అధికంగా ఉంటున్నాయనే అభిప్రాయాలు ఉన్నాయి. పుస్తకాలతో సహా విద్యార్థి ధరించే యూనిఫాం, బూట్లు, బెల్టుపై తమ పాఠశాల పేరే ఉండాలనే నిబంధన ఉండటంతో తల్లిదండ్రులు ధరలు ఎక్కువైనా కొనక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. కుటుంబంలో ఇద్దరు పాఠశాలకు వెళ్లే పిల్లలు ఉన్న చోట రూ.15 వేల నుంచి 20 వేల వరకు కేవలం వస్తువుల కొనుగోలుకే వెచ్చించాల్సి వస్తుందని పలువురు ప్రజలు వాపోతున్నారు. యాజమాన్యాల వైఖరితో మధ్యతరగతి వర్గాల ప్రజలపై తీవ్ర భారం పడుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలోనూ పూర్తి ఉచిత బోధన లభిస్తున్నప్పటికీ చదువులో




నాణ్యత ఉండదనే భావనతో అత్యధిక మంది అష్టకష్టాలు పడి తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలోనే చేర్పిస్తున్నట్లు తెలుస్తోంది.

**సామాన్యులకు భారంగా ..**
విద్యార్థుల తల్లిదండ్రుల అవసరాన్ని అవకాశంగా మలుచుకుంటున్న కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారీతినఅడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫీజుల నియంత్రణపై ప్రభుత్వ పరంగా ఎలాంటి అజమాయిషీ లేకపోవడంతో యాజమాన్యాలు ఆడిందే ఆటగా సాగుతోంది. ఆంగ్ల మాధ్యమంలో ఎల్కేజీ అభ్యసించే విద్యార్థికి సంవత్సరానికి క నీసం రూ.15 వేలు వసూలు చేస్తుండగా ప్రైమరీ తరగతుల స్కాలర్కు రూ.20 వేల నుంచి 50 వేలు వసూలు చేస్తున్నారు. దీంతో పాటు వేలల్లో అడ్మిషన్ ఫీజులు సైతం వసూలు చేస్తూ తల్లిదండ్రుల నడ్డి విరిస్తున్నారు. హాస్టళ్లలో ఉండి చదువుకునే వారి పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. సంవత్సరానికి ఒక్కో విద్యార్థికి రూ.90 వేల పైనే వసూలు చేస్తున్నారు.

**కనీస సౌకర్యాల కల్పించడంలో విఫలం:**
వేల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారనే ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపాలిటీ పరిధిలో పదుల సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలలు ఉండగా చాలా వాటికి విద్యార్థులు ఆడుకునేందుకు ఆటస్థలం లేకపోవడం శోచనీయం. రెండు మూడంతస్తుల్లో పాఠశాలలు నడుపుతూ విద్యార్థులను క్రీడలకు దూరం చేస్తున్న అడిగేవారు కరువయ్యారు. ప్లే స్కూళ్ల పేరిట పాఠశాలలు నిర్వహిస్తూ ప్రీ ప్రైమరి తరగతుల విద్యార్థులకు ఇరుకు గదిలో ఆట వస్తువులు ఏర్పాటు చేసి కుక్కుతున్నారు.

**నిబంధనలు అమలయ్యేనా...**
2025-26 విద్యా సంవత్సరం ఆరంభం కానుండగా, ప్రైవేట్ స్కూళ్లలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు చేపట్టవలసిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నందున నిబంధనలపట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. పాఠశాలలు విధిగా ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండటం, క్రీడా మైదానం ఏర్పాటు, అగ్నిమాపకశాఖ పరికరాల ఏర్పాటు విషయంలో వెసులుబాటు కల్పించకు ండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు.

**నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**
**- బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్..**



సూర్యాపేట,కోదాడ పట్టణంలో నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు ఆడుకునేందుకు కొన్ని పాఠశాలలో కనీస క్రీడా మైదానాలు లేవు. ఇరుకు గదులలో విద్యార్థులను ఉంచి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ సామాన్య మధ్య తరగతి వాళ్లపై ఆర్థిక భారం మోపుతున్నారు. స్కూల్లోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, కొనాలని నిబంధన పెట్టి మార్కెట్ ధర కంటే ఇష్టానుసారంగా ధరలు పెట్టి దండుకుంటున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. తప్పనిసరిగా ప్రతి పాఠశాలలో ఫీజులను డిస్ప్లే చేసేలా అధికారులు ఆదేశాలు ఇవ్వాలి. అధికారులు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలపై తనిఖీలు చేపట్టి ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలను సీజ్ చేయాలి.

## ప్రతి కార్యకర్తకు నిరంతరం అందుబాటులో ఉంటా..

- ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మే 29 (నినాదం న్యూస్): నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు నిరంతరం అందుబాటులో ఉంటానని, కార్యకర్తలే తన బలమని,స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్‌లో మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పది సంవత్సరాలు కాలం పాటు ప్రతి కార్యకర్త నిరీక్షించి, తనను గెలిపించడం పట్ల తాను ఎల్లప్పుడూ ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని అన్నారు. ప్రతి కార్యకర్తను నా గుండెలో పదిలంగా దాచుకుంటానని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతుకు రెండు లక్షల మేర రుణమాఫీ చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే రుణమాఫీ చేశారని ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికావస్తున్న సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న తనకు, ప్రభుత్వానికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. నియోజకవర్గంలో 350 కోట్ల రుణమాఫీ చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. దేవరకొండలో త్వరలోనే ఆర్టీవో ఆఫీసును ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నియోజకవర్గంలో తాము చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు

- ఎస్సై చలికంటి నరేష్



హుజూర్‌నగర్, మే 29 (నినాదం న్యూస్): ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రధాన రహదారిపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమాలను తొలగించారు. ట్రాఫిక్ కు అడ్డంగా నిలిచే వాహనాలను తొలగించి, డ్రైవింగ్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ వయసుల ఉన్న పిల్లలు వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమని, ఒక్కసారి పట్టుబడితే మోటార్ వాహన చట్టం ప్రకారం ఇరవై ఐదు సంవత్సరాల వరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం సాధ్యం కాదని హెచ్చరించారు.ప్రమాద నివారణ కోసం రోజూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మోటార్ సైకిల్, ఆటో, కార్లు వంటి వాహనాలు నడుపుతూ నిబంధనలు పాటించని వారిపై ఫైన్ లు విధించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడకాన్ని నివారించాలి. మద్యం సేవించి వాహనం నడపకూడదు. రోడ్డు సంకేతాలను పాటించాలి.ఫుట్‌పాత్ మీద పార్కింగ్ చేసిన వాహనాలను సీల్ చేస్తాం అని హెచ్చరించారు. రోడ్డుమీద ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నిబంధనలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ సురేష్ రెడ్డి, యువరాజు, అవినాష్, ప్రశాంత్ కుమార్, గోపయ్య, సురేష్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవార్ల కళ్యాణం





చింతపల్లి, మే 29( నినాదం న్యూస్): మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 18వ వార్షికోత్సవ వేడుక సందర్భంగా ఆలయంలో గురువారం నిర్వహించిన శ్రీ స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవ మండపాన్ని వివిధ రకాల పూలతో, ముత్యాల పందిరి వేసి విద్యుత్ దీపాల కాంతిలో కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు మేళతాళాల మధ్య భక్త జన సందోహం మధ్య ఎంతో వైభవంగా నిర్వహించారు. అంతకుముందు గోవృషభ కళ్యాణ మహోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.
శ్రీ ముక్కామల క్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీధర్ స్వామి ఆధ్వర్యంలో కొలకొండ్ల రామ్ శరణ్ శర్మ, శానకొండ కిరణ్ శర్మ, లు పూర్ణాహుతి హోమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం 18 18 రకాల పదార్థాలు, పండ్లతో శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహానికి వైభవంగా అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య పావని దంపతులు, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య చంద్రకళ దంపతులు, కుంభం పుల్లారెడ్డి సుకన్య దంపతులు, తడకమళ్ళ శ్రీనివాస్ లతా దంపతులు, హోమ, కళ్యాణ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. కోశాధికారి ఊరె కృష్ణయ్య, ట్రస్ట్ సభ్యులు మంచి కంటి జనార్ధన్, ఆలంపల్లి చంద్రశేఖర్, కొమిరిశెట్టి అశోక్, ఆలంపల్లి పాండురంగయ్య, రవి, మంచి కంటి శ్రీనివాస్, ఆగిరి రవి, గోవింద్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

- సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు
- నకిలీ లూజు విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ చేస్తాం
- ఎస్సై వనం శిరీష



చేవెళ్ల మే 29(నినాదం న్యూస్): రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో రైతు వేదిక నందు విత్తన డీలర్లకు పురుగుమందులు ఎరువుల డీలర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు, చేవెళ్ల ఎస్సై వనం శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ... విత్తన్న డీలరు తమ లైసెన్స్ కాపీలను కనిపించేటట్టు గోడకు అతికించాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్కులు విధిగా నమోదు చేయాలని అలాగే ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలని నాణ్యమైన విత్తనాలు అందించాలని నకిలీకి తావు లేకుండా చూడాలని తెలిపారు. ఎస్సై శిరీష మాట్లాడుతూ... ఏదైనా నకిలీ సంబంధించిన విత్తనాలు అమ్మిన లూజు విత్తనాలు అమ్మిన పీడియాట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## శాస్త్రీయమైన ఆలోచనలతో దేశాన్ని ముందు నడపాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు




హుజూర్‌నగర్ మే 29 ( నినాదం న్యూస్): శాస్త్రీయమైన ఆలోచనలతో దేశాన్ని ముందుకు నడిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు.బుధవారం సిపిఐ పట్టణ మహాసభ మామిడి వెంకయ్య, సుందరి పద్మ, జక్కుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా సిపిఐ పార్టీ ఉద్యమిస్తుంది అన్నారు. దేశ స్వాతంత్రోద్యమంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సిపిఐ ది క్రియాశీలక పాత్ర అన్నారు. నిజమైన దేశభక్తిని మొదటి నుంచి కమ్యూనిస్టులు నిరూపించుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుస్తెల నారాయణరెడ్డి, ధూళిపాల ధనుంజయ నాయుడు, పోకల వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి, మండవ వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ నాయకులు కొప్పోజు సూర్యనారాయణ, సోమగాని కృష్ణ, మామిడి నరసయ్య, జడ వెంకన్న, ఇందిరాల వెంకటేశ్వర్లు, చక్రాల స్టాలిన్, చేన్నగాని సైదులు, పొనుగుపాటి వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై జనుము, జీలుగ విత్తనాలు లభ్యం



చింతపల్లి, మే 29( నినాదం న్యూస్): స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులు సబ్సిడీపై జనుము జీలుగ విత్తనాలు కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖాధికారి శ్రావణ కుమారి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ పచ్చిరొట్టె విత్తనాలు వేయడం వలన భూమి సారవంతగా మారి పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. పచ్చిరొట్టె, ఎరువులు, జనుము, జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరపతి సహకార సంఘం కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.20 క్వింటాళ్ళ జీలుగ, 10 క్వింటాళ్ల జనుము విత్తనాలు అందు బాటులో వున్నాయని, జీలుగు విత్తనాలు 30 కేజీల బ్యాగు సబ్సిడీ పోను 2137 రూపాయలు, జనుము విత్తనాలు 40 కేజీల బ్యాగు సబ్సిడీ పోను 2055 రూపాయలకు కొనుగోలు చేయాలని ఆమె అన్నారు.విత్తనాలు తీసుకోవాలనుకునే రైతులు తమ పట్టాపాస్తు పుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలతో రైతు వేదిక లందు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నూతన పట్టువస్త్రాలంకరణలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



హుజూర్‌నగర్, మే 29 ( నినాదం న్యూస్): గరిడేపల్లి మండల కేంద్రంలోని కల్మలచెరువు గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చిలకమర్రి భిక్షమాచారి మౌనిక దంపతుల కుమార్తె కుమారులు లక్ష్మీశ్రీ హేమంత్ ల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ గరిడేపల్లి మండల మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ నాయక్ , గరిడేపల్లి మండలం మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కల్మలచెరువు మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య , నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులు బేత శివారెడ్డి,గరిడేపల్లి మండలం సోషల్ మీడియా కన్వీనర్ వట్టే యల్లయ్య యాదవ్, గ్రామ ప్రధాన కార్యదర్శి బచ్చలకూరు శ్రీను బోల్లగాని హుస్సేన్, గుర్రం సీతరారెడ్డి, బేడదల రంగారెడ్డి, అమరవరపు అనిల్, ఉమ్మడి కృష్ణారెడ్డి, అనంత నాగయ్య , గుత్తికొండ హరి నారాయణ రెడ్డి, యువ నాయకులు లంజపల్లి భాస్కర్, కోల మహేష్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, మే 29 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్, గాజుల రామారం ఉప కమిషనర్లు, వివిధ విభాగాల అధికారు లతో వివిధ డివిజన్లు, కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి విపత్తులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిబ్బందిని సమాయత్తం చేస్తూ సిద్ధంగా ఉండాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, వివిధ కాలనీలలో, బస్తీలలో కొనసాగుతున్న రోడ్డు, భూగర్భ డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జంట సర్కిళ్ల లోని బస్తీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు నూతన పనులకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. వివిధ డివిజన్లలో అసంపూర్తిగా ఉన్న నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీలలో పిల్లలు, పెద్దలకు ఆహ్లాద భరితంగా ఉన్న పార్కులను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, ఓపెన్ జిమ్ ల నిర్వహణ, ప్రహరీ గోడ నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలన్నారు. జంట సర్కిళ్ల పరిధిలోని శ్రీనివాస్ నగర్, కళావతి నగర్, దేవేందర్ నగర్, భగత్ సింగ్ నగర్, పద్మా నగర్ ఫేస్ 1 కాలనీలలోని స్మశాన వాటికలను ఆధునీకరించి మోడర్న్ గ్రేవ్ యార్డ్ నిర్మించాలని సూచనలు చేశారు. మోడల్ మార్కెట్లను ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా 100% వినియోగించాలి. అవసరమైన చోట కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను చేపట్టి ప్రజలకు అవసరమయ్యేలా చూడాలన్నారు. జగద్గిరిగుట్ట అవుట్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు సిగ్నల్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ లో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులలోని సిబ్బంది కోసం విశ్రాంతి గదులు, టాయిలెట్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలి. పరికచెరువులో మురుగునీరు కలవకుండా శుద్ధికరణ చర్యలు చేపట్టి చెరువును సుందరీకరించాలి. 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో అసంపూర్తిగా మిగిలిపోయి ఉన్న పనులను చేపట్టి ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలి. 129 సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. 130 సుభాష్ నగర్ డివిజన్ రాజీవ్ గృహకల్ప నుంచి ఎస్.ఆర్. నాయక్ నగర్ వరకు నాలా పనులను, అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్మించాలి. విద్యాసంస్థలు, ఆస్పత్రులు అధికంగా ఉన్న చింతల్ మెయిన్ రోడ్ లో పాదాచారులు రోడ్డు దాటేందుకు అనుగుణంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పాపయ్య యాదవ్ నగర్ నుంచి బాలానగర్ బిబిఆర్ ఆసుపత్రి వైపుగా వెళ్ళే నాలా విస్తరణ పనులను చేపట్టే విధముగా కూకట్ పల్లి సర్కిల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు చేపట్టాలి. తద్వారా కుత్బుల్లాపూర్ లో వరద ప్రవాహం సాఫీగా సాగుతుందని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా చూడాలని, ఈ పథకాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకొనేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఏర్పాటుచేసిన డివిజన్ వార్డు ఆఫీసులలో నిర్ణీత సమయాన్ని నిర్దేశించి అధికారులు, సిబ్బంది ఉండి ప్రజలకు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, విజయ శేఖర్ గౌడ్, రషీదా మహమ్మద్ రఫీ, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, కెఎం.గౌరీష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈలు లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డీఈ లు పాపమ్మ, శిరీష, రూపాదేవి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జేఈటిఎల్ రోడ్డుకు రతన్‌టాటా పేరు పెట్టాలి

• ఎమ్మెల్యే వివేకానందకు వినతి



కుత్బుల్లాపూర్, మే 29 (నినాదం న్యూస్): గురువారం కలిసి వినతిపత్రం అందజేసిన కోల రవీందర్ ముదిరాజ్. ఈ యొక్క రోడ్డుకు పారిశ్రామికవేత్త రతన్ టాటా భారతదేశానికి ఎంతో మేలు చేసిన మహనీయుడని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల నుండి దూలపల్లి కి వెళ్లే జేఈటిఎల్ రోడ్డుకు రతన్ టాటా పేరు పెట్టాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను సామాజిక కార్యకర్త పూల రవీందర్ ముదిరాజ్ కలిసి వినతి పత్రం అందజేశారు. కరోనా ప్రబలిన విపత్కర సమయంలో యావత్ ఆస్తిని కూడా భారతదేశానికి ఇస్తాను అని చెప్పిన ఆపద్బాంధవుడు, నిస్వార్థపరుడని అతని పేరున రోడ్డు పేరు పెట్టాలని, అతని విగ్రహాన్ని సైతం కూడలిలో ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న మహా వ్యక్తి గుండుసూది మొదలు విమాన తయారీ వరకు తయారుచేసిన ఘనుడు రతన్ టాటా అని గుర్తు చేశారు. రోడ్డుకు రతన్ టాటా పేరు పెట్టడం అతని విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరమని ఎమ్మెల్యే కు విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు కూల రవీందర్ ముదిరాజ్ ప్రకటనలో వివరించారు. ఈ కార్యక్రమంలో బాదురుపల్లి మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ రావు, సద్దాం, వెంకటేష్, మొదలగువారు పాల్గొన్నారు.

## నాలా పూడికతీత పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



అల్వాల్, మే 29 (నినాదం న్యూస్): వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నాలాపూర్తిత పనుల మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి 27 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ తెలిపారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమాన్ పేట్, జ్యోతి నగర్ ప్రాంతాలలో నాలాలలో పేరుకుపోయిన కూడికతీత పనులను ఆమె గురువారం సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాళాలలో పేరుకు పై ఉన్న వ్యర్థాలతోపాటు కూటికతీతను సకాలంలో తొలగించి వర్షపు నీరు సజావుగా వెళ్లిపోవడానికి అధికారులు సిబ్బంది చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, సిద్ధిరాములు మర్రి శీను, వాసుదేవరావు, హబీబ్ వర్క్ ఇన్స్పెక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## టీజేఎఫ్ రజతోత్సవ గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, మే 29 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ లోని మున్సిపల్ కార్యాలయం సర్కిల్ వద్ద ఈనెల 31వ తేదీన నగరంలోని నెక్లెస్ రోడ్డు లో నిర్వహించనున్న టీజేఎఫ్ 25 వసంతాల సంబురాలను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడి ప్రజలను చైతన్య పరిచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన టీజేఎఫ్ 25 వసంతాల రజతోత్సవ సంబురాలను నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్ - 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుధీర్ మహంకాళి, పలువురు విలేకరులు , జగన్, విజయ్ శేఖర్ గౌడ్, రషీదా మహమ్మద్ రఫీ, మంత్రి సత్య నారాయణ, సురేష్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తా..



నాచారం, మే 29 (నినాదం న్యూస్) : నిబద్ధత కలిగిన నాయకుడు దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మరణం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాపసభ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. దివంగత నేత రాజిరెడ్డి బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బ్రహ్మకుమారీలు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణకు పద్మశ్రీ పురస్కారం దక్కడం అభినందనీయం



అల్వాల్, మే 29( నినాదం న్యూస్): ఈనెల 27న ఢిల్లీలో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ పురస్కారం దక్కడం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని భైరపోగు శివకుమార్ మాదిగ అన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి భైరపోగు శివకుమార్ మాదిగ శివకుమార్ మాట్లాడుతూ అంటరానితనానికి, అవమానాలకు సమాజ ఆదరణకు దూరమైన మాదిగ జాతి ఇప్పుడిప్పుడే మందకృష్ణ మాదిగ పోరాటం వల్ల గుర్తింపు పొంది హక్కులను సాధించుకుంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసుకోని ఆనందోత్సవ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఢిల్లీ నుండి పద్మశ్రీ అవార్డుతో ఈనెల 31న వరంగల్ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా మందకృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలకడానికి మేడ్చల్ జిల్లా నుండి పెద్ద ఎత్తున వరంగల్కురావాలనివిజ్ఞప్తిచేశారు. జాతీయస్థాయిలో మాదిగ, మాదిగ ఉప కులాలు, ప్రజలు ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు విద్యార్థులు, మేధావులు, అభిమానులు కార్యకర్తలు కదిలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు బచ్చలకూర సురేష్, రమేష్, బాలపీర్, పరుశురాం, మధు, మన్నెం, పొగాకు కురుమయ్య, రాము, మధు, కృష్ణ, ఆనందు, రాజు, ప్రేమ్, రాయుడు, శివ, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో పండ్లు, ఔషధమొక్కలు నాటండి

• మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



మేడ్చల్ మల్కాజిగిరి,మే29,(నినాదం న్యూస్): వన మహోత్సవంలో పండ్లు, ఔషధ మొక్కలను కూడా ఎక్కువగా నాటేలా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని విసి హాల్ లో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టరు హజరైనారు. గ్రామీణాభివృద్ధి, అటవీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషన్లతో వన మహోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ వర్షకాలం ముందుగానే మొదలైనందున ఈ సారి మొక్కలు నాటే కార్యక్రమం వన మహోత్సవం కార్యక్రమాన్ని కూడా ముందుగానే అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. గ్రామీణాభివృద్ధి, అటవీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషన్లతో వన మహోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని మున్సిపాలిటిలు మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని అందుకు అవసరమైన కార్యాచరణ, ప్రణాళిక దిశగా వెళ్లాలని సూచించారు. జిల్లాలో 70.604 లక్షల వరకు మొక్కలను రోడ్లకు ఇరువైపుల, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ సంస్థల్లో మొక్కలను విరివిగా నాటి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ మొక్కలలో పండ్లు, ఔషధ మొక్కలతో పాటు ఈత మొక్కలను తప్పనిసరిగా 10 శాతం నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి ప్రతిరోజు నీళ్లు అందించడం, ఎరువు వేయాలడం వంటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు నాటేందుకు సరిపడా స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. మొక్కలు నాటిన స్థలాలను జియో ట్యాగింగ్ ద్వారా టీజీ ఎఫ్ ఎం ఐ ఎస్ వెబ్ సైట్ లో ప్రతిరోజు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా అటవీ శాఖాధికారి జానకిరాం, పర్యాటక శాఖాధికారి శ్రీధర్, ఆర్ అండ్ బిఈఈ శ్రీనివాస్ మూర్తి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, హౌజింగ్ పిడిరమణ మూర్తి, హెచ్ఎండిఏ, జిహెచ్ ఎంసి, అటవీ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

• పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయమని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో రూ.93 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు అలాగే రూ. 23.50 లక్షల ఎమ్మెల్యే సీడీపీ నిధులతో నిర్మించిన షటిల్ కోర్ట్ ను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అన్నారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఆ దిశగా విద్యార్థులు బ్యాడ్మింటియన్ క్రీడ పట్ల తమ ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు నూతనంగా నిర్మించి ప్రారంభించుకుంటున్న షెటిల్ కోర్టు చక్కని వేదిక కానున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జైహింద్ యాత్రకు హాజరైన నాయకులు



మహేశ్వరం, మే 29 (నినాదం న్యూస్) : రంగారెడ్డి జిల్లా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజవర్గం లోని నిజాంపేట్ బాచుపల్లి రోడ్డులో గల వివిఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుండి కెసిఆర్ కన్వెన్షన్ వరకు ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్థాన్‌తో యుద్ధం చేసిన సైనికులకు మద్దతుగా చేపట్టిన జై హింద్ యాత్ర మరియు సభ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఏఐసిసి మాజీ సర్వీస్ మెన్ కమిటీ ఛైర్మన్ కల్నల్ రోహిత్ చౌదరి మరియు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవలకు నివాస ప్రాంతాలుగా కూరగాయల మార్కెట్



చేవెళ్ల మే 29 (నినాదం న్యూస్): ముగాజీవలకు నివాస ప్రాంతాలుగా శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ అడ్డగా మారింది. నాబోర్డ్ నిధుల ద్వారా నిర్మించిన చేవెళ్ల నియోజక వర్గంలోని శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ లోని కూరగాయల షార్డ్ లు వ్యాపారస్తులు వాటిని సద్వినియోగం చేసుకోక పోవడం ద్వారా అవి కేవలం మేకల కు నివాస ప్రాంతం గా మారాయి. కూరగాయల వ్యాపారస్తులు వాటిని సరిగ్గా సద్వినియోగం చేసుకోవడం లేదు అసలే రాబోఏది వర్షా కాలం వీటి వలన దోమలు పరిసర ప్రాంతం అంత దుర్గాంధ వాసన వెదజలతుంది. చినుకు పడుతే మార్కెట్ అంతా బురద మాయం అవు తుంది. చుట్టు పక్కల నివాస ప్రాంతాలు ఉండటం వలన దోమలు వ్యాప్తిజరిగే అవకాశం ఏకువ గా ఉంది స్థానిక మునిసిపల్ అధికారులు స్పందించి వ్యాపారస్తులకు అవగాహన కల్పించి మేకలను మరొక ప్రంతానికి తరలించి ఆ షెడ్యూల్ లో వ్యాపార కార్యకలా పాలు నిర్వహించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## అజీమ్ ప్రేమ్ జీ యునివర్సిటీకి ఎంపికైన జగ్జీవని

• జగ్జీవనీని సన్మానించిన ప్రజాసంఘాల నాయకులు



కొడంగల్, మే 29 (నినాదం న్యూస్): గ్రాడ్యుయేషన్‌తో పాటు ఉద్యోగ అవకాశాలు పొందేందుకు చదువును అందించే అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయంలో ఉచితంగా సీటు సాధించడం అభినందనీయమని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. గురువారం కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్ పేట్ మండల పరిధిలోని రేగడిమైలారం గ్రామానికి చెందిన అంజిలప్ప లలితల కూతురు జగ్జీవని డిగ్రీలో ఉచితంగా సీటు సాధించడం పట్ల అభినందించారు. జగ్జీవని ఒకటవ తరగతి నుంచి 4వ తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ స్కూల్లో, 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బంట్వారం బాలికల గురుకుల పాఠశాల, ఇంటర్మీడియట్ వికారాబాద్ లోని కొత్తగడి సిఓఈ గురుకుల కళాశాలలో విద్యను అభ్యసించడం జరిగింది. డిగ్రీ నిమిత్తం అజీమ్ ప్రేమ్ జీ ప్రవేశ పరీక్ష వ్రాసి ఉత్తీర్ణత సాధించింది. అలాగే తన ప్రతిభ ఆర్థిక అర్హలతో ఉచితంగా నాలుగేళ్లపాటు ఉచితంగా చదివే అవకాశం దక్కించుకుంది. విషయం తెలుసుకున్న ఆయా ప్రజాసంఘాల నాయకులు జగ్జీవనిని మనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చదువుకు పేదరికం ఏనాడు అడ్డురాదని ఉన్నత లక్ష్యలతో దళిత బహుజన విద్యార్థులు మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. సెల్ ఫోన్ కి బానిస అవుతున్న నేటి విద్యార్థి లోకం మహనీయుల మార్గంలో నడవాలన్నారు. ఉన్నత చదువులు చదివి అధికార హోదాలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య, అంబేద్కర్ ప్రజాసంఘాల తాలుక అధ్యక్షుడు రమేష్ బాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీల పోరాట సంఘం కొత్తు చంద్రయ్య,దస్తప్ప బాలరాజ్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

• పథకాల కోసం దళారులను ఆశ్రయించవద్దు
• జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం
• సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష



పటాన్ చెరు మే 29 (నినాదం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు ఎంపికను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పథకాల అమలుపై ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తూ సొంతింటి కలలు సాకారం చేయడమే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. నియోజకవర్గం వ్యక్తంగా 3500 ఇల్లు మంజూరు కాగా.. మొదటి విడతలో 1032 లబ్ధిదారులకు నిధుల మంజూరి పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. నేటి నుండి నియోజకవర్గంగా లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. శుక్రవారం పటాన్ చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో ఇల్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయంతో లబ్ధిదారులందరూ ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులందరికీ 50 వేల నుండి నాలుగు లక్షల రూపాయల రుణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. జూన్ రెండున 50 వేల మరియు లక్ష రూపాయల విలువైన యూనిట్ల కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులందరికీ మంజూరు పత్రాలు అందజేయబోతున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియం చేసుకోవాలని కోరారు. అనంతరం వివిధ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## జైహింద్ జై భారత్ సదస్సుకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



అల్వాల్, మే 29 (నినాదం న్యూస్): జైహింద్ జై భారత్ సదస్సు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు గండి మైసమ్మ నిజాంపేట బాచుపల్లి రోడ్డు కే జి ఆర్ కన్వెన్షన్ లో జరుగుతున్న సమావేశమునకు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నేతృత్వంలో మల్కాజిగిరి మరియు అల్వాల్ సర్కిల్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ నిమ్మ అశోక్ రెడ్డి కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, రాజ్ జితేంద్రనాథ్, నాయకులు లక్ష్మీకాంతరెడ్డి బొబ్బిలి సురేందర్ రెడ్డి సూర్య కిరణ్, నాగేశ్వరరావు, బలవంత రెడ్డి, దిడ్ల స్వామి ,శ్రీనివాస్ గౌడ్, ఉదయ్ ,కృష్ణ గౌడ్ ,సంజీవ్ కుమార్ ,భాస్కర్, వీనస్ మేరీ, పద్మ, శకుంతల నాయుడు, భ బి త ,జ్యోతి, రమాదేవి, గాయత్రి ,శశికళ పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు ముందుగా రాజీవ్ సర్కిల్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తదనంతరం ర్యాలీగా బయలుదేరారు.

## సిపిఐ పార్టీకి పూర్వ వైభవం తీసుకువద్దాం

• క్రాంతి కళాబృందం అధ్యక్షులు వెంకటా చారి



జవహర్ నగర్ మే29 (నినాదం న్యూస్ ): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు శ్రేణులు అందరూ కంకణ బద్దులు కావాలని క్రాంతి కళాబృందం అధ్యక్షుడు వి. వెంకట చారి అన్నారు. గురువారం సిపిఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన కార్యదర్శిగా నియమితులైన ఉమా మహేష్ ను క్రాంతి కళాబృందం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి పూర్వ వైభవం తీసుకొచ్చి ప్రజల్లో చైతన్యాన్ని నింపుదామని తెలిపారు. సిపిఐ పార్టీ పేదల పార్టీ అని పేదల అభ్యున్నతి కొరకు పాటుపడే పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతి కళాబృందం సభ్యులు జంగిడి శ్రీనివాస్, మంగళంపల్లి తిరుపతి, రుద్రవెల్లి బబ్లు చారి.,కుత్బుల్లాపూర్ సిపిఐ నాయకులు రాములు, హరినాథరావు ,ఎమ్మెస్ రెడ్డి, సహదేవరెడ్డి, జానకిరామ్ ,హిమాం, మహమూద్, సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ఎదుట మహిళల నిరసన



**జమ్మికుంట, మే 29 (నినాదం న్యూస్):**
అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించారంటూ జమ్మికుంట ఎంపీడీవో కార్యాలయం ఎదుట మడిపల్లి గ్రామానికి చెందిన మహిళలు నిరసన వ్యక్తంచేశారు.జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన మహిళలు ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన వారికి ఇండ్లు కేటాయించకుండా అనర్హులకు ఇల్లు కేటాయించారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీలో ఉన్న సభ్యులు వారికి దగ్గరగా ఉన్నవారికి గతంలో ఇల్లు ఉన్నప్పటికీ వారికే ఇల్లు కేటాయించడం జరిగిందని నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. అర్హులను గుర్తించి తగు న్యాయం చేయాలని ఎంపీడీవో భీమేష్ కు వినతి పత్రం అందజేశారు.

## ఋుతు పరిశుభ్రత పై మహిళలకు అవగాహన



**జమ్మికుంట, మే 29 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట పట్టణ పరిధిలోని మోతుకులగూడెం లో అంతర్జాతీయ ఋుతు శ్రావ పరిశుభ్రత దినోత్సవం యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యోగ పై ఋుతు పరిశుభ్రత పై కిషోర బాలికలకు మహిళలకు డాక్టర్ సంధ్యారాణి అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ మహిళలు రుతు శ్రావ సమయంలో సరైన పౌష్టికా హారం తీసుకోవాలని కిషోర బాలికలకు మహిళలకు సూచించారు. రుతు శ్రావ సమయంలో మహిళలు కనీసం రోజుకు నాలుగైదు గంటలకొకసారి సానిటరీ ప్యాడ్స్ మార్చుకోవాలని, వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. బెల్లం, ఆకుకూరలు, ఖర్జుర, పాలు, పండ్లు, పెరుగు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ అంతర్జాతీయ రుతు శ్రావ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో 5 రోజుల పాటు కిషోర బాలికలకు, మహిళలకు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో అన్ని గ్రామాలలో అవగహన కల్పించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, ఆరోగ్య విద్యాభోధకుడు ఎ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, సరళ ఏఎన్ఎం, టి బి కోఆర్డినేటర్ తిరుపతి, సరిత, శైలజ ఆశా కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## స్వర్ణమృత ప్రాసన పోస్టర్ ఆవిష్కరణ



**జమ్మికుంట, మే 29 (నినాదం న్యూస్):**
వికాస తరంగణి ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాసన గుళికల వితరణ పోస్టర్ని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని రామాలయంలో వికాస తరంగిణి బాధ్యులు శ్రీధరాచార్యులు, యతిపతి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీశ్రీశ్రీ త్రి దండి చిన్న జీయర్ రామానుజ స్వామి వారి దివ్య ఆశీస్సులతో పుష్యమి నక్షత్రరోజున శనివారం ఉదయం ఏడు గంటల నుండి 10 గంటల వరకు స్వర్ణ అమృత గుళికలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ గుళికలను ఆరు నెలల పిల్లలనుండి 16 సంవత్సరాల పిల్లల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ గుళికల వల్ల జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది,రోగ నిరోధక శక్తిని పెంచుతుంది, చర్మానికి నిగారింపుని ఇస్తుంది, జ్ఞాపక శక్తిని మెరుగుపరుస్తుంది, మేధాశక్తిని పెంచుతుందని, గుళికలు వేసుకునే అరగంట ముందు, అరగంట తర్వాత ఏమీ తినకుండా ఉండాలని తెలిపారు. ఇట్టి గుళికలను కులమత బేధాలతో సంబంధం లేకుండా ప్రతి నెల హుజురాబాద్ లో పుష్యమి నక్షత్రం రోజున ఉదయం 7 గంటల నుండి 10 గంటల మధ్యన ఇవ్వడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి శ్రీవాణి, దివిటి అంజనీదేవి, శ్రీనివాస్,ఎత్తిపత్తి నిరంజన్, కుమార్, శ్రావణ్, కుమారస్వామి, శ్రీధర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారం కోసం
# మంత్రి ఉత్తమ్ కుమార్‌కు వినతి



**కరీంనగర్, మే 29(నినాదం న్యూస్):**
కోతిరాంపూర్లో గత కొంత కాలంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈరోజు కరీంనగర్ కలెక్టరేట్ సమీక్ష సమావేశానికి వచ్చిన గౌరవ మంత్రులను కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి శ్రీధర్ బాబు లను స్పోర్ట్స్ స్కూల్ హెలిపాడ్ గ్రౌండ్ లో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయం పై మంత్రులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టేల భూమయ్య, బత్తిని కన్నయ్య, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ఆది జలపతి గంట వాసుదేవుని పట్నం తిరుపతి గాండ్ల వ్యాధి కొంకటి హరీష్ మూల వినయ్ గౌడ్, రమా బత్తిని చంద్రయ్య గౌడ్,కోడూరి రవీందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**-బీసీ అజాదీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్**

**-హుజూరాబాద్ ఏసిపి, మున్సిపల్ కమిషనర్‌కు విన్నపం**





**జమ్మికుంట, మే 29 (నినాదం న్యూస్) :**
హుజూరాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా యని రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ అజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ పద్మశాలి కుల సంఘాల నాయకులతో కలిసి హుజూరాబాద్ ఏసిపి మాధవి, మున్సిపల్ కమిషనర్ లకు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హుజూరాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు మృత్యువాత చెందడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. ఇటీవలే ఈ విషయం పై విశాల భారతి పత్రికలో ప్రత్యేక కథనం ప్రచురణ కావడం జరిగిందని తెలిపారు.హుజూరాబాద్ చౌరస్తాలో ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి మరణించిన సంగతి అందరినీ కలచివేసిందని ఇలాంటి సంఘటనలు హుజూరాబాద్ గతంలో చాలా చోట్ల జరిగాయని అన్నారు. హుజూరాబాద్ చౌరస్తా లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి, జమ్మికుంట కు వెళ్లే మార్గం, బస్సు డిపో,సైదపుర్ క్రాస్, పరకాల క్రాస్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చును అని, మేజర్ ప్రాంతాల్లో సిసి కెమెరా లను అమర్చాలని కోరారు. బస్టాండ్ ప్రాంగణం మొదట్లో ఆటోలు,టూ వీలర్ వెహికిల్స్ ఉండడంతో బస్సులు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.దీంతో ఆ ప్రాంతం అంతా ట్రాఫిక్ జామ్ అవుతుందని ఆ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, భవిష్యత్తులో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోని ప్రజలు ప్రాణాలను కాపాడాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ తరపున కోరుతున్నామని అన్నారు.ఈ బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ సంఘం సత్యనారాయణ, బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి మల్లేష్ గౌడ్, కూరపాటి రామచంద్రం, పంజాల వెంకటేశ్వర్లు, నిమ్మల ఇస్మాయినా, నాయి బ్రాహ్మణ సంగం డైరెక్టర్ నడిగోటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పెండెం సర్వేశం

**చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తా : సర్వేశం**



**జమ్మికుంట, మే 29 (నినాదం న్యూస్):**
తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పెండెం సర్వేశం ఎన్నికయ్యారు.హైదరాబాద్ (ముగ్దం మోహినుద్దీన్ భవన్) లో జరిగిన తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మునిసిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పెండెం సర్వేశం ను రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా సర్వేశం గురువారం జమ్మికుంట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలో ఉండి కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నలను చిన్నచూపుచూస్తున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పెట్టి చేనేత పరిశ్రమను దెబ్బతీసిందని ఇప్పటికైనా జీఎస్టి తొలగించాలని, రద్దు చేసిన చేనేత పథకాలను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు జరపాలని సహకార సంఘాల రుణాలతో సహా నేతన్నల కు అన్ని రకాల రుణాలను మాఫీ చేయాలని, సహకార సంఘాలకు,టెస్కోకు ఎన్నికలు నిర్వహించలని కోరారు. పెద్దమొత్తంలో నిధులు కేటా యించి చేనేత కార్మికులకు చేతి నిండా పనులు కలిగించి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లభించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.6 లక్షలు ఇవ్వాలని, కార్మికులకు నెలకు రూ. 5000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత సమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో కార్మికులను చైతన్య పరిచి ఉద్యమాలు చేస్తామని చెప్పుకొచ్చారు. తను ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య లతో పాటు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు జమ్మికుంట మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు మాటేటి సమ్మయ్య, నాయకులు బొమ్మకంటి మహేంద్ర చారి, ఈవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై విచారణకు ఆదేశించిన డిపిఓ




**జమ్మికుంట, మే 29 (నినాదం న్యూస్):**
మండలంలోని సిరిసేడు గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఫిర్యాదు మేరకు సమగ్ర విచారణ జరిపి ఏడు రోజుల్లో నివేదిక అందించాలని మండల పంచాయతీ అధికారికి డీపీవో అదేశాలు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే.. సిరిసేడు గ్రామ పంచాయతీ గతంలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి అంకూస్, గ్రామ ప్రత్యేక అధికారిగా ఉన్న ఎంపీవో వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి నిధుల దుర్వినియోగానికి పాల్పడారని ఆర్టిఐ కార్యకర్త జె. అనిల్ ఈ నెల 22న కలెక్టర్ పమేలాసత్పతి, డీపీవో కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సమగ్ర విచారణ జరిపాలని మండల పంచాయతీ అధికారి రాజేశ్వరరావుకు జిల్లా పంచాయతీ అధికారి అదేశాలు జారీ చేశారు. విచారణ నివేదికను ఏడు రోజుల్లోగా పూర్తి చేసి జిల్లా పంచాయతీ కార్యాలయంలో సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిధుల అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేసిన కాలంలో ప్రస్తుతం విచారణ అధికారిగా ఉన్న ఎంపీఓ రాజేశ్వరరావు సుమారు 6 నెలలు పనిచేశారని, అతన్ని ఏ ప్రకారంగా విచారణ అధికారిగా నియమించారని అనిల్ విమర్శించారు. అంటే అతనది తానే స్వయంగా విచారణ చేసుకోవడం ఏమిటని విస్మయం వ్యక్తం చేశారు. విచారణ అధికారిగా ఎంపీ ఓ రాజేశ్వరరావును కాకుండా వేరే అధికారిని విచారణ అధికారిగా నియమించాలని డిమాండ్ చేశారు.

## ప్రేమగల మా పల్లె కనగర్తి పల్లెపాట పోస్టర్ ఆవిష్కరణ



**జమ్మికుంట, మే 29 (నినాదం న్యూస్):**
ప్రేమగల్ల మా పల్లె కనగర్తి పల్లె పాట పోస్టర్ ను ఇల్లంతకుంట తహశీల్దార్ రాణి, ఎస్సై దీపక్ ఆవిష్కరించారు.ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన పుల్యాల సతీష్ రచించిన సుట్టు నాలుగు చెర్లనడుమ వెలిసేనే మా ఊరు కన్నతల్లి లాంటి కనగర్తి పల్లెటూరు అనే పాటను పుల్ల సతీష్ రచించగా గురువారం ఇల్లంతకుంట తాసిల్దార్ రాణి ఎస్సై దీపక్ పాట పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: జూన్ ఒకటో తేదీన కనగర్తి గ్రామంలో పూర్తి పాట ఆవిష్కరణ జరుగుతుందని పుల్ల సతీష్ తన కనిపించిన ఊరు పై మమకారంతో ప్రేమానురాగాలతో కనగర్తి గ్రామంలో ఉండే పచ్చని పకృతి, అన్నదమ్ముల అనుబంధం, త్యాగాల చిహ్నం, గ్రామ పాడిపంటలకు నిలువుగా నిలిచే నాలుగు చెరువుల పరవాళ్ళు, కనగర్తి పల్లె అందాలను ఈ పాటలో పూర్తిగా రూపొందించమని తెలిపారు. ఈ పాటకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనగర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మట్ట రజిత వాస్తవ రెడ్డి ,పాటల రచయిత పుల్ల సతీష్ రామంచ రాజు రామంచ భరత్, పుల్ల భరత్, ఉప్పల శ్రీనివాస్ రెడ్డి పర్లపల్లి సాంబయ్య, రామంచ నరేష్ తో పాటు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ఉద్దేశం

**- రెండవ దఫాలో మిగతా వారికి కల్పిస్తాం**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరశురాం రావు**



**జమ్మికుంట, మే 29 (నినాదం న్యూస్):**
ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టా రీతిగా పైసలకి ఇండ్ల జాబితాను తయారు చేశారని జమ్మికుంట మండల మడిపల్లి గ్రామ మహిళలు ఆరోపణలు చేయడం సరైనది కాదు అని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమనేని పరుశురాం రావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎవరికైనా ఇండ్లు ఇచ్చారా లేదా సంక్షేమ పథకాలలో ప్రతి ఒక్క లబ్ధిదారుడు లబ్ధి పొందాడా అని ఆయన ప్రశ్నించారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతి పేదవానికి ఒక సొంతింటి కల నెరవేరాలని ఇందిరమ్మా ఇండ్ల పథకం తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా అర్హులకి,పేదలకి ఇల్లు ఇచ్చే క్రమంలో మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల మంజూరు చేసి ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చారు అయితే కొందరు జీర్ణించుకోలేని వ్యక్తులు మహిళలను రెచ్చగొట్టి వారిని రోడ్డు ఎక్కే విధంగా చేసి వెనుక ఉండి నడిపిస్తున్నారు అని వారు మండిపడ్డారు మహిళలు ఆలోచించాలి ఎవరు ఎన్ని చెప్పినా మీ ముందు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుంది కావున ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని ఆలోచించాలి కచ్చితంగా రెండో జాబితాలో లేదా మూడో జాబితాలలో అందరికీ ఇండ్లు వచ్చి రాష్ట్ర మొత్తం ఇందిరమ్మ ఇండ్ల తోనే కనబడుతుందని తెలియజేసారు మా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దేనికి లొంగరని దేనికి ఆశించరని తెలియజేశారు.

## బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షున్ని సన్మానించిన చేవెళ్ల బీజేపీ నాయకులు



**చేవెళ్ల మే 29 (నినాదం న్యూస్):-**
వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కొప్పుల రాజశేఖర్ రెడ్డి నియమితులైన నేపథ్యంలో చేవెళ్ళ బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం వికారాబాద్ లో ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి అత్తిలి అనంత్ రెడ్డి మాల్గారి వైభవ్ రెడ్డి, శ్రవలింగం,శ్రీనివాస్ ,శ్రీకాంత్ రెడ్డి ,ప్రవీణ్ రెడ్డి, మచందర్ రెడ్డి ,బండారి చంద్రశేఖర్ రెడ్డి, భార్గవ్ రెడ్డి , ఎర్రవల్లి అశోక్, అభిషేక్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి , కేశపల్లి చంద్రశేఖర్ రెడ్డి కలిసి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఇంటర్ అడ్మిషన్‌లో గందరగోళం

**-గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్**



**కరీంనగర్, మే 29(నినాదం న్యూస్):**
తెలంగాణ ఎస్సీ గురుకులాలకు సంబంధించిన ఇంటర్ అడ్మిషన్లలో గందరగోళం నెలకొంది. విద్యార్థులు టెన్త్ చదివిన గురుకులాల్లోనే మార్కులను బట్టి 50% సీట్లను అక్కడే కేటాయిస్తామని చెప్పిన ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని ఇప్పుడు అందుకు భిన్నంగా విద్యార్థులకు చాలా దూర ప్రాంతాల్లో సీట్లను కేటాయించడం జరిగిందని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటర్ సీట్ల కేటాయింపుల్లో గందరగోళం నెలకొనడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వారి పిల్లలు ఇంతకాలం దగ్గరగా ఉన్న గురుకులాల్లో చదువుకొని ఇప్పుడు చాలా దుర ప్రాంతాలకు పంపించాలంటే చాలా ఇబ్బందిగా గురవుతున్నారు.విద్యార్థులు ఎక్కడ అయితే గురుకులంలో చదువుకున్నారో అక్కడే 50% సీట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని, ఎస్సీ గురుకుల సెక్రటరీ డాక్టర్ అలుగు వర్షిని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ అలాగే తల్లిదండ్రుల తరపున కోరుచున్నామన్నారు.

## మంత్రులకు స్వాగతం పలికిన సీపీ గౌష్ ఆలం ఐపీఎస్



**కరీంనగర్, మే 29(నినాదం న్యూస్):**
కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లను కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం మర్యాదపూర్వకంగా స్వాగతించారు. ఈ సందర్భంగా, పోలీసు కమిషనర్ గౌష్ ఆలం మంత్రులకు పుష్ప గుచ్చాలను అందించి, వారిని సాదరంగా ఆహ్వానించారు.

## ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

**- తెలంగాణ ఉద్యమకారుడు శేరి రాజు**



**చేవెళ్ల,మే 29 (నినాదం న్యూస్):-**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచిన ఎన్నికల ముందుకు తెలంగాణ ఉద్యమకారుకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు శేరి రాజు అన్నారు. గురువారం శేరి రాజు చేవెళ్ల మండల పరిధి ముడిమ్యాల గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలక ముందు 250గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు వాటిపై ఊసెత్తడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సైతం ప్రభుత్వం గాలికొదిలేసిందని, ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తిగా నమ్మకం పోయిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, రాజీవ్ యువ వికాస్ పథకం, ఇందిరమ్మ ఇండ్లల్లో 20 శాతం కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రూ.10వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఉద్యోగాల కల్పన చేపట్టాని అన్నారు. లేదంటే హామీలు అమలయ్యేవరకు మరో ఉద్యమం చేయాల్సివస్తుందని హెచ్చరించారు.

# అవని

## ● డైట్ డైట్ అంటారు...




## కానీ ఎలాంటి డైట్ చేయాలో ఎవరూ చెప్పరు..

డైటింగ్.. డైటింగ్ అని ప్రాణాలమీదికి తెచ్చుకోకండి. చూశాం కదా. కేరళలో శ్రీనంద అనే యువతి బరువు తగ్గేందుకు డైటింగ్ చేసి ప్రాణాలు పోగొట్టుకుంది. సోషల్ మీడియాలో దొరికే ఉచిత సలహాలను పాటించి కడుపు మాడ్చుకొని 5 నెలల పాటు నీళ్లు మాత్రమే తాగి రిస్క్ చేసి చనిపోయింది. ఈ ఘటన తర్వాత డైటింగ్.. వెయిట్ లాస్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు నిపుణులు. సొంత ప్రయోగాలకు పోకపోవడమే మంచిదంటున్నారు. ఎదురొచ్చిన ప్రతీ టిప్‌ను పాటించి ఆరోగ్యం పాడు చేసుకోవడం కాదు.. హెల్దీ డైట్ చేస్తే మంచి రిజల్ట్ ఉంటదంటున్నారు. ఘనాహారం తీసుకోవద్దు.. అని కొందరు 24 గంటలు.. 72 గంటలు అంటూ నీళ్లు మాత్రమే తాగి ప్రమాదంలో పడుతున్నారు. అలా కాకుండా రోజూ తీసుకునే ఆహారంలో 500 క్యాలరీల చొప్పున తగ్గిస్తే వారానికి 0.5 కిలోల.. నెలకు 2 కిలోల బరువు తగ్గుతారని నిపుణలు సూచిస్తున్నారు. సో.. సొంత ప్రయోగాలు కొంత మానుకొని ఆరోగ్య నిపుణులు.. డాక్టర్లు సూచించే డైట్ పాటిస్తే బరువు తగ్గొచ్చు.. ఆరోగ్యంగానూ ఉండొచ్చు.

# ప్రాణంపోయినా.. ప్లాస్టిక్ కవర్లను వదులుకోం.!

**"మానవా.. ఏమంటివేమంటివి. నేను లేకుండా నీ మనుగడ సాధ్యమంటివా.? నన్ను తాకకుండా బతికి బట్టకట్టగలుగుదువా.? ఎంతమాట ఎంతమాట.. ఎంత ధైర్యమెంత తెగింపు.. హిహ్హీహ్హీ.. నాతో పెట్టుకుంటివేమయ్యా" అని ప్లాస్టిక్ తొడగొట్టి మీసం తిప్పి సవాలు చేస్తే మనిషి బతుకు మటాషే. ఔను మరీ. కవర్ సంచి లేకుండా మనిషి మనుగడ సాధ్యమేనా.? కూరగాయలకు ప్లాస్టిక్ సంచే కావాలి. బట్టలకదే కావాలి. పైసలకు ప్లాస్టిక్ సంచే కావాలి. ఫలానా పనికి కవర్ సంచి లేకుండా నడుస్తుందని ఒక్కటి చెప్పండి చూద్దాం. అసలు మనం ఇంట్లో నుంచి బయటకు వెళ్తే చాలు.. చేతికొక కవర్ సంచి తగిలించుకొని కనిపిస్తాం.**



### ■ భయ్యా ఏక్ కవర్ దో...

షాప్‌కు వెళ్తాం. పప్పులకు.. ఉప్పులకు అంటే ఎక్కువుంటాయి కదా అని మనం అడగకున్నా షాపతను కవర్ ఇస్తాడు. అయినా సరే "సేటూ ఇంకో కవరియ్యి" అని అడుగుతాం. బట్టల షాపింగ్‌కు వెళ్లినప్పుడైతే ఇంకా గమ్మతుంటది. ఒకటి కంటే ఎక్కువ ఐటమ్స్ తీసుకుంటే వాళ్లు బ్యాగు ఇస్తారు. అంతమంచి బ్యాగిచ్చినా మన ధ్యాస మాత్రం కవర్ మీదనే. "అబ్బా కవర్ ఇయ్యకపాయె" అనిపిస్తుంటది. మనసులో రపరప ఉంటే ఊకునే మనుషులమేనా మనం. కచ్చితంగా సాధించుకుంటాం. "భయ్యా ఏక్ కవర్ దో" అని అడుగుతాం. షాపతను పైనుంచి కిందిదాక చూసినా లైట్ తీసుకొని కవర్ సంచి సాధిస్తాం.

### ■ ఏం చేస్కుంటరబ్బా.?

మనోళ్లు ఏందంటే "కొత్తిమీర కట్ట"కు పోయినా.. "ఏం అక్కా కవరియ్యకపోతివి" అని అడుగుతారు. "గా ఒక్క కట్టకు కవరెందుకయ్యా" అని అడిగినా "నువ్వయితే ఇయ్యరాదక్కా" అని తీసుకుంటారు. దాంతో ఏమైనా చేస్తరా అంటే అదీ ఉండదు. పైసలుగూడ పోపు డబ్బాల్లో.. మెత్తలల్లో.. బొంతలల్లో దాచుకున్నట్లు ఈ కవర్లనుగూడ దాస్తరు. బెడ్రూం.. బాత్రూం.. సెల్ఫులు.. అల్మారాలు.. ఇట్లా ఎక్కడ వెతికినా కవర్లే కనిపిస్తాయి. అవసరం లేకున్నా తీసుకొచ్చుకొని ఇట్లా ఇల్లంతా జమజేస్తారన్నమాట. కుప్పలు తెప్పలు జమ చేసుకున్న ఈ కవర్లతో ఏం చేస్తారో వాళ్లకే క్లారిటీ ఉండదు.

### ■ పారేస్తే ప్రాణం పోతది

బయట "చెత్త బండి మీ ఇంటి ముందుకు వచ్చింది రండమ్మా రండీ" అనే సౌండ్ వినిపిస్తుంది. ఈ కవర్లతోని చిరాకొచ్చి "వీటిని ఆ చెత్త బండ్లో వేసేస్తా" అని పుసుక్కున ఎవరైనా అంటే ఇగ ఖతం. శివసత్తులు గూడ పూనకమొచ్చి ఊగినట్లే ఊగుతరు. "ఏం కవర్లివి పారేస్తా" అని అంటే ప్రాణం పోయినట్లు ఫీలైతరు. పుట్టింటి ఆస్తిలెక్క ఒకదానిపై ఒకటి పేర్చి భవిష్యత్ తరాలకు సంపదగా అందించేటట్లు దాచిపెడతారు. ఏదో చదువుకోనివాళ్లు.. గ్రామీణ ప్రాంత ప్రజలంటే ఏమో అనుకోవచ్చు. చదువుకొని పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్నవారు కూడా ఈ ప్లాస్టిక్ కవర్లను చూడగానే టెంప్ట్ అయిపోతారెందుకో.?

### ■ వాడొద్దంటే వినరు

ప్లాస్టిక్ కవర్లు వాడొద్దంటే ఎవరూ వినరు. "నీకేందయ్యా మస్తుగ చెప్తవు.. కవర్లు లేకుండా ఎట్ల నడుస్తది. ఇప్పటికిప్పుడు వాననే వచ్చిందనుకో నీ ఫోన్.. పర్సు తడవకుండా కవర్లనే పెడ్తవు కదా" అని రూల్స్ మాట్లాడుతారు. ప్లాస్టిక్ కవర్లు వాడితే పర్యావరణం పాడవుతుంది.. ఆరోగ్యాలు దెబ్బతింటాయి అని తెలిసినా.. వాటిని వాడటం మాత్రం వదలరు. కవర్ సంచులతో వీళ్లకు ఏ జన్మల బంధమోగానీ.. అవి లేకుండా ఏ పనీ కాదు. అదేమైనా బంగారమా? రేపటి భవిష్యత్‌కు అక్కెరకొచ్చే ఆస్తి పత్రమా.? అర్థమే కాదు. ఫ్రిజ్జులు ఓపెన్ చేసి చూస్తే వాటిలో సమాన్లకంటే ఎక్కువ కవర్లే కనిపిస్తాయి.

### ■ కవర్ల చాటున నష్టం

ప్లాస్టిక్ కవర్లు బయోడిగ్రేడబుల్ కాదు. అంటే ఇవి సహజంగా కుళ్లిపోవు. భూమిలో.. నీళ్లలో కలిసిపోయి కాలుష్యం చేస్తాయి. మనం రోడ్లమీద చూస్తుంటాం. పక్షులు.. ఆవులు.. బర్రెలు కవర్లను తింటుంటాయి. అవి అలా తినడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చి ఎక్కువకాలం బతకవు. కాలువలు.. డ్రైనేజీలల్లో చేరి నీళ్లకు అడ్డం తలుగుతాయి. కవర్లలో ఫుడ్ ప్యాక్ చేయడం వల్ల బిస్ఫెనాల్ వంటి రసాయనాలు ఆహారంలో కలిసి అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. కవర్లు వాడొద్దు.. వాటికి బదులుగా కాగితం.. బయోడిగ్రేడబుల్ పదార్థాలను వాడటం మంచిదని తెలుసుకుంటే మంచిది.

### ■ క్యాన్సర్ కారకం

ప్లాస్టిక్ కవరే కదా అని లైట్ తీసుకుంటాం. కానీ కవర్లలో ఉండే రసాయనాలు శరీరంలోకి చేరితే హార్మోన్ల అసమతుల్యమై పునరుత్పత్తి.. థైరాయిడ్.. ఊబకాయం వంటి సమస్యలను ప్రేరేపిస్తాయి. ప్లాస్టిక్‌లో ఉండే స్టైరీన్.. వినైల్ క్లోరైడ్ వంటి రసాయనాలు క్యాన్సర్‌ను కలిగిస్తాయి. దీర్ఘకాలికంగా ఈ రసాయనాల ప్రభావం ఉంటే రొమ్ము క్యాన్సర్.. కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదముంది. ప్లాస్టిక్ మైక్రో పార్టికల్స్ శరీరంలోకి చేరితే అవి పేగులకు వెళ్లి జీర్ణ సమస్యలు వస్తాయి. కవర్లలోని రసాయనాలు గర్భిణీ స్త్రీల ద్వారా పిండంలోకి చేరితే పిల్లల్లో అభివృద్ధి లోపాలు.. మెదడు పనితీరు సమస్యలు వస్తాయి.

### ■ కవర్ల నిషేధం

**ప్రపంచవ్యాప్తంగా 90కి పైగా దేశాలు ప్లాస్టిక్ కవర్లపై ఏదో ఒక రూపంలో ఆంక్షలు విధించాయి. కానీ పూర్తి నిషేధం అమలు చేసే దేశాల సంఖ్య చాలా తక్కువ. సాధారణంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు.. స్ట్రాలు.. ఇతర వస్తువులపై ఆంక్షలు అమలవుతున్నాయి. రువాండాలో 2008 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లపై పూర్తి నిషేధం ఉంది. కెన్యాలో 2017 నుంచి ప్లాస్టిక్ కవర్లపై నిషేధం ఉంది. దీన్ని ఉల్లంఘిస్తే జైలు శిక్షతో పాటు జరిమాన విధిస్తారు. బంగ్లాదేశ్‌లో 2002 నుంచి.. ఫ్రాన్స్‌లో 2016 నుంచి.. కెనడాలో 2022 నుంచి.. న్యూజీలాండ్‌లో 2019 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం ఉంది.**

### ■ ఇండియాలో..

- కేంద్ర ప్రభుత్వం 2022లో "ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్" కింద సింగిల్ యూజ ప్లాస్టిక్ నిషేధం విధించింది.
- 2022 జూలై నుంచి 19 రకాల సింగిల్ యూజ్ కవర్లపై నిషేధం అమలవుతోంది.
- మహారాష్ట్ర 2018లో సింగిల్ యూజ్ కవర్లు..డిస్పోజల్ కప్పులపై నిషేధం విధించింది.
- తమిళనాడు 2019 జనవరి 1 నుంచి సింగిల్ యూజ్ కవర్లు.. స్ట్రాలు.. థర్మకోల్ వస్తువులపై నిషేధం విధించింది.
- హిమాచల్‌ప్రదేశ్ 2011లో 50 మైక్రాన్ల కంటే తక్కువ మందమున్న కవర్లను నిషేధించింది.
- కర్ణాటక 2016లో.. ఢిల్లీ 2022లో.. సింగిల్ యూజ్ కవర్లను బ్యాన్ చేసింది. సిక్కిం 1998లోనే వీటిని నిషేధించింది.
- తెలంగాణ.. ఆంధ్రప్రదేశ్‌లో 2022 సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉంది.

### ■ ఐక్యరాజ్య సమితి నివేదిక

- యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్ ప్రకారం ప్రతి సంవత్సరం సుమారు 300 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి.
- వీటిలో కేవలం 9% మాత్రమే రీసైక్లింగ్ అవుతున్నాయి.
- ప్రతి సంవత్సరం 8-13 టన్నుల ప్లాస్టిక్ సముద్రంలో చేరుతుంది. 2050 నాటికి చేపలకంటే ఇదే ఎక్కువగా ఉంటుంది.
- బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ నినాదంతో ప్లాస్టిక్ కవర్లను అరికట్టేందుకు 2018లో ఒక ప్రచారం ప్రారంభమైంది.

### ■ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం..

2019లో ప్రపంచ ఆరోగ్య సంస్థ "మైక్రో ప్లాస్టిక్స్ ఇన్ డ్రింకింగ్ వాటర్"పై నివేదిక విడుదల చేసింది. తాగునీటిలో మైక్రో ప్లాస్టిక్స్ ఉన్నట్లు గుర్తించింది. ప్లాస్టిక్ కవర్లలో బీపీఏ.. ఫ్తాలేట్స్.. లీడ్ వంటి రసాయనాలు హార్మోన్ వ్యవస్థను దెబ్బతీస్తాయి. ప్లాస్టిక్ కవర్లను కాల్చడం వల్ల వచ్చే డయాక్సిన్స్ వల్ల శ్వాసకోశ వ్యాధులు.. క్యాన్సర్ వస్తాయి. మైక్రో ప్లాస్టిక్స్.. రసాయనాలపై కచ్చితమైన ముగింపు రాలేదు. వీటిపై పరిశోధన ఇంకా జరగాలి.

### ■ లెక్కలేం చెప్తున్నాయి.?

- సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు లెక్కల ప్రకారం.. ఇండియాలో సంవత్సరానికి 18-20 టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది.
- ఇది ప్రపంచ ప్లాస్టిక్ ఉత్పత్తిలో సుమారు 6-7% వాటాను కలిగి ఉంది.
- దేశంలో ఉత్పత్తి అయ్యే ప్లాస్టిక్‌లో దాదాపు 50-60% కవర్లు.. స్ట్రాలే.
- ఇది సుమారు 9-10 మిలియన్ టన్నులకు సమానం.
- ఒక వ్యక్తి సంవత్సరానికి సగటున 11-15 కిలోల ప్లాస్టిక్ వాడుతున్నాడు.
- ఇది అమెరికాలో 130 కిలోలు.. యూరప్‌లో 100 కిలోలుగా ఉంది.
- పట్టణ ప్రాంతాల్లో కవర్ల వాడకం గ్రామీణ ప్రాంతాల కంటే 3-4 రెట్లు ఎక్కువ.



## భర్త తీర్చలేని కోరికలను తీరుస్తున్న స్పా సెంటర్..

### పూర్తిగా సంతృప్తి చెందుతున్న మహిళలు

సాధారణంగా భార్యాభర్తలు ఒకరి అటెన్షన్ మరొకరు కోరుకుంటారు. భాగస్వామి నుంచి ప్రేమ, రొమాన్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తారు. కానీ కొందరి విషయాల్లో ఇలాంటివి జరగవు. అలాంటి వారికోసమే సింగపూర్‌లో ఓ స్పా స్పెషల్ ఆఫర్స్ ఇస్తోంది. ముఖ్యంగా భర్త దగ్గర పొందలేని సుఖాన్ని అందించేందుకు హామీ ఇస్తోంది. కేరింగ్‌తో కూడిన రొమాంటిక్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తోంది. లగ్జరీ ట్రీట్మెంట్స్, పీస్‌ఫుల్ అట్మాస్ఫియర్‌తోపాటు లైఫ్‌లో ఇంతకు ముందు చూడలేని రొమాంటిక్ అనుభవాలను స్త్రీలకు అందిస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అసలు అక్కడ ఏం జరుగుతుందో చూద్దాం. మేల్ కేర్ తక్కువగా ఉన్న మహిళలు ఈ స్పాకు వెళ్తే రెగ్యులర్ స్పా ట్రీట్మెంట్స్‌తోపాటు అక్కడ ఉండే మేల్ అటెండెంట్స్ వీరితో కూర్చుంటారు. బుజ్జగిస్తారు. చాలా స్వీట్‌గా మాట్లాడుతూ కంపెనీ ఇస్తారు. తినిపిస్తారు. కాళ్లు నొక్కడాలు.. ముట్టుకోవడాలతోపాటు వారికి నచ్చిన విధంగా ప్రవర్తిస్తూ.. రొమాంటిక్‌గా ఉంటారు. అంటే సెక్స్‌కు తక్కువ రొమాన్స్‌కు ఎక్కువ అనే విధంగా ప్రవర్తిస్తారు. ఇలాంటి విషయంలో డిప్రెషన్‌తో ఉండే మహిళలకు ఈ ప్లేస్ బెస్ట్ ఆప్షన్ అంటున్న నెటిజన్లు.. అటెన్షన్ పొందేందుకు మంచి ప్లేస్ అని చెప్తున్నారు.



## చేప నిజంగా మాంసాహారమా..

### లేక శాఖాహారమా.? నిపుణులు చెప్పేది వింటే షాక్ అవ్వాల్సిందే..!

మాంసం తినే చాలా మంది చేపలు శరీరానికి చాలా ప్రయోజనకరం, ఆరోగ్యకరంగా భావిస్తారు. పోషకాహార నిపుణులు కూడా ఇదే చెబుతున్నారు. కాబట్టి వాటిని ఎక్కువగా తినడానికి ఇష్టపడతారు. అదనంగా, ఇది కళ్ళకు కూడా మంచిదని వైద్యులు చెబుతున్నారు. చేపలలో 35-45 శాతం ప్రోటీన్ ఉంటుంది. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు కూడా అధికంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. ఇతర మాంసాలతో పోలిస్తే చేపలలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. అందువల్ల, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. చేపలు తినేవారి జుట్టు నల్లగా, మందంగా, వేగంగా పెరుగుతుంది. ఎందుకంటే ఇందులోని ఒమేగా-3 జుట్టులో తేమ నష్టాన్ని నివారిస్తుంది. అయితే, అసలు విషయం ఏంటంటే.. చేపలు శాఖాహారమా లేక మాంసాహారమా అనే సందేహం చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం చేపలు శాఖాహారమా లేక మాంసాహారమా అనే ప్రశ్న చాలా మందిలో తలెత్తుతుంది. చేపలు సముద్ర ఆహార వర్గంలోకి వస్తాయి. అయితే, సముద్ర ఆహారం అని పిలువబడే కొన్ని మొక్కలు, గడ్డి కూడా ఉన్నాయి. చేపలకు కళ్ళు, మెదడు, గుండె ఉంటాయని అందరికీ తెలుసు. ఇది ఒక జీవి కాబట్టి, వాటిని మాంసాహారులుగా పరిగణిస్తారు. అయితే, బెంగాల్‌లో చేపలను శాఖాహార ఆహారంగా పరిగణిస్తారు. మీరు శాఖాహారులు అయితే, చేపల నుండి తీసిన ఒమేగా-3 నూనె శాఖాహారమా లేదా మాంసాహారమా అని ఆలోచిస్తున్నారా..? అయితే, చేప నూనె కూడా మాంసాహారమే అంటున్నారు నిపుణులు. చేప నూనెను చేపల కణజాలాల నుండి తీస్తారు. కాబట్టి ఇది శాఖాహారులకు తగినది కాదు.

# నినాదం మార్కెట్ NINADAM MARKET


# ఆరేళ్ల గరిష్టస్థాయికి చేరిన రూ.500 నకిలీ నోట్లు



దేశంలో నకిలీ నోట్లు పెరుగుతున్నాయి. గతంలో దొంగ నోట్లను నివారించడానికే ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేసింది. కానీ మళ్లీ వాటి బెడద తప్పేలా కనిపించడంలేదు. తాజా ఆర్‌బీఐ గణాంకాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే బ్యాంకులు గుర్తించిన నకిలీ నోట్లు 37.35 శాతం పెరిగి 1,17,722కి చేరాయి. ఇది 2019-20 నుంచి ఆరేళ్లలోనే అత్యధికం. 2023-24లో ఇవి 85,711 నకిలీ నోట్లను బ్యాంకు గుర్తించాయి. ఇదే సమయంలో గత ఆర్థిక సంవత్సరం రూ.200 నోట్లలో కూడా నకిలీల సంఖ్య 13.9శాతం పెరిగాయి. సంఖ్యా పరంగా 32,600 నోట్లు నకిలీలు ఉన్నాయి. రూ. 100 నోట్లలో కూడా నకిలీలు 23 శాతం పెరిగి 51,069కి చేరుకున్నాయి. మరోవైపు రూ. 2,000 నోట్లలో నకిలీవి 86.5 శాతం తగ్గి 3,508కి పరిమితమయ్యాయి. ఇది ఐదేళ్ల క్రితం ఉన్న 26,035 కంటే గణనీయంగా తగ్గాయి. ఆర్‌బీఐ ఇటీవల రూ. 2000 నోట్లను ఉపసంహరించుకోవడం వల్ల నకిలీ నోట్లు భారీగా క్షీణించాయి. 2023, మే 19న ఆర్‌బీఐ పెద్ద నోట్లను ఉపసంహరించుకునే నాటికి దేశంలో రూ. 3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చెలామణిలో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి ఇవి రూ. 6,266 కోట్లకు తగ్గాయి. ఇటీవల 98.24 శాతం రూ. 2,000 నోట్లు తిరిగొచ్చాయని ఆర్‌బీఐ అధికారిక ప్రకటనలో తెలిపింది. దీనివల్లే ఈ నోట్లలో నకిలీల సంఖ్యలో క్షీణించాయి. 2024, నవంబర్ లోక్‌సభ సమావేశంలో కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరీ మాట్లాడుతూ.. మహాత్మ గాంధీ కొత్త సిరీస్ నకిలీ రూ. 500 నోట్ల సంఖ్య 85,711కు పెరిగాయని, ఇవి 2018-19లో ఉన్న 21,865 నుంచి గణనీయంగా పెరిగాయని చెప్పారు. 2024-25లో రూ. 500 నోట్లలో నకిలీల సంఖ్య పెరిగినప్పటికీ, మొత్తం దొంగ నోట్ల సంఖ్యలో తగ్గుదల నమోదైందని ఆర్‌బీఐ పేర్కొంది.

## ఫొటోగ్రాఫర్ అవసరం లేదిక..

### ఏఐ కెమెరామెన్ యాప్ వచ్చేసింది!



మనలో చాలా మందికి ఫొటోలు దిగటం అంటే చాలా ఇష్టం ఉంటుంది. కానీ ఆ సరైన ఫ్రేమింగ్, లైటింగ్, పోజింగ్ కోసం ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్‌ను తీసుకోవాలంటే ఖర్చు కూడా చాలా అవుతుంది. అయితే, కపై చింతించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే.. AI Cameraman అనే అద్భుతమైన యాప్ వచ్చేసింది. ఈ యాప్ ద్వారా ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ లాంటి సూచనలతో ఎప్పుడైనా, ఎలాగైనా ఫొటోలు తీసుకోవచ్చు. ప్రస్తుతం ఈ యాప్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. ఈ యాప్ ఫేస్ రికగ్నిషన్, బాడీ మోవ్‌మెంట్ అనలిసిస్, లైట్ డిటెక్షన్ వంటి అత్యాధునిక టెక్నాలజీలను ఉపయోగిస్తుంది. కెమెరా ఫీడ్‌ని రియల్ టైమ్‌లో అర్థం చేసుకుంటుంది. ఫలితంగా కెమెరా ముందు ఉన్న వ్యక్తులు లేదా ఆబ్జెక్టులను గుర్తించి, వాటిని క్రమంగా ఫ్రేమ్‌లో సరైన స్థానంలో ఉండేలా ఆటోమేటిక్‌గా సర్దుబాటు చేస్తుంది. అలాగే, ఫోటోలో సబ్జెక్ట్ ఎలా ఉండాలి, ఏ యాంగిల్‌లో ఉండాలి, ఫ్రేమ్ మధ్యలో ఎలా ఉండాలి వంటి సూచనలు ఇస్తుంది.

## ఆ ఎఫ్‌డీ పథకాల్లో వడ్డీ ఎంతో స్పెషల్...

**స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ అనేది వాస్తవానికి పరిమిత కాలానికి ప్రారంభించబడిన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం. దీని కాలపరిమితి కూడా ప్రత్యేకంగా ఉంటుంది. 444 రోజులు, 400 రోజులు లేదా 300 రోజుల వ్యవధితో ఈ పథకాలను బ్యాంకులు అందిస్తాయి. సాధారణంగా బ్యాంకులు అందించే ఎఫ్‌డీ వడ్డీ రేట్ల కంటే ఈ స్కీమ్స్‌లో వడ్డీ రేట్లు అధికంగా ఉంటాయి. ఈ స్కీమ్ పరిమిత కాలానికి అందుబాటులో ఉంటుంది. కాబట్టి త్వరిత నిర్ణయం తీసుకోవడం ద్వారా పెట్టుబడి పెట్టడానికి ఒక అవకాశమని నిపుణులు చెబుతున్నాయి. అలాగే తక్కువ రిస్క్ పెట్టుబడి ఎంపికగా స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్స్ ఉంటాయి. సీనియర్ సిటిజన్లు, సూపర్ సీనియర్ సిటిజన్లు అదనపు వడ్డీ రేటు ప్రయోజనాన్ని పొందవచ్చు. స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ అందించే బ్యాంకుల గురించి ఓ సారి తెలుసుకుందాం.**

### ది బెస్ట్ బ్యాంకులు ఇవే..!

**ఎస్‌బీఐ..**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన అమృత్ వృష్టి యోజన కింద 444 రోజుల వ్యవధితో స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్‌ను అందుబాటులో ఉంది. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 6.85 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.35 శాతం వడ్డీ ఇస్తున్నారు. అలాగే సూపర్ సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.45 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ నూతన వడ్డీ రేట్లు మే 16, 2025 నుండి అమల్లోకి వచ్చాయి.

**కెనరా బ్యాంక్...**

కెనరా బ్యాంక్ రూ.3 కోట్ల కంటే తక్కువ మొత్తాలకు 444 రోజుల ఎఫ్‌డీ స్కీమ్ అందుబాటులో ఉంచింది. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.75 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ రేట్లు ఏప్రిల్ 10, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి.

**బ్యాంక్ ఆఫ్ బరోడా...**

బ్యాంక్ ఆఫ్ బరోడా స్క్వేర్ డ్రైవ్ డిపాజిట్ పథకం కింద 444 రోజుల ఎఫ్‌డీ స్కీమ్ అందుబాటులో ఉంచింది. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 7.10 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.60 శాతం వడ్డీ రేట్లను అందిస్తున్నారు. సూపర్ సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.70 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ సవరించిన రేట్లు మే 5, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి.

**ఇండియన్ బ్యాంక్...**

ఇండియన్ బ్యాంక్‌నకు సంబంధించిన ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్ ఐఎన్‌డీ సెక్యూర్ 444 రోజులకు అందుబాటులో ఉంచారు. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 7.15 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.65 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.90 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ పథకం 2025 సెప్టెంబర్ 30 వరకు ఖాతాదారులకు అందుబాటులో ఉండనుంది.

## మూడు రెట్లు పెరిగిన బ్యాంకు మోసాలు




ఈ ఏడాది మార్చితో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు మోసాలు గణనీయంగా తగ్గాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) తాజా నివేదికలో తెలిపింది. అయితే, మోసాలకు సంబంధించీ నగదు విలువ మాత్రం 3 రెట్లు పెరిగినట్టు పేర్కొంది. జరిగిన మోసాల్లో చాలా కేసులు డిజిటల్ చెల్లింపుల విధానంలో జరిగాయని ఆర్‌బీఐ గురువారం ప్రకటనలో తెలిపింది. వాటిలో ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనే ఎక్కువ కేసులు నమోదయ్యాయని, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఎక్కువ విలువైన మోసాలు జరిగినట్టు వెల్లడించింది. గత మూడేళ్ల గణాంకాలను చూసిన కూడా సంఖ్యా ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఎక్కువ నమోదవగా, విలువ పరంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోనే అత్యధికం జరిగాయి. విలువ పరంగా మొత్తం మోసాల్లో 71 శాతం వాటా ప్రభుత్వ రంగ బ్యాంకులదే. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం, 2024-25లో మొత్తం 23,953 బ్యాంకు మోసాలు జరగ్గా, ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరం కంటే 34 శాతం తగ్గింది. ఈ బ్యాంకు మోసాల విలువ రూ. 36,014 కోట్లతో మూడు రెట్లు పెరిగింది.

**లోన్ మోసాలే అత్యధికం**

అన్ని బ్యాంకు మోసాల్లో కేవలం లోన్‌కు సంబంధించిన మోసాలు 230 శాతం పెరిగి రూ.33,148 కోట్లకు చేరుకున్నాయి. లోన్ మోసాల కేసుల సంఖ్య కూడా దాదాపు రెట్టింపు పెరుగుదలతో 7,950కి చేరుకున్నాయి. కార్డ్, ఇంటర్నెట్ మోసాలు విలువ పరంగా 63 శాతం తగ్గి రూ.520 కోట్లుగా ఉన్నాయి. అయితే సంఖ్యా పరంగా సగానికి పైగా తగ్గి 13,516కి చేరుకున్నాయి.

# వైద్యం వికటించి వ్యక్తి మృతి

**-ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో ఘటన**





**చేవెళ్ల మే 29(నినాదం న్యూస్):-**
వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం, చేవెళ్ల మండల పరిధిలో గల కేసారం గ్రామానికి చెందిన కళ్లెంల నర్సింలు రాములు వయస్సు 50 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం.గత ఆరు నెలల నుంచి బొడ్డు పైన కంతి రావడంతో బాధపడుతున్నాడని దాంతో పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ నర్సింగ్ హోమ్ లో చూయించగా తేదీ 28.5.2025 నాడు అక్కడి డాక్టర్ విజయ్ ఆపరేషన్ చేయుటకు గాను మధ్యాహ్నం ఒకటి గంటలకి అడ్మిట్ చేసుకొని సాయంత్రం నాలుగు గంటలకి ఆపరేషన్ థియేటర్లోకి తీసుకెళ్లి గంటసేపు ఆపరేషన్ చేసి తీసుకోవచ్చారని ఆ తర్వాత తేదీ 29 .5 .2025 నాడు ఉదయం 11 గంటలకి తన తండ్రికి నోరు మాట్లాడడం ఎందుకు రావడం లేదని, పేషెంట్ కుమారుడు కళ్లెంల శ్రీకాంత్ డాక్టర్ని అడగగా డాక్టర్ మౌత్ వాష్ చేయించమని తెలిపగా, డాక్టర్ సెలైన్ ఎక్కించగా తన తండ్రి కి గ్లూకోజ్ ఎక్కడం లేదని డాక్టర్ కు పిర్యాదు చేయగా, అతను నిర్లక్ష్యంగా గ్లూకోజ్ బాటిల్ సరిగ్గా లేదని తెలిపాడని, కుమారుడు కళ్లెంల శ్రీకాంత్ ఈ హాస్పిటల్ లో వైద్యం సరిగ్గా జరగట్లేదని నిర్రక్షపు వైద్యం చేస్తున్నారని గమనించి చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ కి తీసుకెళ్లగా అప్పటికే తన తండ్రి చనిపోయిడని, డాక్టర్ లిపినారని,తెలిపారు.డాక్టర్ విజయ్ నిర్రక్షపు వైద్యం వల్లె తన తండ్రి చనిపోయాడని, తన తండ్రి మరణానికి కారణమైన డాక్టర్ విజయ్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా చేవెళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కుమారుడు కళ్యెంల శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు పోలీసు లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# బస్సు సౌకర్యాలపై డైల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**-జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కే ఆంజనేయులు.**



**కుత్బుల్లాపూర్ నినాదం న్యూస్ :** నియోజకవర్గం జీడిమెట్ల ఆర్ టి సి డిపో పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం నడుపుతున్న బస్సుల నిర్వహణపై ప్రయాణికులకు ఏవైనా అసౌకర్యాలు జరుగుతున్న, సమస్యలు ఉన్న డైల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు డైల్ యువర్ డిఎం కార్యక్రమం ఉంటుందని సెల్ నెంబర్ 9959 22 6150 నెంబర్ కు ఫోన్ చేసి బస్సుల సమస్యలను డిఎం దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించి ఆర్టీసీ బస్సుల సేవలను ప్రజలకు, ప్రయాణికులకు మరింత చేరువ అయ్యేలా చర్యలు తీసుకుంటామని మేనేజర్ ఆంజనేయులు వివరించారు. ఈ అవకాశమును స్థానిక ప్రజలు, ప్రయాణికులు వాస్తవమైనటువంటి పరిస్థితులను, సమస్యలను తెలిపి ఆర్టీసీ సమస్త మనుగడకు సహకరించాలని కోరారు. ఆర్టీసీ సంస్థ ప్రజలకు మరింత చేరువ కావడానికి మీ సలహాలు సూచనలను మా దృష్టికి తీసుకువస్తే పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రకటన ద్వారా తెలిపారు.

# భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి

**-పరిహారం చెల్లించి రోడ్డు వెడల్పు చేపట్టాలి**

**-చట్టాన్ని అతిక్రమిస్తున్న జిల్లా అధికారులు**

**-బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్**

**వనపర్తి ప్రతినిధి, మే 29(నినాదం న్యూస్) :**



వనపర్తి జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో చేపడుతున్న రోడ్డు వెడల్పు పనులలో నివాసం ఉంటున్న ఇండ్లు, విలువైన ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించి పనులు ప్రారంభించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ డిమాండ్ చేశారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులు అస్తవ్యస్తంగా, దౌర్జన్యంగా బెదిరిస్తూ ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా బాధితులకు పునరావసం కల్పించకుండా రోడ్డు వెడల్పు చేశారని ఆయన ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన చట్టాలు ఉన్నప్పటికీ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చట్టాలు చుట్టాలుగా మారుతున్నాయని, ప్రభుత్వాలకు జిల్లా అధికార యంత్రాంగం కూడా వత్తాసు పలుకుతూ చట్టాలను నిర్వీర్యం చేస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. జిల్లా కేంద్రంలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని, అందువల్లనే పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వనపర్తిలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనుల మాదిరిగానే పెబ్బేరు మండల కేంద్రంలో కూడా రోడ్డు వెడల్పు పనులు చేపట్టడానికి జిల్లా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. పెబ్బేరు మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు బాధితులకు ముందుగా పరిహారం చెల్లించి రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 200 ప్రకారం రోడ్డు వెడల్పులో నష్టపోయిన బాధితులకు పరిహారం ఇవ్వాలని భూసేకరణ చట్టం 2013 ప్రకారం పరిహారం ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయని ఆయన అన్నారు. సరియైన పరిహారం చెల్లించకుండా పౌరుల నుండి భూమిని సేకరించే అధికారం ప్రభుత్వాలకు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఆస్తి హక్కు ఇప్పటికీ రాజ్యాంగపరమైన హక్కుగా గుర్తించిందని, పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వాలు భూసేకరణ చెల్లదంటూ రోడ్డు వెడల్పు కోసం సేకరించవలసిన భూమికి గాను పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. భూ సేకరణ చట్టం ఎల్ ఏ ఆర్ ఆర్ 2013 ప్రకారం భారతదేశంలో ఈ చట్టం అమలయిందని, భూ యజమానుల హక్కులను రక్షించడం వారి ఆస్తి, భూమి వంటి విలువైన ఆస్తులకు న్యాయమైన పరిహారం పొందేలా చూడాలనే లక్ష్యంతో ఈ చట్టం రూపొందించారని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం భూసేకరణ ప్రక్రియ నియంత్రించడానికి భారత పార్లమెంటు భూ సేకరణ చట్టాన్ని రూపొందించిందని అన్నారు. భూముల కొల్పోతున్న యజమానులకు స్థలాలు, ఇండ్లు ఇతర ఆస్తులు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారంతో పాటు ఇతర ప్రాంతాలలో పురాణవాసం కల్పించాలని ఆదేశాలు స్పష్టంగా ఉన్నప్పటికీ రోడ్డు వెడల్పు పనులలో నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం ఇవ్వకుండా ఎలాంటి పునరావాసం కల్పించకుండా మొక్కుబడిగా గత ప్రభుత్వం నష్టపోయిన బాధితులను నరకం చూపిందని అన్నారు. బాధితులకు భరోసా ఇవ్వవలసిన ప్రభుత్వాలు బాధ్యతను విస్మరించి బెదిరిస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా వనపర్తి జిల్లా కేంద్రంలో, పెబ్బేరు మండల కేంద్రంలో చేస్తున్న రోడ్డు వెడల్పు కంటే ముందే పరిహారం చెల్లించాలని, గతంలో వనపర్తిలో నష్టపోయిన రోడ్డు వెడల్పు బాధితులను అన్ని రకాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చట్టాలను అమలు చేయాలని ఆయన సూచించారు

# మండల అధ్యక్ష పదవి పార్టీ కోసం కష్టపడ్డవారికి ఇవ్వాలి



**భీమదేవరపల్లి మే 29 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కార్యక్రమాలు చేసి పార్టీ నడిపిన నాయకులకే మండల అధ్యక్ష పదవి కేటాయించాలని కాంగ్రెస్సినియర్ నాయకులు గట్టు ప్రభాకర్ అన్నారు. గురువారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మండల, గ్రామ శాఖ అధ్యక్షపదవులు పార్టీ తరుపున ప్రజల్లో ఉండి పోరాటాలు చేసిన వారికి ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో జడ్పిటిసి, ఎంపిటిసిలకు పోటీ చేసి ఓడిపోయినపార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించాలన్నారు. కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఊనకోయిన ప్రకాష్ గతంలో మండల పార్టీ అధ్యక్షులుగా ప్రజలతో మమేకమైమంచి పేరు సాధించారని అన్నారు. పార్టీ తరువున జడ్పిటిసి స్థానానికి పోటీ చేసి అప్పటి టిఆర్ఎస్ అధికారంలో ఉండటంతో ఓడిపోయిన పార్టీని ముందుకువడిపారని అన్నారు. యువత, యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ మండల శాఖను మరింత బలోపేతం చేసేందుకు ప్రకాష్ మద్దతుగా నిలుస్తారని అన్నారు.పార్టీ మండల, గ్రామశాఖ అధ్యక్ష పదవుల కోసం స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి కట్టబెట్టాలని విజ్ఞప్తిచేసారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**-ఎలిగేడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**





**సుల్తానాబాద్, మే 29 (నినాదం న్యూస్):**
అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇల్లు నిర్మించి ఇవ్వడమేతమ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం పెద్దపల్లి జిల్లా ఎలిగేడుమండలం సుల్తాన్ పూర్, బురామియా పెట్, నర్సాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ, వాటి నిర్మాణాల కు ముగ్గులు పోసి,శంకుస్థాపన స్థానిక నాయకుల తో కలిసి చేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పే దింటి ఇంటి కలలను సాకారం చేసేందుకే ఇందిర మ్మ గృహ నిర్మాణాలు లాంటి బృహత్తర కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వానికి లబ్దిదారుల దీవెనలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయని అన్నారు. పేదవాడి కళ్లలో చిరునవ్వు చూడాలన్న మంచి మనసుతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కా స్త ఇబ్బందులు ఎదురైనా గాని, ఇచ్చిన ప్రతీ హా మీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారని అ న్నారు.ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపిటిసి లు, అధికారులు, లబ్ధిదారులు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలను నియంత్రించడంలో అధికారులు విఫలం



**మంథని మే 29 (నినాదం న్యూస్):**
మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో నిన్న రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇసుక లారీ ప్రమాదానికి గురైందనీ గురువారం సిపిఎం ప్రజా సంఘాల నాయకులు ప్రమాద సంఘటన స్థలం వద్ద గ్రామస్తులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ అడవి సోమనపల్లి క్వారీకి వెళ్లే ఇసుక లారీ దారితప్పి ఖమ్మం పల్లి ఇసుక క్వారీకి వెళ్లడం జరిగిందని అక్కడ ఇసుక లోడ్ చేయకపోవడంతో తిరుగు ప్రయాణంలో డ్రైవర్ మద్యం మత్తులో ఉండి అధిక స్పీడుతో వెళ్లడం వల్ల విద్యుత్ స్తంభానికి తాకడం వల్ల ప్రమాదం జరిగిందని అన్నారు. రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో జరిగిందని ఆ సమయంలో జన సంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని లేకపోతే పెద్ద మొత్తంలో ప్రాణ నష్టం జరిగేదని అన్నారు. రాత్రి సమయంలో ఇసుక లారీలు నడపరాదని నిబంధనలు ఉన్నప్పటికీ మంథని నియోజకవర్గంలో రాత్రి సమయంలో విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతుందని అన్నారు. డ్రైవర్లు మద్యం సేవించి అధిక లోడుతో అధిక వేగంతో నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఇసుక లారీలను నియంత్రించడంలో సంబంధిత అధికారులు విఫలం చెందారని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గం లో విచ్చలవిడిగా ఇసుక మాఫియా కొనసాగుతుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ తో పాటు గ్రామస్తులు అడ్డూరి రాజయ్య, అడ్డూరి సంపత్, ముత్యాల దుర్గయ్య, రాజేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్న దానం మిన్న



**సుల్తానాబాద్, మే 29(నినాదం న్యూస్):**
అన్ని దానాల కన్నా అన్న దానం మిన్న అని పెద్ద పల్లి ట్రాఫిక్ ఏఎస్ఐ గోలి రవికుమార్ అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో కీర్తి శేషులు గోలి లక్ష్మీనారాయణ 20 వ వర్ధంతి సంద ర్భంగా వారి సతీమణి గోలి తారమ్మ కుమారుడు గోలి రవికుమార్ వారి కుటుంబ సభ్యులు అన్న దానం చేశారు.ఈ సందర్భంగా గోలి రవి కుమార్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చా లా గొప్పదని ప్రతి ఒక్కరూ తమకు తోచినంత గా ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయాలని మా నాన్న వర్ధంతి సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ ద్వారా ఈ అన్నదానం చేయడం నా అదృష్టం అని ఈ సందర్భంగా అన్నారు.యువసంకల్ప ఫౌం డేషన్ ద్వారా నిరుపేదలకు చేస్తున్నసేవలు అభి నందనీయం అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థా పక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్, తుమ్మ వెం కటేశం, తుమ్మ అరుణ, రమేష్, సెంటర్ ఇన్చార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులు తీసుకువస్తా.. అభివృద్ధి చేస్తా



**మంచిర్యాల ప్రతినిధి, మే 29(నినాదం న్యూస్):** ఎమ్మెల్యే, ఎంపీ కలిసి ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తీసుకవస్తే మంచిర్యాల అభివృద్ధికి నిధులు తీసుకు వచ్చే బాధ్యత మాదే అని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మాట్లాడా రు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ కలిసి ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తీసుకవస్తే మంచిర్యాల అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే బాధ్యత మాది రఘునాథ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రాష్ట్రానికి రావాలంటే దానికి ఒక్క ప్రక్రియ ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క ప్రాజెక్ట్ కు సంబంధించి పూర్తి డీపీఆర్ తయారు చేసి సంబధిత కేంద్ర మంత్రిత్వశాఖకు పంపిస్తే కేంద్ర ప్రభుత్వం దానిని పరిశీలించిన నిధులు మంజూరు చేస్తుంది అని తెలిపారు. కానీ ఈ విషయం పై మన ఎమ్మెల్యే ఈ మాత్రం జ్ఞానం లేదని విమర్శించారు. మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని కేంద్ర ప్రభుత్వం నుండి కూడా నిధులు తీసువచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి డీపీఆర్ పంపాక ఎమ్మెల్యే మరియు ఎంపీ కలిసి వస్తే కేంద్ర మంత్రుల అపాయింట్మెంట్ తీసుకొని ఆ ప్రాజెక్టు యొక్క ఆవశ్యకత వారికి వివరించి నిధులు తీసుకువచ్చే బాధ్యత మాది అని రఘునాథ్ గారు తెలిపారు. ఒక్క గోదావరి పై బ్రిడ్జి ఏ కాదు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాక జాతీయ రహదారులకు లేదా ఇతర రాష్ట్ర రహదారులకు అనుసంధానం కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు తెచ్చే బాధ్యత కూడా మాదే అని అన్నారు. ఒక్క బ్రిడ్జి మాత్రమే కాదు అని ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ మరియు ఇతర ఏ అభివృద్ధి పనులకు కేంద్ర నిధులు తీసుకరావడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అదే విధంగా స్మార్ట్ సిటీ కింద స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా మంచిర్యాలలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం కోసం కూడా కేంద్ర నిధులు కేటాయిస్తుంది అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రావాలంటే రాష్ట్ర నుండి డీపీఆర్ పంపి ఎంపీ ఎమ్మెల్యే కలిసి రావాలని కోరారు. ఎమ్మెల్యే గారు వ్యక్తిగత విమర్శలు మానుకొని అభివృద్ధి కోసం పాటు పడాలని హితవు పలికారు. మంచిర్యాల అభివృద్ధికి తాము కూడా పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు గారు తమ కుటుంబంలో ఎవరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించారో నిరూపించాలని సవాల్ విసిరారు. మంచిర్యాల - అంతర్గాం బ్రిడ్జి ఇప్పటి వరకు నిర్మించక పోవడానికి ప్రధాన కారకులు దివాకర్ రావు గారే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దపల్లి పురు షోత్తం, దుర్గం అశోక్, రవీందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం లే-అవుట్లకు అనుమతి ఇవ్వాలి



**మంచిర్యాల ప్రతినిధి, మే 29(నినాదం న్యూస్):**
జిల్లాలో భూముల లే-అవుట్ల కొరకు అందిన దరఖాస్తుల సంబంధిత భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనలకు లోబడి అనుమతించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో లే-అవుట్ కొరకు అందిన దరఖాస్తు సంబంధిత భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల అభివృద్ధి, ఇండ్ల నిర్మాణం, వెంచర్ల ఏర్పాటులో భాగంగా లే-అవుట్ కొరకు అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నియమ, నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయాలని తెలిపారు. లే-అవుట్ దరఖాస్తు సంబంధిత భూమి నిషేధిత జాబితా, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఉన్నది.. లేనిది.. నిర్ధారించుకోవాలని, లే-అవుట్ సమీపంలో చెరువులు, వాగులు ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ భూములు రక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని, ఆక్రమిత ప్రభుత్వ భూములను చట్టం ప్రకారం చర్యలు తీసుకొని స్వాధీనపర్చుకోవాలని తెలిపారు.

# బిఆర్ఎస్‌లో దయ్యాలను పెంచి పోషించిన కెసిఆర్

**కామారెడ్డి :** ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. కేసీఆర్ దేవుడు.. కానీ ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్న కవిత కామెంట్స్కు ఆయన రియాక్ట్ అయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని.. ఆయన కూతురు కవిత చెప్పిన దాంట్లో అబద్ధం ఏమి లేదు. బీఆర్ఎస్లో ఆ దెయ్యాలను పెంచి పోషించింది స్వయంగా కేసీఆరేనని జూపల్లి హాట్ కామెంట్స్ చేశారు. గురువారం కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. గత పదేళ్లు తెలంగాణను పాలించిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ సర్కార్ చేసిన అప్పులకు ప్రతి నెల మా ప్రభుత్వం వడ్డీ కడుతోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ ఆగం చేసిన.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మా ప్రభుత్వం పథకాలను ఆపకుండా నిరంతరంగా అమలు చేస్తోందన్నారు.

# నేడు ఇందిరమ్మ ఇండ్లకు మంజూరీ పత్రాలు అందజేత




**భీమదేవరపల్లి మే 29 (నినాదం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించనున్నట్లు ఎంపిడిఒ వీరేశం తెలిపారు. మండలంలోని 24 గ్రామ పంచాయితీలకు 338 ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసిడింగ్లు సిద్ధంచేసినట్లు పేర్కొన్నారు. నేడు మధ్యాహ్నం ముల్కనూర్లోని శ్రీగార్డెన్స్లో ప్రోసిడింగ్స్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందిస్తారన్నారు. ఇప్పటికే భీమదేవరపల్లి మండల కేంద్రం పైలెట్ గ్రామంగా ఎంపిక చేయగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మిగిలిన గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులను ఎంపిక చేసామని నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా మంజూరీ వత్రాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎ

# గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణిని విధుల నుండి తొలగించాలి

**-మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు రేనుకుంట్ల కుమార్**



**జమ్మికుంట, మే 29 ( నినాదం న్యూస్):**
తెలంగాణ గురుకుల సొసైటీ సెక్రటరీ అలుగు వర్షిని ని విధుల నుండి తొలగించాలని మాదే హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల కుమార్ డిమాండ్ చేశారు.. జ మ్మి కుం ట పట్టణంలో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గురుకుల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి ఓ సమావేశంలో మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులు టాయిలెట్లు శుభ్రం చేస్తే తప్పేంటి అని వారి రూమ్ లు వారే క్లిన్ చేసుకోవాలని, బట్టలు వారే ఉత్కోవాలి ఎవరు వచ్చి చేసేవారు లేరని ఎవరిది వారే పనులు చేసుకోవాలని అనడంపై మండిపడ్డారు.. వారేమైన పై కులం నుండి వచ్చారా అని విద్యార్థుల పట్ల అవమాన కరంగా మాట్లాడిన గురుకులాల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి ని విధుల నుండి తొలగించాలని అన్నారు. ఎస్సీ గురుకుల పాఠశాలలు ఉన్నాయి కాబట్టే సెక్రటరీగా అధికారంలో ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని విద్యార్థులకు సరైన సదుపాయాలని కల్పించాల్సిన బాధ్యతయుతమైన అధికారంలో ఉండి విద్యార్థులపై చిన్న చూపు చూడడంపై ఆంతర్యం ఏంటో తెలుపాలని అన్నారు.. ఒక్కొక్క విద్యార్థిపై లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వాలు గురుకుల పాఠశాలలను నిర్వహిస్తుంటే వచ్చిన డబ్బులను ఏం చేస్తున్నారని విద్యార్థులు కావలసిన సదుపాయాలను కల్పించకుండా నిధుల దుర్వినియోగం చేసే అధికారులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి విద్యార్థులను ఎవరి పనులు వాళ్ళు చేసుకోవాలని అనడంపై ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు.. ఎస్సీ గురుకుల పాఠశాలలకు సెక్రటరీగా ఎస్సీ అభ్యర్థిని అధికారిగా నియమించాలని మాదిగ హక్కుల దండోరా సభ్యులు డిమాండ్ చేశారు.. ఇకనైనా గురుకుల పాఠశాలలో విధులు నిర్వహించే అధికారులు ప్రభుత్వం వెచ్చించే లక్షల రూపాయలకు తగ్గట్టుగా సదుపాయాలను విద్యార్థులకు ఏర్పాటు చేయాలని, అంతేతప్ప వచ్చిన నిధులను స్వాహా చేస్తూ విద్యార్థులు కనీస సౌకర్యాలు లేకుండా చేసే అధికారులపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు..

# న్యూరాలజికల్ సమస్య భరించలేక వ్యక్తి ఆత్మహత్య



**జమ్మికుంట, మే 29 (నినాదం న్యూస్):**
న్యూరాలజికల్ సమస్యతో బాధపడుతూ ఓ వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకునే ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరీంనగర్ జిల్లాలో చోటుచేసుకుంది. వీణవంక మండల కేంద్రానికి చెందిన టేకు రామచందర్(40) అనే వ్యక్తి గత కొంత కాలంగా న్యూరాలజికల్ సమస్యతో బాధపడుతూ రోజు మందులు వాడే వాడు. ఆరోగ్య సమస్య రోజురోజుకు ఎక్కువ కావడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై ఇంట్లో ఫ్యాన్ కోడి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును భారతీయ నాగరికత సురక్ష సంహిత సెక్షన్ ప్రకారం నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

# గౌతమ్‌నగర్ డివిజన్ అభివృద్ధిలో ఆదర్శం

**భయానకం పరిస్థితులు.. ఇప్పుడు ఇక్కడి కాలనీలకు మంచి డిమాండ్.!**



**మేడ్చల్ మల్కాజిగిరి, మే 29 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ కు ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. డివిజన్ పరిధి కాలనీలు దాదాపు మల్కాజిగిరి రైల్వే లైన్ కు వెస్ట్ భాగంలో ఉన్నాయి. సికింద్రాబాద్ తో కలిసిపోయినట్లుగా ఉండటం మూలంగా రైల్వే ఉద్యోగులకు నివాస కేంద్రంగా మారింది. ఇక్కడి కాలనీల్లో దాదాపు రైల్వే ఉద్యోగుల నివాసాలే ఎక్కువగా ఉంటాయి. వెస్ట్ మల్కాజిగిరి కాలనీలు మహేంద్రాహిల్స్ కొండ కింద భాగంలో ఉండటం కారణంగా వర్షం పడితే దశాబ్దాలుగా ముంపు సమస్యను ఎదుర్కొంటూ అవస్థలు పడుతున్న పరిస్థితులు ఉండేవి.. మహేంద్రాహిల్స్ కొండ పై నగ భాగం మల్కాజిగిరి మండల పరిధి గౌతమ్ నగర్ డివిజన్ లో ఉండి కొండను ఆనుకుని పేదల బస్తీలు వెలిశాయి. ఇందిరా నెహ్రూ నగర్, జేఎల్ఎస్ఎన్ నగర్, హిల్ టాప్ కాలనీ, రామాంజనేయ నగర్ తదితర బస్తీలతో నగరంలోనే అతిపెద్ద స్లమ్ గా పేరున్నది. తెలంగాణ రాష్ట్రం అవిర్భావం వరకు కూడ ఇక్కడి పరిస్థితులు భయానకం.. రోడ్లు, డ్రైనేజీ, కనీసం మంచి నీళ్ల కూడ లేని పరిస్థితుల్లో ట్యాంకర్ల మీద ఆధారపడి అవస్థలు ప్రజలు ఎదుర్కొన్నారు. రాష్ట్ర అవిర్భావం తరువాత మౌలిక సౌకర్యాలు దశల వారీగా మెరుగు పడ్డాయి.

**ముంపు సమస్య దాదాపు తీరినట్లే.!**

వర్షం పడితే మహేంద్రాహిల్స్ కొండపై నుండి వచ్చే వరద నీటితో మల్లికార్జున నగర్, జ్యోతి నగర్, మిర్జాల్ గూడ ప్రాంతం మొత్తం ముంపుకు గురయ్యేది ఇప్పుడు ఆ సమస్య దాదాపు పరిష్కారం జరిగిందని కాలనీల ప్రజలు చెబుతున్నారు.అన్ని కాలనీలకు సీసీ రోడ్లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ప్రధాన రహదారుల పునరుద్ధరణ జరిగి అందమైన కాలనీలుగా మారాయని ఒకప్పుడు మప్పై వేలకు గజం స్థలం ఉన్న కాలనీలు ఇప్పుడు 70, 80 వేలకు గజం ధర ఉన్నది.. మల్కాజిగిరి దాదాపు రైల్వే గేట్ల దిగ్బంధనంలో ఉంటది. గేట్లకు అవతలి భాగంగా వెస్ట్ మల్కాజిగిరి గౌతమ్ నగర్ డివిజన్ కాలనీలు ఉండటం కారణంగా సిటీకి వెళ్లేవారికి అనుకూలంగా ఉంది. దీంతో ఇక్కడి కాలని, బస్తీలకు ఎక్కువ డిమాండ్ ఏర్పడింది.

**మల్కాజిగిరి రాజకీయాలు ప్రభావితం**

– రాము యాదవ్ (బీఆర్ఎస్) మల్కాజిగిరి సీనియర్ నాయకులు గౌతమ్ నగర్ డివిజన్ సర్కిల్ పరిధిలో అతి పెద్ద డివిజన్, ఓటర్లతో పాటు జనాభా ఎక్కువ ఉంటది. మల్కాజిగిరి రాజకీయాలను ప్రభావితం చేస్తూ సమస్యలను పట్టించుకొని అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్న నాయకులు కార్యకర్తలకు కొదవలేదు. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది త్యాగాలు చేసిన ఉద్యమ కార్యకర్తలకు గౌతమ్ నగర్ డివిజన్ పుట్టినిల్లు.. అదే స్ఫూర్తితో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో సమస్యలు పరిష్కరిస్తున్నాం.

**డివిజన్ సమగ్ర అభివృద్ధే లక్ష్యం**

**– కార్పొరేటర్ సునీత రాము యాదవ్**

దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురై అవిర్భావంతో ఉన్న సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరిష్కరించుకున్నాం. డివిజన్ కార్పొరేటర్ గా తన నాలుగు ఏండ్ల కాలంలో సుమారు 75 కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేశాను.. తమ నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డి శాసన సభ్యుడుగా ఎన్నికైన తరువాత సుమారు 22 కోట్ల నిధులతో పాటు దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారాలు జరిగాయి. కొందరు అధికార పార్టీ చెందిన వారు ఓర్వలేక అభివృద్ధి పనులకు ఆటంకాలు సృష్టిస్తున్నారు. అయినా ప్రజల సహకారంతో వాటిని అధిగమించి అభివృద్ధిలో ఆదర్శమైతం.

# రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, మే 29 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు నాయకులతో కలిసి మాజీ మంత్రి, శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాలకు చెందిన ఫార్మాసిటీ భూముల అంశాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ హయాంలో కేటాయించిన భూములకు కంపెన్సేషన్ ఇవ్వాలని ఎకరానికి గుంట చొప్పున ఇళ్ల జాగాను ఇల్లు కట్టుకోవడానికి కేటాయించి పట్టాలివ్వడం జరిగిందని ఆదేవిధంగా భూములు తీసుకున్న అందరికి పట్టాలు అందజేయలేదని మిగతా వారందరు కూడా పట్టాలు అందజేయాలని అట్లాగే ప్లేస్మెంట్ కూడా చూపించాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ఫార్మాసిటీకి ఇచ్చిన భూములను తిరిగి వెనక్కి ఇచ్చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. కచ్చితంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆ భూములను తిరిగి రైతులకు అప్పగించాలని, ఆ తర్వాత ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అంతేకాకుండా, గుర్రంగూడ, కురుమల్గూడ ప్రాంతంలో 70 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న రైతులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వారికి నోటీసులు జారీ చేసి భూములు లాగేసు కోవడం సరైన పని కాదని, అట్టి భూములను ల్యాండ్‌పూలింగ్ విధానంలో తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# జనభేరి విజయంతో.. మరింత ఉత్సాహంతో పనిచేస్తాం

**జిల్లా అభివృద్ధిలో కంకణబద్ధులం అవుతాం**

**సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు**

**బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి, మే 29 (నినాదం న్యూస్):** సమస్యల పరిష్కారం.. హక్కుల సాధన కోసం నిర్వహించిన జనభేరి బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చి మమ్మల్ని ఆశీర్వదించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. గురువారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో బుధవారం నిర్వహించిన జనభేరి సభ సక్సెస్ వెనుక బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుల సమిష్టి కృషి దాగి ఉందన్నారు. సభను విజయవంతం చేయాలని కేవలం ఒక్క పిలుపు ఇవ్వడంతో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 20 వేల మంది స్వచ్ఛందంగా తరలివచ్చారని, దీంతో మాపై బాధ్యత పెరిగిందని, మరింత ఉత్సాహంతో పనిచేస్తామన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీకి ఆడపడుచుల అండదండలు మెండుగా ఉన్నాయని అనడానికి నిన్న జరిగిన జనభేరి సభ ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు గ్రామస్థాయి నుంచి ఒక పటిష్టమైన వ్యవస్థ, క్యాడర్ ఉంటుందని, అలాంటి పార్టీలకు దీటుగా జనభేరి సభ విజయవంతం కావడం వెనుక జిల్లా ప్రజలకు మాపై ఉన్న నమ్మకాన్ని గుర్తుగా సూచిస్తుందన్నారు. కొద్దిమందితో ప్రారంభమైన బీసీ పొలిటికల్ జేఏసీ నేడు ఒక వ్యవస్థగా మారిందన్నారు. మేము జనభేరి సభ ద్వారా ప్రజల ముందు పెట్టిన డిమాండ్లను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు పరిష్కరించాలని, లేదంటే బీసీ పొలిటికల్ జేఏసీ తరఫున అన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి, వారిని గెలిపించుకుని సమస్యలు కూడా మేమే పరిష్కరించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేందర్ సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మార్ట్‌ను లాభాల బాటలో నడిపేలా... మహిళా సంఘాలు నిరంతరం కృషి చేయాలి

**మహిళలు ప్రతి రూపాయిని ఆదాయం పెంచే కార్యక్రమాలకు ఉపమోగించుకొని వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలి**

**సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ సందర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు, సీపీ**




**ఖమ్మం, మే29 (నినాదం):** ఖమ్మం మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా మార్ట్ నిర్వహణకు మహిళా సంఘాలు బాధ్యత వహించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం, వైరా రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సందర్శించారు. మహిళామార్ట్ ఏర్పాటుకు దోహదపడిన పలు అంశాలు, మార్ట్ యొక్క ఉద్దేశ్యం, విక్రయించే ఉత్పత్తులు, ఖమ్మం బ్రాండింగ్ విలువ పెంచేందుకు తీసుకున్న చర్యలు వంటి పలు అంశాలను వారికి జిల్లా కలెక్టర్ వివరించారు. మార్ట్‌లో ఏర్పాటు చేసిన వస్తువులు, ఉత్పత్తులను పరిశీలించి తృణ ధాన్యాలు, పప్పులను మహిళలు ప్యాకింగ్ చేసే విధానాన్ని ఆసక్తిగా వారు తిలకించారు. ధూప్‌స్టిక్,అగర్ బత్తులు వేటితో త యారు చేశారని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్పీ, డీఎఫ్ఓలు పలు ఉత్పత్తులను మార్ట్‌లో కొనుగోలు చేశారు. ఖమ్మం మహిళా మార్ట్ బాగుందని కితాబు ఇస్తూ, వ్యాపారం అనుకూలతకు మహిళా నిర్వాకురాలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు అనేక రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే వేదికగా మహిళామార్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. సమీకృత మార్కెట్‌లో కూడా ఓ స్టాల్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. వీటితోపాటు ఆన్‌లైన్‌లో కూడా మహిళా ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ మాట్లాడుతూ మహిళా ఉత్పత్తుల విక్రయానికి మంచి కేంద్రాన్ని మార్ట్ రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ మార్ట్‌లో మహిళల ఉత్పత్తులను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. అటవీ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్ట్‌లో అవకాశం కల్పించాలని, వాటి ద్వారా మహిళలకు మరింత లాభం వచ్చేందుకు వీలుంటుందని తెలిపారు. అనంతరం మహిళా మార్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను సైతం ఉన్నతాధికారులు పరిశీలించి, టీ స్టాల్ లో టీ ని సేవించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# హరిహర వీరమల్లు కోసం పవన్ తపన

**ఏకబిగిన నాలుగు గంటలు డబ్బింగ్**




అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సినిమాల వేగాన్ని పెంచారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్ పూర్తి కాగా, ఇందుకు సంబంధించిన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు గంటలు ఏకబిగిన డబ్బింగ్ చెప్పేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం అప్‌డేట్‌ను పంచుకుంది. హరి హర వీరమల్లు' డబ్బింగ్‌ను అన్‌స్టాపబుల్ ఫోకస్, ఫైర్‌తో పవన్‌కల్యాణ్ పూర్తి చేశారు. ఆయనకున్న బిజీ షెడ్యూల్ కారణంగా రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలవగా ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారు. పవర్ తుపానుకు సిద్ధంగా ఉండండి. జూన్ 12న మీ ఉత్తేజం ఉరకలేస్తుంది' అని చిత్రబృందం పేర్కొంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో పవన్‌కల్యాణ్ పోరాట యోధుడిగా కనిపించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు పూర్తయింది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.

# గద్దర్ అవార్డుల ప్రకటన

**ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ**

**ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్**

**ఉత్తమ నటిగా నివేదా థామస్**

**ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్**

**అవార్డుల వివరాలు ప్రకటించి జయసుధ, దిల్‌రాజ్**



గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ–.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ– చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014–23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.

**గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు ఇలా ఉన్నాయి.**

- ఉత్తమ చిత్రం – కల్కి
- ఉత్తమ రెండో చిత్రం – పొట్టేల్
- ఉత్తమ మూడో చిత్రం – లక్కీభాస్కర్
- ఉత్తమ నటుడు – అల్లు అర్జున్ (పుష్ప–2)
- ఉత్తమ నటి – నివేదా థామస్ (35 చిన్న కథకాదు)
- ఉత్తమ డైరెక్టర్ – నాగ్ అశ్విన్ (కల్కి)
- ఉత్తమ సహాయ నటుడు – ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
- ఉత్తమ సహాయ నటి – శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్)
- ఉత్తమ హాస్యనటుడు – సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)
- ఉత్తమ సంగీత దర్శకుడు – భీమ్స్ (రజాకార్)
- ఉత్తమ స్టోరీ రైటర్ – శివ పాలడుగు
- ఉత్తమ స్క్రీన్ ప్లే – వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
- ఉత్తమ గాయకుడు – సిద్ద్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకోన)
- ఉత్తమ గాయని – శ్రేయా ఘోషల్ (పుష్ప–2)
- ఉత్తమ కొరియోగ్రాఫర్ – గణేష్ ఆచార్య (దేవ)
- స్పెషల్ జ్యూరీ అవార్డు – దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్)
- స్పెషల్ జ్యూరీ అవార్డు – అనన్య నాగళ్ల (పొట్టేల్)
- బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ – యధువంశీ (కమిటీ–కుర్రాళ్లు)
- 2024 ఉత్తమ బాలల చిత్రం – 35 చిన్న కథకాదు
- బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ – హెరిటేజ్– హిస్టరీ విభాగం – రజాకార్
- నేషనల్ ఇంటెగ్రిటీ– సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం – కమిటీ– కుర్రాళ్లు





# హోంబలే ఫిలిమ్స్‌తో హృత్రిక్ రోషన్ జోడీ...

**అధికారికంగా ప్రకటించిన చిత్ర నిర్మాణ సంస్థ**



కేజీఎఫ్, కాంతార, సలార్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన హోంబాలే ఫిలిమ్స్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ కలయికపై సినీ వర్గాలతో పాటు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. హోంబాలే ఫిలిమ్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, హృతిక్ రోషన్‌కు ఘనంగా స్వాగతం పలికింది. అతడిని గ్రీక్ గాడ్ అని పిలుస్తారు. అతను హృదయాలను పరిపాలించాడు, పరిమితులను బద్దలు కొట్టాడు. నిజంగానే ఆయన ఒక అద్భుతం! హృతిక్ రోషన్‌ను హోంబాలే కుటుంబానికి స్వాగతించడానికి మేము గర్విస్తున్నాము. ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ కలయిక, ధైర్యం, గొప్పదనం, కీర్తి కథను విప్పబోతోంది. ఇంటెన్సిటీ ఊహలను కలిసే చోట, బిగ్ బ్యాంగ్ ప్రారంభమవుతుందని ఆసక్తికరమైన క్యాప్షన్‌ను పోస్ట్ చేసింది. హృతిక్ రోషన్ కూడా ఈ భాగస్వామ్యం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. హోంబాలే ఫిలిమ్స్ ఎల్లప్పుడూ ప్రత్యేకమైన కథలకు నిలయమని, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించడానికి తాను ఎదురుచూస్తున్నానని తెలిపారు. ప్రస్తుతానికి, ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తి వివరాలు వెల్లడి కాలేదు. దర్శకుడు, ఇతర నటీ–నటు–లు, సాంకేతిక నిపుణుల వివరాలను నిర్మాణ సంస్థ ఇంకా ప్రకటించలేదు. అయితే, ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది. హృతిక్ రోషన్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు, హోంబాలే ఫిలిమ్స్ కూడా 'కాంతార: చాప్టర్ 1', ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'డ్రాగన్' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో బిజీగా ఉంది. ఈ కొత్త ప్రాజెక్ట్ భారతీయ సినిమా పరిశ్రమలో కొత్త సంచలనం సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# రామాయణం యాక్షన్ సీన్స్

హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ ఎంటర్ భారతీయ సినీ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఇతిహాసిక చిత్రం'రామాయణం'. ప్రముఖ నటుడు, నిర్మాత రాకింగ్ స్టార్ యశ్ ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, రాముడిగా రణబీర్ సింగ్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా కోసం హాలీవుడ్ కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచ స్థాయిలో ఆవిష్కరించేందుకు రూపుదిద్దుకుంటోంది. యశ్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు.



# మహేశ్ ఖలేజా నేడు రీ రిలీజ్

**నష్టాలను పూడ్చుకుంటామన్న నిర్మాత కళ్యాణ్**

మహేశ్ బాబు కెరీర్‌లో భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిన సినిమాల్లో ఖలేజా ఒకటి. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 30న రీ రిలీజ్ కానుంది. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా దీనిని రీ రిలీజ్ చేస్తున్నారు. సినిమా విడుదలైన చాలా ఏండ్లు అయినప్పటికీ ఈ చిత్రానికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రీ రిలీజ్‌పై ప్రీ సేల్స్ అంశంలో సరికొత్త బెంచ్‌మార్క్ నమోదు చేసి అభిమానుల్లో మరింత క్యూరియాసిటీని పెంచేస్తుంది. ఖలేజా రీ రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఇటీవల మూవీ నిర్మాతల్లో ఒకరైన సీ కల్యాణ్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టంట వైరల్ అవుతున్నాయి. 2010లో సినిమా ఒరిజినల్ రిలీజ్ గురించి ఆయన మాట్లాడుతూ.. బాక్సాఫీస్ వద్ద మహేశ్ బాబు అభిమానులే స్వయంగా సినిమాను చంపేశారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. మహేశ్ బాబు అభిమానులు ప్రత్యేక అంచనాలతో థియేటర్లకు వచ్చారు. అయితే సినిమా చూసిన తర్వాత అంచనాలు అందుకోలేకపోవడంతో నిరాశే మిగిలిందంటూ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో చాలా మంది అభిమానులు వ్యక్తిగతంగా విమర్శించారు. కానీ ఇప్పుడు మాత్రం ఆ అభిమానులే బిగ్ స్క్రీన్‌పై మరోసారి సినిమా చూసేందుకు ఎదురుచూస్తున్నారు. బహుశా ఖలేజా బాకీ బద్దది కేవలం 15 ఏండ్ల తర్వాతే తిరిగి చెల్లించాలని రాసి పెట్టుందేమోనన్నారు సీ కల్యాణ్. గతంలో మిస్సయిన గుర్తింపు రీ రిలీజ్ అయిన తర్వాత అయినా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో అనుష్కా శెట్టి, ప్రకాశ్ రాజ్, బ్రహ్మానందం, అలీ, సునిల్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741